అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నవ తెలంగాణ దినపత్రిక
8వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
కరీంనగర్ - సిరిసిల్ల

08 పేజీలు | గురువారం 31 ఆగస్టు 2023 | www.navatelangana.com

ఈపీఎఫ్ సేవలు సులభతరం



- అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందుబాటులో..
- ప్రత్యేక సందర్భాల్లోనే ఆఫీసులో సంప్రదింపులు
- పింఛన్‌దారులు ఫేస్‌యాప్‌తో లైఫ్‌సర్టిఫికెట్ సమర్పించవచ్చు..
- మూడేండ్లుదాటి పింఛన్ విత్‌డ్రా చేయనివారు పత్రాలు సమర్పించాలి
- బ్యాంకులతో పోల్చితే ఈపీఎఫ్‌లోనే అధిక వడ్డీ
- అత్యవసరం పేరుతో అనవసరంగా విత్‌డ్రా చేసుకోవద్దు
- ఈపీఎఫ్ రీజినల్ పీఎఫ్ కమిషనర్-2 ఎస్.తానయ్య

2లో..

ఈపీఎఫ్ సేవలు సులభతరం

- అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందుబాటులో..
- ప్రత్యేక సందర్భాల్లోనే ఆఫీసులో సంప్రదింపులు
- పింఛన్‌దారులు ఫేస్‌యాప్‌తో లైఫ్‌సర్టిఫికెట్ సమర్పించవచ్చు..
- బ్యాంకులతో పోల్చితే ఈపీఎఫ్‌లోనే అధిక వడ్డీ
- అత్యవసరం పేరుతో అనవసరంగా విత్‌డ్రా చేసుకోవద్దు
- ఈపీఎఫ్ రీజినల్ పీఎఫ్ కమిషనర్-2 ఎస్.తానయ్య

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) సేవలన్నీ ఇప్పుడు సులభతరమయ్యాయి. అన్ని సేవలూ దాదాపు ఆన్‌లైన్‌లోనే పొందవచ్చు. ఈపీఎఫ్ పోర్టల్‌లో యూఏఎన్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన కేవైసీ సమర్పిస్తే చాలు.. ఉద్యోగి, పింఛన్‌దారుని వివరాలన్నీ ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. పింఛన్ విత్‌డ్రా అయినా, పీఎఫ్ విత్ డ్రా అయినా మరేవిధమైన సేవలైనా ఆన్‌లైన్‌ప్రక్రియ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చు. బ్యాంకులతో పోల్చితే అధికవడ్డీ చెల్లించే ఈపీఎఫ్ ఖాతా నుంచి అనవసర ఖర్చుల కోసం విత్‌డ్రా చేసుకోవద్దు. ఉద్యోగ, కార్మిక రంగానికి ఈపీఎఫ్ ఒక వరంలాంటిది. ఉద్యోగంలో ఉన్నప్పుడు, విరమణ పొందిన తరువాత ఎన్నో ప్రయోజనాలు అందించే ఈపీఎఫ్ గురించి అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా పింఛన్‌దారులు ప్రతినెలా పింఛన్‌ను విత్‌డ్రా చేసుకోవాలి. ప్రతియేటా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే చేసుకోవచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితులు తప్ప మిగతా సేవలన్నీ ఆన్‌లైన్‌లో పొందవచ్చు' అనిఈపీఎఫ్ కరీంనగర్ రీజినల్ పీఎఫ్ కమిషనర్-2 ఎస్.తానయ్య తెలిపారు. 'నవతెలంగాణ' వార్షికోత్సవం సందర్భంగా కార్మిక, ఉద్యోగ, పింఛన్‌దారులకు ఈపీఎఫ్ ప్రాధాన్యత, ప్రయోజనాలపై వెల్లడించిన విషయాలు ఆయన మాటల్లోనే...

కార్మికుని అవగాహన కోసం భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ప్రతినెలా 10వ తేదీన పింఛన్ అధాలత్ నిర్వహిస్తోంది. ప్రతినెలా 27వ తేదీన 'నిధి ఆప్కే నికత్' పేరుతో ప్రతి జిల్లాలోనూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ శిబిరాల్లో ఈపీఎఫ్ ప్రయోజనాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. యజమాలనులకు, కార్మికులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆన్‌లైన్ వెబినార్, సెమినార్లు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పీఎఫ్ చట్టం, పథకంలో ప్రయోజనాలను ఆన్‌లైన్ ద్వారా సంస్థ వెబ్‌సైట్‌లో పొందుపర్చిన విషయాలపై అవగాహన కల్పిస్తున్నాం.

అనవసర ఖర్చులకు విత్‌డ్రా చేయొద్దు...

ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఏ బ్యాంకులూ ఇవ్వని వడ్డీని ఈపీఎఫ్ అందిస్తోంది. పీఎఫ్ ఖాతాలో జమైన మొత్తంపై వచ్చే వడ్డీ, ఉద్యోగ విరమణ అనంతరం వచ్చే పెద్దమొత్తం వారి విశ్రాంత జీవనానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అలాంటి పీఎఫ్ ఖాతా నుంచి కొందరు అనవసర ఖర్చుల కోసం ఏదో ఒక కారణం చూపి విత్‌డ్రా చేసుకుంటున్నారు. అయితే పీఎఫ్ సంస్థ మాత్రం అత్యవసరాలైన పెండ్లి, పిల్లల ఉన్నత విద, భూమి లేదా ఇంటి కొనుగోలు, గృహ నిర్మాణం, ఇంటి పునరుద్ధరణ వంటి వాటి కోసం ఐదేండ్లు సర్వీసు కలిగిన వారికి పీఎఫ్ నుంచి కొంత సొమ్మును ఉపసంహరణ చేసుకునే వెసులుబాటును కల్పించింది. మెడికల్ ఎమర్జెన్సీకి అయితే ఎప్పుడైనా డబ్బులు తీసుకునే అవకాశం ఉంది. అయితే మొన్నటి కొవిడ్-19 తరువాత ఉద్యోగులు, కార్మికులు తమ ఖాతా నుంచి ఎక్కువగారుణాలు, అడ్వాన్సులు విత్‌డ్రా చేసుకుంటున్నారు.

ఉద్యోగి మరణానంతరమూ నామినికి పింఛన్

10ఏండ్లు సర్వీసు కలిగి 58 ఏండ్లు నిండిన ప్రతి ఉద్యోగ, కార్మికునికీ నెలవారీ పింఛన్ రూ. వెయ్యికి తగ్గకుండా పొందవచ్చు. ఇలా ఈపీఎఫ్‌లో సభ్యుడి జీవితాంతం పెన్షన్ అందుతుంది. మరణానంతరం ఉద్యోగిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు పింఛన్ వర్తిస్తుంది. ఇందులో భార్య/భర్త/పిల్లలు/తల్లిదండ్రులు మాత్రమే అర్హులుగా ఉంటారు. ఇందులో కూడా పిల్లలకు 25ఏండ్లు వచ్చే వరకు మాత్రమే అర్హులు. అంగవైకల్యం ఉన్న పిల్లలైతే జీవితాంతం పింఛన్ పొందవచ్చు. బీమా విషయానికొస్తే పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబసభ్యులకు రూ.2.50లక్షల నుంచి రూ.7లక్షల వరకు బీమా వర్తిస్తుంది. కార్మికుడు ఇందుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

ఫేస్‌యాప్‌తో పింఛన్‌దారులకు ప్రయోజనాలు...



గతంలోలాగా పింఛను దారులు ప్రతినెలా 1 లేదా 5వ తేదీ వరకు పెన్షన్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రతినెలా చివరన రెండు రోజుల ముందుగానే పెన్షనర్ల బ్యాంకు ఖాతాలో డబ్బులు పడేలా సవరణలు అయ్యాయి. ఈ నిబంధనలతో వారికి ముందుగానే పెన్షన్ అకౌంట్‌లో జమ అవుతోంది. ఉద్యోగుల పెన్షన్ స్కీం 1995 (ఈపీఎస్-95) పెన్షనర్లు అందరూ కూడా పెన్షన్ పొందడం కోసం ప్రతి సంవత్సరం జీవన్ ప్రమాన్ పత్రం(జెపిపి) లేదా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం ప్రత్యేక ఫేస్‌యాప్‌ను తీసుకొచ్చింది. పింఛన్‌దారులు తమ ఆన్‌డ్రాయిడ్ ఫోన్‌లో జీవన్ ప్రమాణ్ పత్ర ఫేస్ యాప్ ఇన్‌స్టాలేషన్ చేసుకోవాలి. ఒకసారి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ విజయవంతంగా సమర్పించిన తరువాత పెన్షనర్ ఫిజికల్ కాపీని ఈపీఎఫ్ఓ వద్ద సమర్పించాల్సిన పని లేదు. అయితే నవంబర్, డిసెంబర్ మాసాల్లోకాకుండా ఏడాదిలో ఏ సమయంలోనైనా వారి సౌలభ్యం మేరకు సమర్పిస్తే సరిపోతుంది. పింఛన్ విత్‌డ్రా చేసుకోనేవాళ్లు మూడేండ్లు దాటి డబ్బులు తీసుకోకపోతే వారు మాత్రం ఆఫీస్‌లో సంప్రదించాల్సి ఉంటుంది.

పేదల పక్షపాతి నవతెలంగాణ



ఇంగిలే రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు-ఇల్లందకుంట

నవతెలంగాణ పత్రిక పేదల పక్షపాతి. నిజాలను నిర్భయంగా రాస్తూ పేదల పక్షాన అనుదినం ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ. నవతెలంగాణ పత్రిక ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు యాజమాన్యానికి, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

కార్మికుల పక్షాన కథనాలు అధించే ఏకైక పత్రిక నవతెలంగాణ



కొప్పుల శంకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

రాష్ట్రంలో కార్మికులు, వాళ్ల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలకు వెన్నుదన్నుగా ఉంటూ కార్మిక సమస్యలను వెలుగు తీసి కార్మికుల పక్షాన కథనాలు అందిస్తు అండగా ఉంటున్న ఏకైక పత్రిక నవతెలంగాణ. నవతెలంగాణ పత్రిక యజమాన్యానికి, ఇబ్బందికి వార్షికోత్సవం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండే పత్రిక నవతెలంగాణ



మడుపు శ్రీనివాస్‌రెడ్డి, మహాత్మనగర్ ఉపసర్పంచ్

నవతెలంగాణ దినపత్రిక పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే దిశగా ముందుటుంది. ఇలాగే నిజానాలకు నిర్భయంగా పాఠకులకు అందిస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాక్షిస్తూ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పాఠకులు, యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు హార్ధిక శుభాకాంక్షలు.

ప్రజా సమస్యలను వెలికితీసే పత్రిక నవతెలంగాణ



జక్కని శ్రీవాణిరవీందర్, మహాత్మానగర్ సర్పంచ్

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వం దీష్టికి తీసుకుపోతున్న పత్రిక నవతెలంగాణ. నిస్వార్ధంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతిని, అక్రమాలను వెలికి తీస్తున్న పత్రిక. బడుగు, బలహీన వర్గాల కార్మిక, కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు.

రైతుల పక్షపాతి నవతెలంగాణ



అడిశర్ల లక్ష్మీసత్యనారాయణ, వార్డు సభ్యులు, మహాత్మనగర్

పేద ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే దిశగా నవతెలంగాణ దినపత్రిక ముందుటుంది. ఇలాగే నిజానాలకు నిర్భయంగా పాఠకులకు అందిస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాక్షిస్తూ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పాఠకులు, యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు.

నిజాయితీ, నిబద్ధతలో నవతెలంగాణకు సాటిలేవు



రాజన్నల రాజు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు

పత్రికా రంగంలో నవతెలంగాణ దినపత్రిక నిజాయితీ, నిబద్ధతతే అన్న కోణంలో నిలువుటద్దంగా నిలుస్తూ ప్రత్యేక వార్తలతో సాటి లేరు ఎవ్వరు అన్నట్లుగా నిలుస్తుంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ, కార్మిక పక్షపాతిగా ఉన్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ



కోడెం కనకయ్య, తహసీల్దార్ - తిమ్మాపూర్

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే పత్రిక నవతెలంగాణ. ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదో సంవత్సరంలో అడుగు పెడుతున్న నవతెలం గాణ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

ప్రత్యేక కథనాలతో నవ తెలంగాణ ప్రతినిత్యం ప్రజల పక్షాన



మ్యాకల తిరుపతి, భారత జాగృతి, ఆరోగ్య విభాగం కన్వీనర్ కరీంనగర్, ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి

ప్రతిరోజు సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు ప్రత్యేక కథనాలతో నవతెలంగాణ దినపత్రిక ప్రతినిత్యం ప్రజల పక్షాన నిలుస్తున్నది. ఎప్పటిక ప్పుడు ప్రజల సమస్యల పరిష్కారంలో పత్రిక పాఠకు ల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. అధికారు లకు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా ఉంటుంది. నిజాలను నిర్భయంగా పాఠకులకు అందిస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ 8వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, యాజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ



డాక్టర్ శనిగరపు తిరుపతయ్య, మానవ హక్కుల వేదిక రాష్ట ప్రధాన కార్యదర్శి

నిజాలను నిర్భయంగా రాస్తూ, రాగద్వేషాలకు అతీతంగా ప్రజల పక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ. రాష్ట్రస్థాయి ప్రధాన పేజీలలో ఎడిటోరియల్స్ వ్యాసాలు శాస్త్రీయంగా, వార్తల్లో స్పష్టత ఉండే విధంగా రాసేపత్రిక. ప్రజలను ఆలోచింపజేసే విధంగా వార్తలు, కథనాలు రాస్తూ ప్రజల పక్షాన కార్మికులకు అండగా వార్తలు రాసే పత్రిక. మానవ హక్కులకు భంగం వాటిల్లినప్పుడు ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు కథనాలు అందిస్తుంది.

బడుగు బలహీన వర్గాలకు అండగా నవతెలంగాణ



- గంగిపల్లి కుమార్, హమాలీ సంఘం (సిఐటియు) నాయకుడు - చొప్పదండి

ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలుస్తూ.. బడుగు బలహీన వర్గాలకు అండగా నిత్యం వార్తా స్రవంతిలో నవతెలంగాణ దినపత్రిక సాటి లేరు. కార్మిక కర్షక పక్షపాతిగా సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషిచేస్తుంది. ప్రతినిత్యం జరుగు తున్న మంచి చెడులు ప్రజల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలియ జేస్తూ కథనాలను రాయడంలో ముందుంటుంది. నవతెలంగాణ పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు 8వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు.

సమాజానికి మార్గదర్శి..



దూలం మంజుల, తహసీల్దార్ - సైదాపూర్

సమాజానికి మార్గదర్శి వంటివి. రాగద్వేష రహితంగా జనహితాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని పాటుపడే పత్రికలకు ప్రజాధరణ ఎల్లప్పుడూ ఉంటుంది. ఆ కోవాకు చెందిన పత్రికల్లో నవతెలంగాణ ముందుంటుంది. జనహితమే అభిమతంగా సాగుతున్న నవతెలంగాణకు ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.

ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు కథనాలు ఇచ్చే నవతెలంగాణ..



డాక్టర్ అంకం సుధాకర్, ఐఎంఏ జమ్మికుంట, హుజురాబాద్ అధ్యక్షుడు

ప్రజా ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు, కథనాలు రాస్తూ ప్రభుత్వ, వైద్యాధికారుల దీష్టికి తీసుకువెళ్లే పత్రిక నవతెలంగాణ. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం, చైతన్యవంతం చేస్తూ డాక్టర్ల సలహాలు, సూచనలు పత్రికలు రాస్తూ ప్రజలకు తెలియజేసే పత్రిక నవతెలంగాణ.

సమస్యలు వెలికితీయడం నవతెలంగాణది ప్రత్యేక స్థానం



కల్లేపల్లి అరవింద్, స్వేరోస్ నెట్వర్క్ కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్

ప్రతినిత్యం జరుగుతున్న సంఘటనలు అవినీతి అక్రమాలను సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ దినపత్రికది ప్రత్యేక స్థానం. ప్రతిరోజు ప్రజలు, కర్షకులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక కృషిచేస్తుంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల పక్షాన శీర్షికలు, కథనాలు ప్రచురిస్తూ బాసటగా నిలుస్తున్న నవతెలంగాణ దినపత్రిక విలేకరులకు, యజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ఆర్.వైదేహి, మండల వ్యవసాయ అధికారి-సైదాపూర్

నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా తన వృత్తిని బాధ్యతయుతంగా నిర్వహిస్తున్న నవతెలంగాణ మరింతగా ప్రజల్లోకి వెళ్లాలి. దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటూ పత్రికా యాజమాన్యానికి సిబ్బందికి ఎనిమిదవ వార్షికోత్సవ శు భాకాంక్షలు.

ప్రజల పక్షాన నవతెలంగాణ



రాధిక, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్

8సంవత్సరాలుగా నవతెలంగాణ దినపత్రిక నిరాటంకంగా ప్రజల పక్షాన పనిచేస్తుండడం గొప్ప విషయం. పండుగల సందర్భంగా వచ్చే ఆర్టికల్స్ చాలా బాగుంటాయి. జర్నలిజం ప్రమాణాలను పాటిస్తూ పత్రికా ప్రపంచంలో తనదైన ముద్రవేస్తుంది. వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులు, విలేకరులు, యాజమాన్యానికి శుభాకాంక్షలు.

తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి వైద్యం

- గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు
- ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్



నవతెలంగాణ - జమ్మికుంట

హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నగరాలకు ధీటుగా తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయిలో హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో మా ఐఎంఏ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షుడు డాక్టర్ అంకం సుధాకర్ తెలిపారు. నవతెలంగాణ వార్షికోత్సవం ప్రత్యేక సంచిక సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

నవతెలంగాణ : ఐఎంఏ ఆధ్వర్యంలో ఈ మూడు నెలల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారా?

డాక్టర్ సుధాకర్ : అవును. మండలంలోని విలాసాగర్, మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం, ఆవాస విద్యాలయం, వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, మందులను పంపిణీ చేశాం.

నవతెలంగాణ : సామాజిక సేవా కార్యక్రమాలు?

డాక్టర్ సుధాకర్ : మా సంఘ సభ్యులు వీలైనంతవరకు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు.

నవతెలంగాణ : పేదలకు వైద్యం విషయంలో మీ వైఖరి?

డాక్టర్ సుధాకర్ : వరంగల్, కరీంనగర్ పట్టణాలతో పోలిస్తే తక్కువ ఫీజుతో జమ్మికుంట, హుజరాబాద్‌లో మా డాక్టర్లందరూ వైద్యం అందిస్తున్నారు. పూర్తిగా డబ్బు కట్టలేని పేదవారు ఉన్నప్పుడు వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని తక్కువ తీసుకోవడం, కొంత మందికి ఉచితంగా కూడా వైద్యం అందిస్తున్నారు.

నవతెలంగాణ : సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్ సుధాకర్ : ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను ముందుగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వర్షాకాలంలో నీటి విలువ లేకుండా చూసుకోవాలి. వర్షాకాలంలో వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలి. వేడి ఆహార పదార్థాలను తినాలి. ఇంటి చుట్టూ మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలి. రోడ్లపై, మురుగు నీటిపై ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. వాటర్ ట్యాంకులు 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలి. పిల్లలు బయటికి వెళ్లినప్పుడు తప్పనిసరి కాళ్లు, చేతులను శుభ్రం చేసుకోవడం ఒక అలవాటుగా మారే విధంగా చూడాలి. వర్షాకాలంలో ఇంటిని కనీసం రెండుసార్లు ఫ్లోర్ ని శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఫ్లోర్ ని శుభ్రం చేసేటప్పుడు కొన్ని ఫ్లోర్ క్లీనర్‌లను యాంటీ సెప్టిక్ లిక్విడ్ తో నీటికి కలపండి. పిల్లలు పరిశుభ్రమైన దుస్తులు, సాక్షులు, పాదరక్షకులు ధరించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. పండ్లను ఎక్కువగా తీసుకోవాలి.

నవతెలంగాణ : జాగ్రత్తలు తీసుకున్నా వ్యాధులు వస్తే ఏం చేయాలి?

డాక్టర్ సుధాకర్ : అశ్రద్ధ చేయకుండా వెంటనే దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి వెళ్లి డాక్టర్ సలహా ప్రకారం వైద్య పరీక్షలు చేసుకొని మందులు వాడాలి.

నవతెలంగాణ : వర్షాకాలంలో పిల్లల వస్త్రాధారణ ఏ విధంగా ఉండాలి?

డాక్టర్ సుధాకర్ : వర్షాకాలంలో వాతావరణం తీవ్రంగా మారుతుంది. పగటిపూట వేడిగా, తేమగా ఉండవచ్చు. అయితే ఇది రాత్రి పూట ఆహ్లాదకరంగా లేదా చల్లగా ఉండవచ్చు. పగటిపూట మృదువైన తేలికపాటి దుస్తులు వేసుకోవాలి. పూర్తి స్లీవ్ లతో కూడిన మందపాటి దుస్తులు రాత్రుల్లో పిల్లలు వేసుకుంటే వెచ్చగా ఉంచుతాయి.

నవతెలంగాణ : వర్షం నుండి రక్షణ ఉండాలంటే ఏం చేయాలి?

డాక్టర్ సుధాకర్ : తడి, తేమ అంటువ్యాధులను పెంచే అవకాశం ఉంటుంది. అందువల్ల పిల్లలు బయటకు వెళ్లేటప్పుడు రైన్ కోట్‌లు, గొడుగులు తీసుకెళ్లాలని ప్రోత్సహించడం మంచిది. ఒకవేళ పిల్లలు వర్షంలో తడిసిపోయినప్పుడు ఇంటికి చేరుకున్న వెంటనే శుభ్రమైన పొడి దుస్తులు ధరించమని చెప్పాలి.

నవతెలంగాణ : దోమల నుంచి రక్షణ పొందాలంటే ఏం చేయాలి?

డాక్టర్ సుధాకర్ : వర్షాకాలంలో దోమలు సంతానోత్పత్తి ఎక్కువగా చేస్తాయి. దోమకాటు నుండి పిల్లలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుంది. పిల్లలను దోమలు ఎక్కువగా కుడతాయి కాబట్టి వదులుగా పూర్తి స్లీవ్స్ దుస్తులతో ఉండేలా చూడాలి. ఇది శరీరాన్ని తక్కువగా బహిర్గతం చేస్తుంది. చిన్నపిల్లలకు దోమకాటును నివారించడానికి దోమతెరలను కూడా ఉపయోగించవచ్చు. దోమ వికర్షక క్రీములను పెద్ద పిల్లలకు ఉపయోగించవచ్చు.

కార్మిక, కర్షకులకు అండగా నవతెలంగాణ..

తుమ్మేటి సమ్మిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు



కార్మిక, కర్షకుల పక్షపాతి నవతెలంగాణ. కార్మికులకు, కర్షకులకు సమస్య వస్తే వారికి పూర్తిగా అండగా ఉంటూ, వారి సమస్య పరిష్కారం అయ్యేవరకు వార్తలు, కథనాలు రాస్తూ రాజకీయాలకతీతంగా ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే పత్రిక నవతెలంగాణ.

ప్రజా శ్రేయస్సే నవతెలంగాణ ధ్యేయం

పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు



అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల కోసమే పని చేస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారు పేరుగా ఉన్నటువంటి పత్రిక నవతెలంగాణ. నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్న గొప్ప పత్రిక. భవిష్యత్తులో నవతెలంగాణ మరింత ఎదగాలని ఆకాంక్షిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ శైలి ఎంతో ప్రత్యేకమైనది

రజనీరెడ్డి, జమ్మికుంట తహసీల్దార్



పత్రికా రంగంలో నవతెలంగాణ శైలి ఎంతో ప్రత్యేకమైనది. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి ,అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారధిలో పరిష్కారం చూపే పత్రిక నవతెలంగాణ. రైతులకు సంబంధించిన సమస్యలపై ఎప్పటికప్పుడు కథనాలు రాసే పత్రిక నవతెలంగాణ.

రైతుల సంక్షేమమే సొసైటీ ధ్యేయం

- సకాలంలో రుణాలు అందజేత..
- ఎరువులు, పురుగుమందులు పంపిణీ
- జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్



నవతెలంగాణ - జమ్మికుంట

రైతుల సంక్షేమమే సొసైటీ, తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక సందర్భంగా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

నవతెలంగాణ : సొసైటీ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి?

అధ్యక్షుడు : జమ్మికుంట, ఆబాది జమ్మికుంట, మాచనపెల్లి, జగ్గయ్యపల్లి, రంగయ్యపల్లి, ఎడ్లపల్లి, మోత్కులగూడెం, కేశవపురం ఉన్నాయి.

నవతెలంగాణ: సొసైటీలో ఎంత మంది సభ్యులు ఉన్నారు?

అధ్యక్షుడు : సొసైటీ పరిధిలో 1800 మంది రైతులు ఉన్నారు.

నవతెలంగాణ: ఎంతమంది రైతులకు లోన్లు ఇచ్చారు?

అధ్యక్షుడు : 1350 మంది రైతులకు ఇప్పటివరకు లోన్లు ఇచ్చాం.

నవతెలంగాణ: రైతులకు ఎన్ని కోట్ల రుణాలు ఇచ్చారు?

అధ్యక్షుడు : రూ.8 కోట్ల రైతు రుణం ఇచ్చాం.

నవతెలంగాణ: రైతులకు ఎన్ని కోట్ల రుణమాఫీ అయింది?

అధ్యక్షుడు : ఐదు కోట్లా 37లక్షల రుణమాఫీ అయింది.

నవతెలంగాణ: సొసైటీ టర్నోవర్ ఎంత?

అధ్యక్షుడు : సొసైటీ పరిధిలో టర్నోవర్ రూ. 50 కోట్లు.

నవతెలంగాణ: రైతుల కోసం మీరు చేస్తున్న కృషి ఏంటి?

అధ్యక్షుడు: మా సొసైటీ పరిధిలోని అన్ని గ్రామాల సభ్యత్వం గల రైతులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ, వారికి ఎరువులు యూరియా, కోరమండల్, పొటాష్, ప్రభుత్వము ఇస్తున్నటువంటి వాటిని రైతులకు సరపర చేస్తున్నాం.

నవతెలంగాణ : సొసైటీ తరపున సీడ్స్ తయారు చేస్తున్నారా?

అధ్యక్షుడు : అవును. సొసైటీ కి చెందిన 2 గోదాములు ఉన్నాయి. వాటిలోనే సీడ్స్‌ను తయారుచేసి రైతులకు ఇవ్వడమే కాకుండా, ఇతర జిల్లాలకు కూడా సరఫరా చేస్తున్నాము.

నవతెలంగాణ : పెట్రోల్ బంకు నడుస్తున్నదా?

అధ్యక్షుడు : ప్రస్తుతం లేదు. మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో సొసైటీకి చెందిన డీజిల్ బంకు ఉండేది. గత రెండు సంవత్సరాల నుండి నడపడం లేదు. బంకును త్వరలో ప్రారంభించబోతున్నాము. అంతేకాకుండా పెట్రోల్ బంకు కూడా ప్రారంభించబోతున్నాము.

నవతెలంగాణ : సొసైటీ ఆధ్వర్యంలో వడ్లను కొనుగోలు చేస్తున్నారా?

అధ్యక్షుడు : అవును చేస్తున్నాము. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాడి ప్రొక్యూర్‌మెంట్ ప్రకారం వడ్లను కొనుగోలు చేసి సివిల్ సప్లై శాఖ ద్వారా ప్రభుత్వ సూచించిన రైస్ మిల్లులకు సరఫరా చేస్తున్నాం.

నవతెలంగాణ : ఎన్ని క్వింటాళ్ల కొనుగోలు చేశారు?

అధ్యక్షుడు : ప్రతి సీజన్లో 60వేల క్వింటాళ్ల సుమారు 800 మంది రైతులు దగ్గర కొనుగోలు చేస్తాం. కొనుగోలు చేసిన పది రోజుల్లో రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం.

నవతెలంగాణ : గన్నీ సంచులు, కవర్స్ కొరత ఉందా?

అధ్యక్షుడు : గన్నీ సంచుల కొరత లేదు. వర్షాకాలంలో మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన వడ్లపై కప్పడానికి కవర్స్ తీసుకొని రైతులు తిరిగి కొంతమంది ఇవ్వడం లేదు. కొన్ని చినిగిపోవడం వలన అప్పుడప్పుడు కొంత కవర్స్ కొరత ఏర్పడుతుంది. సీఈవో ఓజ్జ రవీందర్‌తో మాట్లాడి ఇకముందు ఆ కొరత లేకుండా చూస్తాం.

అవినీతి, అక్రమాలపై వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ..

మహమ్మద్ అక్బర్ హుస్సేన్, ఎక్సైజ్ సీఐ - జమ్మికుంట



సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలపై ధైర్యంగా, నిజాయితీగా నిబద్ధతతో వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం చూపే వెలుగు రేఖగా మరింత ప్రకాశించాలని ఆకాంక్షిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పేదల పక్షపాతి నవతెలంగాణ

పత్తి కృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



సమాజంలో ఉండే బడుగు బలహీన వర్గాల, పేదల పక్షపాతిగా నవతెలంగాణ దినపత్రికకు మంచి పేరుంది. అణగారిన ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు ఆపద, అన్యాయము జరిగితే ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు ప్రతిరోజు వార్తలు రాస్తూ వారికి వెన్నంటూ ఉండడం గొప్ప విషయం.






వీర్లపల్లి మండల ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
మరియు
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు, సిబ్బందికి
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అబ్బనవేణి ఆశయ్య
తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి
మం॥ వీర్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా
పెడతానపల్లి రాములు
తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు
మం॥ వీర్లపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా


నవతెలంగాణ దిన పత్రికకు
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పాఠకులకు,
పాత్రికేయ మిత్రులకు,
యాజమాన్యానికి,
సిబ్బందికి
నవతెలంగాణ
దినపత్రిక
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో..
మీ శ్రేయోభిలాషి
గ్రా॥ & మం॥ తిమ్మాపూర్
జిల్లా కరీంనగర్


కరీంనగర్ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పండుగ నాగరాజు
బీఆర్ఎస్ నాయకులు, భగత్ నగర్,
ప్రధాన కార్యదర్శి, పట్టణ ముదిరాజ్ సంఘం, కరీంనగర్
తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ నియోజకవర్గ ఇంఛార్జి


రాఖీ పౌర్ణమి మరియు నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
అత్యుత్తమ
వైద్య సేవలు
అన్నివేళలలో
డా॥ సి. సుమన్
డా॥ ప్రేరణ ఎస్. హెచ్.
కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్
సుమన్
గ్యాస్ట్రో, లివర్ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
కరీంనగర్. హెల్ప్‌లైన్: 9640222250, 9133727117.



నవతెలంగాణ దిన పత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు,
యాజమాన్యానికి, సిబ్బందికి
నవతెలంగాణ దినపత్రిక
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో..
మీ శ్రేయోభిలాషి
అల్గునూర్ 8వ డివిజన్,
కరీంనగర్


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - వీణవంక కరీంనగర్ జిల్లా


నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు &
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలతో..
రైతుల అభివృద్ధే మా ధ్యేయం.
సబ్సీడీతో కూడిన విత్తనాలు ఎరువులు
యంత్ర బాగాలు ఇతర సౌకర్యాల రూపకల్పన.
రైతులు ఎఫ్.పి.ఓ. సంస్థలో చేరండి..
అభివృద్ధి లాభాలు పొందండి.
కర్ర అనూష శ్రీకాంత్ రెడ్డి
రైతు ఉత్పత్తిదారుల సంఘం C.E.O.
గ్రా॥ జంగపల్లి, మం॥గన్నేరువరం
కరీంనగర్ జిల్లా


చొప్పదండి మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు మరియు
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు, పత్రికా సిబ్బందికి
నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చిలుక రవీందర్
ఎంపిపి-చొప్పదండి
కరీంనగర్ జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ... అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ... పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి...
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మద్దెల రాజేందర్
అధ్యక్షులు, కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం, కరీంనగర్
అధ్యక్షులు, జై తెలంగాణ మాల మహానాడు, కరీంనగర్ టౌన్
వేణు ఆర్ట్స్ గ్రానైట్ & స్టీల్ పై అక్షరములు చెక్కబడును.
Opp : Collectorate, Saikrishna Theatre Road,
Near: Press Bhavan, Karimnagar.
Cell: 9849785938, 7780519866, 9966006254.


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ... అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ... పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి...
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ దొంతుల మనోహర్


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ... అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ... పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి...
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శంకరపట్నం మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS
మీ శ్రేయోభిలాషి - శంకరపట్నం కరీంనగర్ జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు-వీణవంక కరీంనగర్ జిల్లా













ప్రజా సమస్యలపై కథనాలు రాసేది నవతెలంగాణ



ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు నిర్భయంగా, నిజాయితీగా నవతెలంగాణ పత్రిక అంది స్తుంది. కథనాలతో వాస్తవాలు రాసి అధికారుల, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తున్న పత్రిక నవతెలంగాణ. అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవడంలో నవతెలంగాణ ముందుంటుంది. వార్షికోత్సవం సందర్భంగా సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు.

– టంగుటూరి రాజకుమార్, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు





ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు



ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ కీలక పాత్ర పోషిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజలను చైతన్యవంతులుగా మారుస్తూ ప్రత్యేక కథనాలు రాస్తుంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమానతల పైన నిర్భయంగా కథనాలు, వార్తలు రాస్తూ ప్రజలకు భరోసా కల్పించే పత్రిక నవతెలంగాణ.

–మొలుగూరి సదయ్య, అడ్వకేట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు





నిజాన్ని నిర్భయంగా రాసేది నవ తెలంగాణ

ఎస్ ఐ వెంకటేశ్వర్లు తంగళ్ళపల్లి


ఎస్ ఐ వెంకటేశ్వరు

నిజాన్ని నిర్భయంగా రాసేదె నవ తెలంగాణ. నిత్యం ప్రజల పక్షాన గళం వినిపిస్తున్న నవతెలంగాణ పత్రిక 8వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా, పత్రిక దిన దిన అభివద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజ మాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు, పాఠకులకు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది

తంగళ్లపల్లి జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి


మంజుల లింగారెడ్డి

ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది...నేటి ఆధునిక ప్రపంచంలో నీతిగా నిజాయితీగా వార్తలను ప్రచురిస్తూ సమాజంలో తన వంతు పాత్రను పోషిస్తున్న నవ తెలంగాణ దినపత్రిక ఏడు వసంతాలు పూర్తిచేసుకుని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి,సిబ్బందికి, విలేకరులకు, పాఠకులకు శుభాకాంక్షలు.

ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం



నవతెలంగాణ- తంగళ్ళపల్లి

సమాజంలోని ప్రజా సమస్యలపై నవ తెలంగాణ నిత్యం పోరాటం చేస్తుంది. నిక్కచ్చిగా నిజాయితీగా తమ బాధ్యతను నిర్వర్తిస్తున్న నవ తెలంగాణ పత్రిక ఎనిమిదవ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు మిత్రులకు హార్దిక శుభాకాంక్షలు.

పాత్రికేయులు సమాజ సేవకులు

తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస రాజు


ఎంపీపీ పడిగెల మానస రాజు

పాత్రికేయులు సమాజ సేవకులు. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిబడు తున్నాయి. ప్రజలకు సహాయ పడు తున్నాయి. పాత్రికేయులు నిజమైన వార్తలు రాసి ప్రభుత్వానికి సహకరించే విధంగా 'నవతెలంగాణ'పని చేస్తుంది.

అవినీతి అక్రమాల్లోనే సిరిసిల్ల అభివద్ధి చెందింది

కెకె.మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ



నవతెలంగాణ తో కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్ల నియోజకవర్గంలోని పదేళ్లుగా కేటీఆర్ పరిపాలన చేయడంతో అవినీతి అక్రమాల్లో సిరిసిల్లా అభివద్ధి జరిగింది. ఏం అభివద్ధి చేశాడు బహిరంగంగా కేటీఆర్ చెప్పాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గంలో కేటీఆర్ అనేక హామీలు ఇచ్చి మర్చిపోయాడు. ఈ ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు దోచుకోవడమే పరమవదిగా నడుస్తుంది. రాజకీయ దళారులతో వ్యవస్థ నడుస్తుంది. ఈ దోపిడిని మంత్రి కేటీఆర్ ప్రోత్సహిస్తున్నారు. అనేక అంశాలపై నవ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మాహేందర్ రెడ్డితో ముచ్చటించింది...

నవతెలంగాణ- సిరిసిల్ల రూరల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నలుగురు దరఖాస్తు చేసుకున్నారు మీకు టికెట్ వచ్చే అవకాశం ఉందా

కేకే: కాంగ్రెస్ పార్టీ టికెట్ అనేది సర్వే చేయించి సర్వేల ఆధారంగానే ఇస్తుంది. సర్వేలు కూడా చేయడం జరిగింది. టికెట్ తప్పనిసరి వస్తుందనే నమ్మకం నాకు ఉంది. ఎవరైనా టికెట్ కావాలని దరఖాస్తు చేసుకోవడంలో తప్పులేదు. పార్టీ గుర్తించి టికెట్ ఖరారు చేస్తుంది

నవ తెలంగాణ: ఇప్పటికే మూడుసార్లు పోటీ చేసి ఓటమిపాలయ్యారు ఈసారి గెలుస్తామని నమ్మకం ఉందా ఉంటే ఎలా గెలుస్తామనుకుంటున్నారు

కేకే: వాస్తవమే కానీ టిఆర్ఎస్ వైఫల్యాలు స్థానిక నేతల దోచుకోవడం నియోజకవర్గ ప్రజలను కేటీఆర్ పట్టించుకోకపోవడంతోనే గెలుస్తాననే నమ్మకం నాకు ఉంది. అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పింది ఎక్కువ చేసింది తక్కువ. కేటీఆర్ అనేక హామీలు ఇచ్చి మర్చిపోయాడు. పోలీసుల పహారా మధ్య వచ్చి వెళ్తుంటాడు. స్థానిక నాయకులు దోచుకోవడమే పరమావధిగా సిరిసిల్ల నియోజకవర్గంలో నడుస్తుంది రాజకీయ దళారులతో కేటీఆర్ వ్యవస్థ నడిపిస్తున్నాడు . ఆయన ఇక్కడ దోపిడిని ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు విసిగి వేసారి పోయారు. చిన్న వర్షం వచ్చిన సిరిసిల్ల పట్టణం నీటిలో తేలుతుంది. కాటన్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. ఓడిపోతే ఇంట్లో కూర్చుంటా అనే కేటీఆర్ ప్రతి వేదికపై చెబుతున్నాడు . రాజకీయ నాయకుడు ఓటమి చెందినప్పుడు ప్రజల్లో తిరిగాలే తప్ప ఇంట్లో కూర్చుంటే ఆయన ఎలా రాజకీయ నాయకుడు ఎలా అవుతాడు. దోచుకున్న ప్రజల సొమ్మును దాచుకోవడానికి కేటీఆర్ విదేశీ పర్యటనలు చేస్తున్నాడు. ప్రజలంతా వీటిని గమనిస్తున్నారు ఓటును ఆయుధంగా మలుచుకొని ప్రజలు కేటీఆర్ ను ఓడించి నన్ను గెలిపిస్తారనే నమ్మకం పూర్తిగా ఉంది.

నవ తెలంగాణ: సిరిసిల్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతల మధ్య కలహాలు ఉన్నట్లు ఇటీవల జరిగిన దాడులను బట్టి తెలుస్తుంది మీకు టికెట్ వస్తే ఆ నేతలు సహకరిస్తారా..

కేకే: ఏ పార్టీ అయినా కలహాలు అనేవి ఉంటాయి ఆశావాహులు ఎంతోమంది ఉంటారు. ఎవరికి టికెట్ చ్చిన పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి పనిచేయడమే అన్ని పార్టీల్లో నాయకుల మధ్య కలహాలు ఉండటం సాధారణమే చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా పార్టీ అభివద్ధి కోసం ముందుకు వెళ్లిన వారే నాయకులు అధిష్టానం ప్రతి విషయం గమనిస్తూనే ఉం టుంది. అష్టానం నిర్ణయానికి శిరసా వహిస్తాను ప్రస్తుతం సిరిసిల్లలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి కలహాలు లేవు. టిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ అభివద్ధిని చూసి ఓర్వలేక కలహాలు ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు. మంచి తీర్పు ఇవ్వడానికి ప్రజలు నిర్ణయానికి వచ్చారు.

నవతెలంగాణ: సిరిసిల్లలో ఈసారి మీకు పోటీ ఎలా ఉండబోతుంది

కేకే: అవినీతి అక్రమాల్లో సిరిసిల్ల అభివద్ధి చెందింది. అధికార పార్టీ నేతలు చేసిన అవినీతిని ప్రజలకు చెప్పుకుంటూ వెళ్తాను. నేను తప్పనిసరి ఎన్నికల్లో గెలుస్తాను. మంత్రి కేటీఆర్ ఇలాంటి అభివద్ధి చేయలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటికీ సరైన వైద్యులు లేరు పదేళ్లలో కొత్తచెరువు అభివద్ధి చెందలేదు. డాక్టర్ సి.నారాయణరెడ్డి చదువుకున్న ప్రభుత్వ పాఠశాల సిరిసిల్లలో శిథిలావస్థకు చేరుకుంది. మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదు. సగటు మనిషి జీవన ప్రమాణాలు పెరగలేదు. చేనేత కార్మికుల బతుకు తీరు మారలేదు. అమ్మాయిలపై ఆకత్యాలు జరుగుతూనే ఉన్నాయి. స్పిన్నింగ్ మిల్లు కూల్చివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మంత్రి కేటీఆర్ కట్టబెట్టారు. ఇదేనా మంత్రి కేటీఆర్ చేసిన అభివద్ధి వీటన్నింటిని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి నేను గెలుస్తాను అనే నమ్మకం ఉంది

ప్రజలకు ప్రభుత్వానికి వారదులు

తంగళ్లపల్లి ఎంపీడీవో లచ్చాలు


తంగళ్లపల్లి ఎంపీడీవో లచ్చాలు

నవ తెలంగాణ పత్రిక నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అందజేసే విధంగా పత్రికల్లో నిత్యం వార్తా కథనాలను రాస్తూ ప్రజల సమస్యలను తీర్చే విధంగా నవ తెలంగాణ పోరాటం చేస్తుంది. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికా లోకం లోకం నిలబడుతుంది.



బీఆర్ఎస్ వీర్నపల్లి మండల

అధ్యక్షులరాలు గుగులోతు కళా

ప్రజ సమస్యలే ద్వేయంగా ముందుకు సాగుతున్న నవ తెలంగాణ


గుగులోతు కళా

నవ తెలంగాణ పత్రిక నిత్యం ప్రజల స వ ం స్ య ల ం కార్మికుల,శ్రామికులు ఎదురుకొంటున్న సమ స్యలను ఎప్పటికపుడు వెలికి తిస్తు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కషి చేస్తోంది నవ తెలంగాణ యాజ మాన్యానికి సిబ్బందికి 8వ వార్షి కొత్సవ శుభాకా ంక్షలు.

వీర్నపల్లి బీఆర్ఎస్ మండల నాయకులు నలిమేటి చంద్రం.

నవ తెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజల సమస్యలపై వార్తలు రాసే దినపత్రిక నవతెలంగాణ అన్ని రకాల ప్రజలు రాజకియాలు ప్రభుత్వ పథకాల పై వార్తలు రాస్తుంది ఈ పత్రిక మరింత అభివద్ధి చెందాలి. పత్రిక యామాన్యానికి సిబ్బందికి విలేకరులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

జడ్పీటీసీ గుగులోతు కళావతి వీర్నపల్లి.


ప్రజల సమస్యలే నవ తెలంగాణ పత్రిక ఎజెండా



నవ తెలంగాణ పత్రిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు రాస్తూ అధికారుల దష్టికి తీసుక వెళ్లి పరిష్కారం చూపుతుంది. నవ తెలంగాణ పత్రిక యాజ మాన్యంకు, విలేకరులకు, నవ తెలంగాణ వార్షి కోత్సవ శుభాకాంక్షలు.

ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్

ప్రజా ఉద్యమలను వెలుగేత్తి రాస్తుంది నవ తెలంగాణ



ప్రజా ఉద్యమాలకు వెలుగెత్తి రాసేది, ప్రజలు ఎదురుకుంటున్న ఎన్నో సమస్యలపై కథనాలు రాస్తూ ప్రజా ఉద్యమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడంలో నవ తెలంగాణ పత్రిక పాత్ర కీలకం ప్రజాస్వామ్య విలువలు కాపాడుతున్న నవతెలంగాణ

నవ తెలంగాణ పత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ -వీర్నపల్లి

ప్రజల శ్రేయస్సు కోసం ప్రతి అక్షరం రాస్తూ ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుక వెళుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక నవ తెలంగాణ పత్రిక యాజ మాన్యం కు, విలేకరులకు, నవ తెలం గాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజకు, ప్రభుతానికి వారధి నవతెలంగాణ

చేవుల మల్లేశం మాజీ సర్పంచు ముచ్చర్ల



నవతెలంగాణ-గంభీరావుపేట:

వలు రంగాల్లో జరుగుతున్న అభివద్ధితో పాటు లోపాలను ప్రజల తరపున ఎప్పటికప్పుడు ప్రబ :సత్వానికి తెలియజేసే పత్రికలలో నవ తెలంగాణ ఒక్కటి7 వసం తాలు పూర్తి చేసుకొని 8 వ వసంతం లోకి అడుగులు వేస్తున్న పత్రిక యాజ మాన్యం, పాఠకులకు శుభాకాంక్షలు



పరిపాలనలో మానవత్వపు సొబగులు

విద్య, వైద్యంపై పాలనాధికారి ప్రత్యేక దృష్టి

రెండేండ్ల పాలనలో కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల జిల్లాపై తనదైన ప్రత్యేక ముద్ర



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా తన రెండేండ్ల పాలనలో కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లాపై తనదైన ప్రత్యేక ముద్ర వేశారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు, అనేక కొత్త కార్యక్రమాలకు సిరిసిల్ల వేదికగా అమలు చేసి మంత్రితో పాటు ప్రజల ప్రశంసలు పొంది శభాష్ అని పించుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించేందుకు యేటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ఈ రెండు రంగాలను ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చేస్తూ వాటిని ప్రజలకు మరింత చేరువ చేసేలా చూసి ఆదిశగా సఫలీకృతం అయ్యారు.

ప్రభుత్వ అందించే ఉచిత వైద్యం, విద్య రెండూ రంగాలు బలోపేతం అయితేనే పేదల జీవితాలు బాగు పడతాయనీ ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలయ్యేలా చూస్తూనే గడిచిన రెండేండ్లలో విద్య, వైద్యం పై ప్రత్యేక దష్టి సారించారు. జిల్లా కలెక్టర్ రెండెడ్ల పాలనపై ప్రత్యేక ఫోకస్

ప్రభుత్వాస్పత్రుల ప్రక్షాళన.

జిల్లా, ఏరియా ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలను కలెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారు. జిల్లాలోని జిల్లా ఏరియా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంస్థాగత ప్రసవాల సంఖ్యను 80 వాతం పైగా పెంచాలన్న లక్ష్యంతో 'మిషన్ 80'ని చేపట్టారు. ప్రభుత్వ ఆస్పత్రులలో సంస్థగత డెలివరీతో పాటు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా పేదలపై ఆర్థిక భారాన్ని తగ్గించడం, అనారోగ్యం బారిన పడకుండా చూడడం ఈ మిషన్ 80 ముఖ్య ఉద్దేశం. ఈ మిషన్‌తో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెరిగి సంస్థాగత ప్రసవాలు గణనీయంగా పెరిగాయి. పేద ప్రజలతో పాటు ఆర్థిక స్తోమత ఉన్న ప్రజలు కూడా ప్రభుత్వాసుపత్రులలోనే ప్రసవాలకు పోసుకుంటున్నారు.

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న హెల్త్ సూపర్ వైజర్ లకు ప్రజా సంబంధాల అధికారి బాధ్యతలను అప్పగించారు. వీరికి మేటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌గా నామకరణం చేశారు.

సిరిసిల్లలో జిల్లా ఆసుపత్రిలో 8 మంది, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో 5 మంది హెల్త్ సూపర్ వైజర్ లకు బాధ్యతలు అప్పగించారు. 3 షిఫ్ట్ లలో 24 గంటలు ఆసుపత్రులలో అందు బాటులో ఉంటూ గర్భిణులకు సేవలు అందిస్తున్నారు.

డ్రై డే పై ప్రత్యేక దృష్టి

వర్షాకాలం వచ్చిందంటే చాలు సీజనల్ వ్యాధులు పోటెత్తుతాయి. చికిత్స కంటే నివారణ మేలు అని భావించిన జిల్లా కలెక్టర్ వర్షాకాలకు ముందే వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ, పురపాలక శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పై ఫోకస్ పెంచారు. గ్రామాలు, పట్టణాల్లోని తాగునీటి వాటర్ ట్యాంకులను ప్రతి పది రోజులకు ఒకసారి శుభ్రం చేసేలా ప్రత్యేకంగా మానిటర్ చేశారు. వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే ప్రభావవంతంగా అమలవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణాల్లో ఈ రెండు రోజులతో పాటు ఆదివారం డ్రై డే కార్యక్రమం అమలయ్యేలా క్షేత్ర స్థాయిలో మానిటర్ చేశారు. ఫలితంగా జిల్లాలో సీజనల్ వ్యాధులు సమర్థవంతంగా అరికట్టగలిగారు.



పోషకాహార పండుగ.. మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ శ్రీకారం

రాజన్న సిరిసిల్ల జిల్లాను పోషకాహారలోప రహితంగా తీర్చిదిద్దాలన్న కలెక్టర్ అనురాగ్ జయంతి సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. 'మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్' పేరిట నయా కార్యక్రమాన్ని కొద్దికాలం అమలు చేశారు. కాల్షియం, ఐరన్, పీచు పదార్థం ఎక్కువ ఉండే రాగి లడ్డూను ప్రతి శనివారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులకు అందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫిజీయోథెరపీ సేవలను ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి కే.తారకరామారావు చేతుల మీదుగా ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవతో ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.90వేలతో ట్రాన్స్‌క్యుటేనియస్ ఎలక్ట్రికల్ నర్వ్ స్టిమ్యులేషన్, అల్ట్రాసౌండ్, ట్రాక్షన్ ఎలక్ట్రోథెరపీ వంటి ఫిజీయోథెరపీ పరికరాలను సమకూర్చి ప్రత్యేక క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. సహజంగానే ఎదుర్కొనే వ్యాధులలో ప్రధానంగా వెన్ను, అరికాళ్లు, పిక్కలు, మోకాళ్లు, భుజాలతో పాటు ఇతర నొప్పుల నివారణకు నిపుణులైన వైద్యులతో ఫిజియోథెరపీతో సేవలు అందించనున్నారు. ఫిజియోథెరపీ క్లినిక్ ఏర్పాటుతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిలో అందే సేవలు ప్రాథమిక స్థాయిలోనే ప్రజలకు లభిస్తున్నా యి. ఇలా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గడిచిన రెండు సంవత్సరాలలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలు చేయడంతో పాటు సరికొత్త ప్రయోగాత్మక కార్యక్ర మాలను జిల్లాలో చేప డుతూ పరిపాలనలో మానవత్వపు సొబ గులు అద్దుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

నవతెలంగాణ వార్తలు, కథనాలు బాగుంటాయి

తర్రె ప్రభలత మనోహర్..సర్పంచ్ రుద్రంగి



నవతెలంగాణ పత్రికలో వార్తలు కథనాల రచన చాలా బాగుంటుంది. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచు రిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా కషి చేస్తూ ముందుకు వెళుతున్న నవతెలంగాణ పత్రిక విలేకరులకు, ప్రజలకు, పాఠకులకు,విలేకరులకు పత్రిక వార్షికోత్సవ మరియు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

ప్రజలకు మధ్య వారధిగా నవతెలంగాణ

ఎం.శ్రీనివాస్ ఎంపీడిఓ గంభీరావుపేట



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పత్రిక నవ తెలంగాణ నిలుస్తోంది. విలువలతో కూడిన మీడియా రంగా నికే వన్నె తెస్తున్న 'నవ తెలంగాణ'కు 8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ కషి

గంగం స్వరూపమహేష్, రుద్రంగి ఎంపీపీ



నవతెలంగాణ దిన పత్రిక నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతుందని ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు ప్రభుత్వాలకు చేరవేయంలో ముందుంటూ నవతెలంగాణ దిన పత్రిక ప్రజల,పాంఠకుల మన్ననలను పొందింది. పాఠకులకు, ప్రజలకు, నాయకులకు,విలేకరులకు నవతెలంగాణ పత్రిక వార్షికోత్సవ, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ వారధి

గట్ల మినయ్య, రుద్రంగి జెడ్పీటీసీ



ప్రజలకు ప్రభుత్వానికి నవతెలంగాణ పత్రిక వారధిగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కారానికి కషి చేస్తుంది. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, పాఠకులకు, విలేకరులకు శుభాకాంక్షలు

రైతు శ్రేయస్సే ధ్యేయం

- యార్డులో రైతులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం
- ఈ ఏడాది మార్కెట్‌కు రూ.5కోట్లకు పైగా ఆదాయం
- పూర్వవైభవానికి కృషి
- రూ.138 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలో భూమిపూజ
- కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌ను అంచలంచెలుగా అభివృద్ధి చేస్తూ జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దుతూ మార్కెట్ అభివృద్ధిలో రెడ్డవేణి మధు మార్క్ చూపించి మార్కెట్‌కు తరగని వన్నె చేకూర్చారు.మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పనపై దీష్టి సారించి సౌకర్యాలు కల్పించడంతో పాటు భోజన వసతితో లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్‌కు ఏడాదిలోనే తరగని వన్నె తీసుకచ్చి తన మార్క్ చూపించారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారోత్సవం చేసి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చైర్మెన్ రెడ్డవేణి మధుతో నవతెలంగాణ ముఖాముఖి ..

నవతెలంగాణ : ఏడాది పాలన ఎలా ఉంది ?

రెడ్డవేణి మధు : రైతుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తానని మార్కెట్ అభివృద్ధికి పాటుపాడుతానని, ప్రభుత్వ సంక్షేమ అమలకు కృషి చేస్తానని చెప్పిన మాటకు కట్టబడి పనిచేస్తున్నాం. అన్నదాతల అభివృద్ధి ధ్యేయంగా కరీంనగర్ వ్యవసాయమార్కెట్‌ను జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. మా ఏడాది పాలనపై రైతులు సంతోషంగా ఉన్నారు.

నవతెలంగాణ : మార్కెట్‌లో సౌకర్యాల కల్పన?

రెడ్డవేణి మధు : ఏడాది క్రితం వరకు మార్కెట్‌కు రైతులు సంఖ్య తక్కువగా ఉన్నది. మౌలిక వసతుల కల్పన, పండ్లమార్కెట్, గిడ్డంగుల ఆధునికీకరణ, షెడ్ల నిర్మాణంతో రైతుల సంఖ్య పెరిగింది. పండ్ల మార్కెట్లో 100 వాట్స్ ఉన్న 25 బల్బులను బిగించి రాత్రి వేళల్లోనూ పూర్తిస్థాయిలో వెలుగులు ఉండేలా చూసాము. యార్డులోని షెడ్లకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాం. మరుగు దొడ్లను, మూత్ర శాలలను పరిశుభ్రంగా ఉంచి వినియోగంలోకి తీసుకువచ్చం. పండ్ల మార్కెట్లో ప్రతిరోజు యార్డును శుభ్రం చేయించాం. వెలువడే చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నాం. పిఎసిఎస్ ద్వారా మార్కెట్ కమిటీలో బొమ్మకల్, వల్లంపహాడ్, ఆరేపల్లి, సీతారాంపూర్, రేకుర్తి శివారు, తీగలగుటపల్లి, నగునూరు శివారు ప్రాంతాల , కరీంనగర్ చెందిన రైతులు వరి ధాన్యం విక్రయించడానికి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం.

నవతెలంగాణ : అన్నదాతలకు భోజన వసతి.

రెడ్డవేణి మధు : నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాను. మార్కెట్‌కు వచ్చే అన్నదాతులు ఆకలితో ఇబ్బందిపడోద్దనే ఉద్దేశంతోనే వారికి సీజన్‌లో భోజన వసతి కల్పించి వారి ఆకలి తీర్చడం ఆనందంగా ఉంది.

నవతెలంగాణ : మార్కెట్ ఆదాయం?

రెడ్డవేణి మధు : గతంలో పండ్ల మార్కెట్ ఆదాయం 12 లక్షలు మాత్రమే ఉండగా, మేము సౌకర్యాలు కల్పించడంతో పెద్ద సంఖ్యలో రైతులు పలు జిల్లాల నుంచి ఇక్కడికి వస్తున్నారు. మామిడి కాయల అమ్మకాలతో గత సీజన్లో రూ.30లక్షలు మార్కెట్ ఫీజు రూపంలో ఆదాయం సమకూరింది. కమిటీ ఆదాయాన్ని ఐదు కోట్లకు పెంచాం.

నవతెలంగాణ : మార్కెట్ కమిటీ కార్యక్రమాలు ?

రెడ్డవేణి మధు : బావుపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాం. ఉచితంగా మందులను అందజేశాం. గతంలో ఎప్పుడు లేని విధంగా 229మంది హమాలీలకు రెండు జతలు టెస్కో బ్రాండ్ దుస్తులు అందజేశాం. పండ్ల మార్కెట్లో కొత్తగా రెండు షెడ్లను రూ. 1.25కోట్లతో నిర్మించనున్నాం. రూ.13లక్షలతో మార్కట్ కమిటీ ఆవరణలో రైతు ఎడ్ల బండి విగ్రహాన్ని ఏర్పాటుకు నిర్ణయించాం. వెజిటేబుల్ మార్కెట్‌లో లైటింగ్ సౌకర్యాలను పూర్తిస్థాయిలో మెరుగుపరిచాం. గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా 1000 కవర్లు అందించి, ప్యాడి క్లీనర్స్ ఎలక్ట్రానిక్ కాంటాలు తేమ కొలిచే యంత్రాలను ఇచ్చాం.

- ప్రత్యేకంగా రైతు విశ్రాంతి గదిని కేటాయించి తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలు, పడకలు ఏర్పాటు చేశాం. మార్కెట్ కమిటీకి అనుబంధంగా ఉన్న పండ్ల మార్కెట్ , కూరగాయల మార్కెట్ నుంచి వెలువడే వ్యర్థాలను ఎరువుగా మార్చడానికి బయో కంపోస్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. త్వరలో దీన్ని ప్రారంభిస్తాం. కరీంనగర్ మార్కెట్ కమిటీలో నామ్ అమలు చేస్తున్నందున 10 ఆన్లైన్ తూకం హ్యాండెడ్ యంత్రాల సాఫ్ట్వేర్ అప్గ్రేడ్ చేయించి దడ్వాయిలకు అందించినాము.

నవతెలంగాణ : సీజన్‌లో రైతుల కోసం ఏం చేశారు?

రెడ్డవేణి మధు : సీజన్లో రైతులు మిల్లుల్లో అమ్మే పత్తికి యజమానులు ధర తగ్గించకుండా జిన్నింగ్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు మంచి ధర ఇప్పించిచాం. ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాం.

c m y k


వీర్నపల్లి మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
మరియు
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు, సిబ్బందికి
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
గంగదరి రాజు
వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
మం॥ వీర్నపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చందుర్తి మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - హుజూరాబాద్ కరీంనగర్ జిల్లా


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు &
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలతో..
జమ్మికుంట ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
మరియు
పాఠకులకు,
పాత్రికేయ మిత్రులకు,
యాజమాన్యానికి,
సిబ్బందికి
నవతెలంగాణ
దినపత్రిక
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
డా॥ అంకం సుధాకర్
పిల్లల వైద్యనిపుణులు
వివేక్ హాస్పిటల్
వీణవంక రోడ్, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా


జమ్మికుంట ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు
మరియు
పాఠకులకు,
పాత్రికేయ మిత్రులకు,
యాజమాన్యానికి,
సిబ్బందికి
నవతెలంగాణ
దినపత్రిక
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సప్తగిరి హాస్పిటల్
డా॥ జి. వంశీకృష్ణ
M.S. జనరల్ సర్జన్
సప్తగిరి హాస్పిటల్
హరిహర థియేటర్ ఎదురుగా, జమ్మికుంట, కరీంనగర్ జిల్లా


రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు మరియు
నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కత్తెరపాక శ్రీనివాస్
కొరియోగ్రాఫర్
డైరెక్టర్
ప్రొడ్యూసర్


రాఖీ పౌర్ణమి మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మాతృత్వం ఒక వరం.. మీకు ఉంది ఆ అవకాశం
IUI | IVF | ICSI |
LAP & HYSTEROSCOPIC SURGERIES
డా॥ ఎనమల్ల శ్రీదేవి నరేష్
IVF Specialist & Gynaecologist
రోహన్ ఫెర్టిలిటి సెంటర్
సుభాష్‌నగర్, కరీంనగర్.
సెల్: 9704155550


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు & రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలతో..
SSC RESULT 2022-2023
GPA
10
10
KERALA E.M HIGH SCHOOL
DAY & RESIDENTIAL - JAMMIKUNTA CELL: 8185848717


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు & రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలతో..
వాసర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
యూనియన్ బ్యాంక్ ప్రక్కన, మంకమ్మతోట, కరీంనగర్. ఫోన్: 0878-3590121, 7396361899
వాసర హాస్పిటల్ 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ నాగసముద్రం జ్యోతి
Regd.No.58629 M.S. (OBG)
డా॥ మహేష్‌బాబు నాగసముద్రం
Regd.No.52881 M.S. (ENT)
డా॥ కె.అరుణ్ M.S., Gen., అంకాలజిస్ట్
అన్నిరకాల క్యాన్సర్ కణతులకు ఆపరేషన్‌లు చేయబడును.
డా॥ యం. రవికాంత్ M.D., జనరల్ మెడిసిన్
అన్ని జ్వరాల కేసులు, బీపి, షుగర్ రోగులకు చూడబడును.
డా॥ సుమన్ చందర్‌రావు M.D., చర్మవ్యాధి నిపుణులు
అన్ని రకాల చర్మసుఖ రోగాలకు సమగ్ర చికిత్స చేయబడును.
డా॥ శ్రీనిధి M.B.B.S., DCH చిన్న పిల్లల వ్యాధి నిపుణులు
దగ్గు, జ్వరము, జలుబు, వైరల్ ఫీవర్ మరియు డెంగ్యూ
వాంతులు, విరేచనాలు, ఫిట్స్, కడుపు నొప్పి కేసులు
దమ్ము, ఆస్తమా, గాలి ఆడకపోవడం సమస్యలకు పరిష్కారం
డా॥ గట్టు నరేష్ M.S., Ortho కీళ్ళ, ఎముకల వ్యాధి నిపుణులు
డా॥ సకారామ్ M.D., అనస్థీషియా
డా॥ కమలాకర్ M.D.
24/7 Emergency Services
అన్ని రకాల ప్రైయివేట్
ఇన్సూరెన్స్‌ల సౌకర్యం కలదు


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు & రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలతో..
ప్రశాంతి హాస్పిటల్
సివిల్ హాస్పిటల్ రోడ్, కరీంనగర్, ఫోన్: 0878-2249245 E-mail: kishandr.@yahoo.com
Special Services Available
Counciling
Alcohal & Drug deaddiction
Electro Convulsive therapy
Behaviural therapy
Psycho therapy
Sex therapy
Marital therapy
Family therapy
Wellness thetapy
Rehabilitation
డా॥ పి. కిషన్
M.B.B.S M.D. (Psych) (Osm)
నరములు మరియు మానసిక వైద్య నిపుణులు
సమయం: ఉ॥ 10-00 గం॥ నుండి 2-00 గం॥ల వరకు సా॥ 4-00 గం॥ల నుండి 6-00 గం॥ల వరకు

నవతెలంగాణ 1
కరీంనగర్
గురువారం 31 ఆగస్టు 2023

కాంగ్రెస్ టిక్కెట్లు కొలిక్కి..

- కరీంనగర్, సిరిసిల్ల మినహా మిగతా చోట అభ్యర్థుల అంచనా ఖరారు
- సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్
- మిగతా స్థానాల్లోనూ పాత అభ్యర్థులకే అధిష్టానం మొగ్గు
- ఉమ్మడి జిల్లాలోని 13స్థానాలకు 85 దరఖాస్తులు రాక...
- జగిత్యాల నుంచి సింగిల్ మెన్ తాటిపర్తి నుంచే అర్జీ...
- అత్యధికంగా కరీంనగర్ 15, హుజూరాబాద్, కోరుట్ల నుంచి 13 దరఖాస్తులు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే టిక్కెట్ల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్టుతెలుస్తోంది. ఈనెల 25వరకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన టీపీసీసీ అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు ముమ్మరం చేసింది. అయితే అందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే కరీంనగర్, సిరిసిల్ల మినహా 11 స్థానాల్లో సీనియర్, గతంలో పోటీ చేసిన అభ్యర్థులే ఫైనల్ అవుతారన్న చర్చ సాగుతోంది. ఇందులో పార్టీ సీనియర్లుగా ఉండటం, విధేయులుగానూ పేరుండటంతో వారిపైనే హైకమాండ్ మొగ్గు చూపనుందనే చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది. రెండు మూడ్రోజుల్లో విడుదల చేయనున్న కాంగ్రెస్ తొలిజాబితాలో ఉమ్మడి జిల్లాలోని 11 స్థానాల్లో అభ్యర్థులు ఖరారు అవుతారని తెలుస్తోంది.

బుజ్జగించే పనిలో సీనియర్లు...

13నియోజకవర్గాల్లో మంథనిలో శ్రీధర్‌బాబుకు పోటీగా ఒకటే దరఖాస్తు వచ్చినప్పటికీ అది పెద్దగా ఆయనకు ప్రతికూలంగా ఉండే అవకాశం లేదు. సిట్టింగ్‌లకే టిక్కెట్లు ఇస్తామని ఇదివరకే టీపీసీసీ చెప్పగా శ్రీధర్‌బాబు అభ్యర్థిత్వం దాదాపు ఖరారనే చెప్పవచ్చు. జగిత్యాల నుంచి తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉండటం, ఆయనకు పోటీగా జగిత్యాలలో ఏ ఒక్క దరఖాస్తురాకపోవడంతో బరిలో ఆయనేనని తేలిపోయింది. ఎటొచ్చీ మిగతాస్థానాల్లోనే పోటీ తీవ్రతరంగా ఉంది. అందులోనూ పార్టీలో వివిధ పోస్టుల్లో కొనసాగుతున్న, సంస్థాగత కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ఇద్దరికి మించి నాయకులు టిక్కెట్ కోసం ఒకే నియోజకవర్గం నుంచి పోటీ పడుతున్నారు. వీరిలో పలువురు సీనియర్లు ఉండగా.. ఇంకొందరు క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను, రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయి కలిగిన నాయకులూ ఉన్నారు. వీరిలో ఏ ఒక్కరు అసంతృప్తికి గురైనా ఎన్నికల్లో గెలుపుపైన ప్రతికూల ప్రభావం పడే అవకాశా లుండటో ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై అధిష్టానం ఆచీతూచీ వ్యవహిస్తోంది. దీంతో కొన్ని చోట్ల సీనియర్లు రంగంలోకి దిగి చిన్న లీడర్లను సముదాయించే పనిలో పడ్డారు. వీరిలో ప్రథమ ప్రాధాన్యత కలిగిన నేతలకు ఎమ్మెల్యే టిక్కెట్టు ఇచ్చి.. మిగతా వారికి నామినేటెడ్, పార్టీలో క్రియాశీలక హోదా కల్పించే ప్రతిపాదనను వారి ముందు ఉంచుతున్నట్టు తెలుస్తోంది.

13నియోజకవర్గాలకు 85దరఖాస్తులు...

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 నియోజకవర్గాలకుగాను కాంగ్రెస టిక్కెట్ కోసం 85 మంది దరఖాస్తులు ఇచ్చారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ స్థానం నుంచే 15 దరఖాస్తులు వచ్చాయి. స్థానిక మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌కు పయనం కావడంతో ఇక్కడ పోటీ తీవ్రమైంది. తాజాగా కొత్త జయపాల్‌రెడ్డి హస్తం తీర్థం పుచ్చుకుని బుధవారం కరీంనగర్‌కు తన అనుచరుల ఘనస్వాగతంతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. అయినప్పటికీ ఇక్కడ టిక్కెట్ సర్వేల ఆధారంగా తమకే దక్కుతుందన్న ఆశలో ఒకరిద్దరు నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకే టిక్కెట్ కన్ఫార్మ్ అవుతుండగా.. ఆయనకు పోటీగా శివనాద్రి ప్రమోద్‌కుమార్ దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న సీనియర్ నేత తాటిపర్తి జీవన్‌రెడ్డి ఒక్కరే జగిత్యాల నియోజకవర్గం నుంచి దరఖాస్తు ఇచ్చారు. మిగిలిన 10 స్థానాల్లో మూడుకు మించి 14లోపు దరఖాస్తులు వచ్చాయి. అందులో హుజూరాబాద్, కోరుట్ల స్థానాల నుంచి 13చొప్పున, చొప్పదండి నుంచి 7, హుస్నాబాద్, రామగుండం నుంచి 6చొప్పున, వేములవాడ, సిరిసిల్ల నుంచి 4 చొప్పున, ధర్మపురి నుంచి 7, మానకొండూర్ నుంచి 2 దరఖాస్తులు వచ్చాయి.

సర్వే నివేదికలో పాతకాపులకే మొగ్గు...

ఉమ్మడి జిల్లాలో జగిత్యాల, మంథని అభ్యర్థులు ఎవరనే విషయం తేలిపోగా మరో 9 స్థానాల్లో అభ్యర్థులు ఎవరనేదానిపై ఓ స్పష్టత వచ్చినట్టు తెలుస్తోంది. ఏ నియోజకవర్గంలో ఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న దానిపై కేవలం ఒకే సర్వేను నమ్ముకోకుండా మూడు సంస్థలతో విచారించింది. అందులో రెండు సర్వేలు పూర్తికాగా.. మరో సంస్థ సర్వే కొనసాగుతోంది. ఇందులో మెజార్టీ సానుకూలత వచ్చిన అభ్యర్థులు సీనియర్లు, గతంలో పోటీచేసి ఓడిన వారిపైనే ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లెక్కన మేడిపల్లి సత్యం (చొప్పదండి), రాజ్‌ఠాకూర్ (రామగుండం), విజయరమణారావు (పెద్దపల్లి), వడ్లూరి లక్ష్మణ్(ధర్మపురి), జువ్వాడి నర్సింగరావు (కోరుట్ల), బల్మూరి వెంకట్(హుజూరాబాద్), కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూర్), ఆదిశ్రీనివాస్(వేములవాడ), పొన్నం ప్రభాకర్ (హుస్నాబాద్) అభ్యర్థులు వీరేనన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

సంస్కృతి, సంప్రదాయాలతో విలువలను పరిరక్షించవచ్చు

కరీంనగర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



కలెక్టర్‌కు రాఖీ కడుతున్న విద్యార్థిని

నవతెలంగాణ - కరీంనగర్

సంస్కృతి, సాంప్రదాయాలను పాటించడం ద్వారా విలువలను పరిరక్షించవచ్చని, అభివృద్ధిని పెంపొందించవచ్చని కరీంనగర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి సారథ్యంలో రాఖీ పండుగను పురస్కరించుకొని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థినులు స్థానిక క్యాంప్ ఆఫీసులో వారికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ సాంప్రదాయాలలో రాఖీ పండుగకు విశిష్టత చాలా ప్రత్యేకమైందని, అభివృద్ధికి ప్రధాన సూచిక అని చెప్పారు. సమాజంలో సోదరభావం పెంపొందించడానికి ఈ ఉత్సవం ఎంతగానో ఉపకరిస్తుందని గుర్తుచేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు వలు ఆచార సాంప్రదాయాలను పాటించాలని చెప్పడం, వాటిని అమలు చేయమని కోరడం అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాకు యువ అధికారి రావడం, ప్రజలకు అన్ని వనరులను అందుబాటులోకి తెస్తూ ప్రత్యేక గుర్తింపు పొందడం చాలా అభినందనీయమైందని అన్నారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది అఖిల భారత సివిల్ సర్వీసెస్‌లో ఘన విజయం సాధించడమే కాకుండా పని చేసిన వివిధ ప్రాంతాలలో అత్యుత్తమ పరిపాలకునిగా ఖ్యాతి ఘడించడం మనకు ఆదర్శం అన్నారు. కలెక్టర్‌ని స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

స్వరాష్ట్రంలో నగరాభివృద్ధికి పుష్కలంగా నిధులు

మంత్రి గంగుల కమలాకర్ - లింకు రోడ్డు పనుల పరిశీలన



వార్డులో పర్యటిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్

స్వరాష్ట్రంలో కరీంనగర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తుందని, నగరంలోని లింక్ రోడ్లన్ని పూర్తి చేసుకున్నామని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం నగరంలోని పాత బజార్ శివాలయం-కాపువాడ లింక్ రోడ్డు పనులను మేయర్ సునీల్‌రావుతో కలసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దశాబ్ద కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మళ్లీ గెలిచి అభివృద్ధిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.2,500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కరీంనగర్‌లో గులాబీ జెండా ఎగరాలని అన్నారు. దొంగ మాటలు చెప్పేవాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఓట్ల కోసం డ్రామాలడే వాళ్లకు అవకాశం ఇస్తే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నగరాన్ని రాష్ట్రంలోనే రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నేతికుంట యాదయ్య, కోలమాలతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ డీఈలు మసూద్, నాగమల్లేశ్వరరావు, ఏఈ వాణి తదితరులున్నారు.

వ్యాపారాన్ని విస్తరింపజేసే ఆలోచనలు పెరగాలి

కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ బి.గోపి



మాట్లాడుతున్న కలెక్టర్ గోపి

నవతెలంగాణ - కరీంనగర్

స్వయం సహాయక సంఘాల మహిళలు నూతన వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాకుండా ఆ వ్యాపారాలను విస్తరింపజేసే ఆలోచనలు కూడా పెరగాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో సెర్ప్ సంఘాలు వీ హబ్ సహకారంతో కొత్త సంస్థల ఏర్పాటు చేసేలా ఏపీఎం, సీసీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టం మాట్లాడుతూ.. జిల్లాలో ఒకే విధమైన వ్యాపారాన్ని వివిధ ప్రదేశాలలో నిర్వహించే స్వయం సహాయక సంఘాలను ఏకం చేసి మరో పెద్ద యూనిట్‌గా మార్చి కరీంనగర్ బ్రాండ్‌గా గుర్తింపు తీసుకరావాలని అన్నారు. ఒక చోట చిన్నగా వ్యాపారాన్ని ప్రారంభించి ప్రజలను ఆకట్టుకునేలా వ్యాపారాలను విస్తరింపజేస్తున్న కేఎఫ్‌సీ చికెన్, రిలయన్స్ మొబైల్‌లను ఉదాహరణగా చూపిస్తూ ఆ విధంగా ప్రజలను ఆకర్షిస్తూ ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా వ్యాపారాలు, ఉత్పత్తులను కరీంనగర్ జిల్లాలో జరిపేలా ఆలోచనలు పెరగాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీలత, ఎల్డీఎం ఆంజనేయులు, వీ హబ్ ప్రతినిధులు, ఏపీఎంలు, సీసీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

22వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి



నవతెలంగాణ - కరీంనగర్ : రాష్ట్రంలో ఇప్పటికే గుర్తించిన 22వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి డిమాండ్ చేశారు. స్థానిక డీవైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు డి.నరేష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. ఇప్పటికే రాష్ట్రంలో 80,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిసి కూడా నేడు 6వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించి నిరుద్యోగులను తప్పుదోవ పట్టించి ఓటు బ్యాంకింగ్ ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు, నాయకులు నవీన్, శ్రావణ్, శ్రీకాంత్, వంశీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మినీమం టైం స్కేల్ ఇవ్వాలి

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం

నవతెలంగాణ - కరీంనగర్ : సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం పాల్గొని, మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ..విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు మినీమం టైం స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఆర్పీలు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, యుఆర్ఎస్ ఉపాధ్యాయులు, వివిధ క్యాడర్‌లో పని చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రేణికుంటలో పౌర హక్కుల దినోత్సవం



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని రేణికుంట గ్రామంలో సర్పంచ్ బోయిని కొమురయ్య ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ బోయిని కొమురయ్య మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా, మేమంతా ఒకటే అనే భావనలో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్ కుమార్, ఆర్ఐ అనీల, ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి, ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని రామకృష్ణ కాలనీ చెందిన బేడ బుడగ జంగ కులస్తులు ఎంపిటిసి కిన్నెర సుజాతసారయ్య ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డీజే, డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున, నృత్యాలు చేస్తూ తరలివెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిన్నెర సారయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టడమే బాధ్యత

కరీంనగర్ మేయర్ సునీల్‌రావు

ప్రశాంతంగా ముగిసిన నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం





నవతెలంగాణ - కరీంనగర్

నగర ప్రజలకు సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించడమే నగరపాలక సంస్థ పాలకవర్గం బాధ్యత అని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో నూతన సమావేశం మందిరంలో సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ప్రశాంతంగా జరిగింది. మేయర్ సునీల్‌రావు అధ్యక్షతన లోకల్ బాడీ అదనపు కలెక్టర్ (నగరపాలక సంస్థ కమిషనర్) ప్రఫుల్ దేశాయ్ సమక్షంలో పలు ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రశ్నోత్తర సమయంలో పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. పలు డివిజన్లలో తలెత్తుతున్న పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రయినేజీ, రోడ్ల సమస్యలతో పాటు జరుగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై సుదీర్ఘంగా సభలో చర్చించారు. నగరంలో కుక్కలు, కోతులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడ సభాధ్యక్షులకు వివరించారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై నగరపాలక సంస్థ పలు విభాగాల అధికారులకు మేయర్ సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ సహకారంతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. విలీన గ్రామాల డివిజన్లలో మంచినీటి సరఫరా సమస్యను తీర్చేందుకు రూ.147 కోట్ల నిధులతో టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా 132 కోట్ల నిధులు సంబంధించిన అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ ముగిసిందని, మరో వారం రోజుల్లో డివిజన్ల వారిగా వాటి పనులు ప్రారంభం చేస్తామన్నారు. నగరపాలక సంస్థ గౌరవాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని, పూర్తి సమాచారం లేకుండ అధికారులపై ఆరోపణలు చేయరాదని పలువురు కార్పొరేటర్లను ఉద్దేశించి సభలో ప్రసంగించారు. శాసన సభ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ ద్వారా డివిజన్ వారిగా చేపట్టబోయే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పూర్తి చేసి త్వరలోనే పనులు ప్రారంభించి, పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలకవర్గ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి, ప్రజలకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు నగర వ్యాప్తంగా 2870 కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేశామని, దాదాపు నగరంలో 3 వేల కోతులను డివిజన్ వారిగా పట్టి అడవి ప్రాంతంలో వదిలినట్లు తెలిపారు. వచ్చే వినాయక చవితి, బతుకమ్మ, దసర పండుగలను దృష్టిలో పెట్టుకొని పండగల ఏర్పాట్లకు సంబంధించి ముందస్తు టెండర్లు పిలిచి పనులు ప్రారంభం చేస్తున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో వినాయక నవరాత్రులు, దుర్గమాత, బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలు ప్రజలు సంతోషంగా జరుపుకునేలా నగరపాలక సంస్థ ఏర్పాట్లు ఘనంగా ఉంటాయన్నారు. పాలకవర్గ సభ్యులు దృష్టికి తెచ్చిన కార్ఖాన గడ్డ ప్రభుత్వ పాఠశాలలో ఇంఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు సభ దృష్టికి తెచ్చిన పెండింగ్ డ్రయినేజీ సమస్యలు, రోడ్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటివరకు నగర వ్యాప్తంగా దాదాపు 400 హైమాస్ లైట్లను ఏర్పాటు చేశామని, మరో 120 హైమాస్ లైట్లను కూడ త్వరలోనే ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని తెలిపారు. నగరంలోని పెండింగ్ పార్కులను త్వరలోనే పూర్తి చేయడంతో పాటు నగరంలో సమీకృత మార్కెట్లను కూడా ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కోరిక మేరకు కరీంనగర్ నగరాన్ని గొప్ప నగరంగా మార్చేందుకు నగరపాలక సంస్థ పని చేస్తుందని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆర్డీఓ మహేశ్వర్



కుట్టుమిషన్లు అందిస్తున్న ఆర్డీఓ

నవతెలంగాణ - కరీంనగర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించి సత్తా చాటాలని కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్ అన్నారు. కరీంనగర్ లయాల కళాశాల ప్రాంగణంలో పాతిమా అడోరేషన్ సొసైటీ అధ్వర్యంలో శిక్షణ పొందిన యువతులకు, మహిళలకు 148 మందికి సర్టిఫికేట్, 100 కుట్టు మిషన్లు, 5 బ్యూటీషన్ కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మహేశ్వర్ మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకమన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి తెలుగని, అందరూ విద్యను అభ్యసించి కుటుంబాలకు చేదోడు, వాదోడుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీతా మాట్లాడుతూ.. మహిళలు స్వతాహగా ఎదుగుదలను ప్రోత్సహించడం తమ సంస్థ ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అలెక్స్, సెయింట్ అల్ఫోన్స్ ప్రిన్సిపాల్ ఫాదర్ సంతోష్, మదర్ అనీస్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ టేస్సీ సిస్టర్ అరుణ, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్, మౌనిక, పద్మ, సరిత, విజయ, జమున పాల్గొన్నారు.

పారమిత హెరిటేజ్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ - కరీంనగర్




కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కట్టుకున్నారు. రాఖీ ప్రాశస్త్యాన్ని తెలిపే నాటికను చిన్నారులు చూడముచ్చటగా ప్రదర్శించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన గాన, నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి. పాఠశాల ఆవరణలోనే కాకుండా రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి పోలీస్ స్టేషన్, అనాతశ్రమం, అంధుల పాఠశాలలో జరుపుకున్నారు. నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రేకుర్తిలోని అంధుల పాఠశాల విద్యార్థులకు, స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు రాఖీలు కట్టి వారి పెద్ద మనసుని చాటుకుని ఆనందాన్ని పంచుకున్నారు. రక్షాబంధన్ వేడుకలలో భాగంగా విద్యాసంస్థల ఛైర్మెన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు అందరికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, పోలీస్ సిబ్బంది, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్‌రావు, వీయూఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానేరులో ఘనంగా రాఖీ వేడుకలు



కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో రాఖీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరై, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంతకుముందు వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అన్నాచెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి రక్షాభందన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అచీవర్స్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో రాఖీపూర్ణిమ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలతో తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి విశిష్టత, పండుగ జరుపుకునే విధానాన్ని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.పల్లవి మాట్లాడారు. రాఖీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అర్విన్‌ట్రీ పాఠశాలలో రాఖీ పండుగ సంబరాలు



స్థానిక అర్విన్‌ట్రీ పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సోదరభావాన్ని, ఎదుటి వారికి ఆపద సమయాల్లో సహాయ సహకారాలను చేయాలని తెలిపే ఈ రాఖీ పండుగను పాఠశాలల ఛైర్మెన్ బి.రమణారావు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో స్నేహభావం, ఆత్మీయ భావం పెంపొందించాలనే ఆలోచనతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులచే రాఖీలను కట్టించారు. రాఖీ పండుగపై విద్యార్థులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధార్థ విద్యాసంస్థలలో రక్షాబంధన్ వేడుకలు





కరీంనగర్ స్థానిక భగత్ నగర్, మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థులు రకరకాల రంగులతో కూడిన రాఖీలను స్వయంగా తయారు చేసి తీసుకువచ్చారు. విద్యార్థులందరూ ఒకరికొకరు ఆ రాఖీలను కట్టుకున్నారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

నవతెలంగాణ-జగిత్యాల

విద్యాశాఖలో కీలకంగా పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బలికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభ రాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. వారికి శోభారాణి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని రూ.10 లక్షల జీవిత బీమా, రూ.5లక్షల ఆరోగ్యబీమా కల్పించాలన్నారు. మహిళ ఉద్యోగులకు వేతనంతో కుడిన 180 రోజుల ప్రసూతి



మాట్లాడుతున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

సెలవులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బర్ల నారాయణ, అనుమల్ల శ్రీనివాస్, కుడుకల రవీందర్, రమేష్, అంజయ్య, రాజేందర్, సురేష్, రాజబాబు, శ్యామసుందర్, రవి, అశ్విని, సుజాత, రాధ, లక్ష్మీ, రాజరాని, జ్యోతి, అభిరామ్, రమేష్, రామ్, ఫారూఖ్, రవి పాల్గొన్నారు.

మండలంలో నవీన్‌రావు పర్యటన

నవతెలంగాణ ఇబ్రహీంపట్నం

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో నవీన్‌రావు పర్యటించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బంజారా సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవీన్‌రావుకు మహిళలు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుకెందర్‌గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మల్లేష్, నరేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, కంఠం దేవన్న,దేవీలాల్, రాకేష్, గంగాధర్, రాజేందర్, ప్రకాష్ పాల్గొన్నారు.



నవీన్‌రావుకు రాఖీ కడుతున్న మహిళలు

'డిగ్రీ'లో ప్రవేశాలకు అవకాశం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందడానికి ప్రత్యేక అవకాశం కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ వై. సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ స్పెషల్ ఫేస్ ఆగస్టు 28 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 4వ వరకు రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ దోస్త్ వెబ్‌సైట్ ద్వారా చేసుకోవాలన్నారు. వెబ్ ఆప్షన్స్ సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఉందని పేర్కొ న్నారు. జగిత్యాల చుట్టు పక్కల ఉండే టువంటి వివిధ మండలాల్లో చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని విని యోగించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చేరాలని సూచించారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రాయికల్

వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు.పట్టణంలోని పలు సమస్యలను కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో సుమారు 16 ముఖ్యమైన అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించి తీర్మానం చేశారు. అన్ని వార్డుల్లో నిల్వ ఉన్న మురుగు గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడం,ఫాగింగ్, ఆంటీ లార్వా స్ప్రే నిత్యం చేపట్టాల న్నారు. ఇండ్లలో దోమలు వృద్ధి చెందకుండా ఉపయోగించని సామాగ్రిలో నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు తురగ శ్రీధర్‌రెడ్డి, వల్ల కొండ మహేష్, మ్యాకల అనురాధ రమేష్, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ,మారంపల్లి సాయి కుమార్,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-మల్లాపూర్

మద్యానికి బానిసై ఉరేసుకుని వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసుల, కుటుంబీకుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బద్దం అంతయ్య (65) కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిస అయ్యాడు. అంతయ్య మధ్యాహ్నం బయటకు వెళ్తానని చెప్పి పక్కనే ఉన్న పశువుల కొట్టంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. మృతుడి భార్య బద్దం రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడు తున్నట్టు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.



అంతయ్య మృతదేహం

తహసీల్దార్‌కు వడ్డెర సంఘ నాయకుల వినతి

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వసంతకు వడ్డెర సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి, వడ్డెరబంధు ప్రవేశ పెట్టాలని, ప్రతి మండలానికి ఒక కమ్యూ నిటీ హాల్ కేటాయించాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, వడ్డెర బీమా, వడ్డెర హక్కులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని వినతి పత్రాన్ని అంద జేశారు.



ధర్నాను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కోరుట్ల

హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాను విజయ వంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ పిలుపు నిచ్చారు. బుధవారం ధర్నా గోడ ప్రతులను ఉపాధ్యాయుల సంఘాలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య ప్రకాష్ , ,పులికంత శేఖర్ , ,మోహన్‌ప్రసాద్ , లక్ష్మీ నర్సయ్య, , రాజయ్య ,ఎం.డి.లతీఫ్, ఎక్కల్ దేవి రవీందర్ శ్యామకూర శ్రీనివాస్ , ఒజ్జ శ్రీనివాస్ , కొండ్రా అనిల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని గుండంపల గ్రామానికి చెందిన జగ్గుల భువనేశ్వర్ ఇటీవల అనారోగ్యం బారిన పడగా, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించారు. నిమ్స్‌లో భువనేశ్వర్‌ను పరీక్షించిన వైద్యులు చికిత్స నిమిత్తం రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ఈ విషయం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసిని నాయకుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.



ఎల్‌ఓసిని అందజేస్తున్న నాయకులు

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రధానో పాధ్యా యుడు పిన్నంశెట్టి శ్రీనివాస్ క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. విద్యా ర్థులు చదువుతోపాటు ఆటలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.



నాలుగేళ్ల క్రితమే టీడీఆర్ సౌకర్యం ఎందుకు కల్పించలేదు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే యావర్ రోడ్డు విస్తరణ చేపడుతామని చెప్పి ఇంతకాలం ఎందుకు పెండింగ్ పెట్టారని కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. 2018లో యావర్ రోడ్డు విస్తరణ ఎన్నికల అంశంగా మారిందని, కానీ గెలిచిన తర్వాత ఆ పార్టీ నాయకులు ఆ విషయాన్ని పక్కకు పెట్టారని అన్నారు.

రోడ్డు విస్తరణ అంశాన్ని పలు సందర్భాలలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి నప్పటికీ విస్తరణ జరగ లేదన్నారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాల ఎదుట మాత్రమే రోడ్డు విస్తరణ చేపట్టి మిగిలింది అలాగే వదిలేశారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సమీపిస్తున్న తరుణంలో పట్టణ ప్రజల నుండి నిరస నలు వ్యక్తం కాకూడదని తెరపైకి టీడీఆర్ సౌకర్యం తీసుకువచ్చారని విమర్శించారు. టీడీఆర్‌కు తాను వ్యతిరేకం కాదని అయితే నిజంగా రోడ్డు విస్తరణ పై చిత్తశుద్ధి ఉంటే నాలుగేళ్ల క్రితమే టీడీఆర్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే 40 ఫీట్లు ఉన్న రోడ్డును భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అందరిని ఒప్పించి 60 ఫీట్లకు పెంచామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా యావర్ రోడ్డుపై ట్రాఫిక్ తగ్గిం దని అన్నారు. ఇక మరోవైపు మాస్టర్ ప్లాన్ కత్తి రైతుల మెడపై వేలాడుతూనే ఉందని అన్నారు. మాస్టర్ ప్లాన్ ఉపసంహరణ కేవలం తాత్కాలిక ఉపశమనమే అని మళ్లీ దానిని పునః సమీక్షిస్తామని జీఓలో పేర్కొన్నట్లుగా గుర్తు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో జగిత్యాల అభివృద్ధికి చేయాల్సినంత చేశామని, మరింత అభివద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ జీవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండశంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, సీనియర్ నాయ కులు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి, జగిత్యాల రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, శాకీర్, మహిపాల్, అతాహుల్లా, శివ పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ

నవతెలంగాణ - ఎండపల్లి

విద్యార్థుల బలిదానాల చూడ లేక తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అన్నారు. మండలంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు ఒక సభలో కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా ఇచ్చిన మాటకు కట్టుబడి, సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రలో



మాట్లాడుతున్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

చెప్పిన ప్రతి హామీని 2014 వరకు అమలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ధర్మపురికి రూ.500 కోట్లు ఇస్తామని, ప్రాజెక్టుల ద్వారా 2లక్షల ఎకరాలకు సాగు నీరు ఇస్తామని సీఎం ప్రకటించారని, ఆ హామీలు ఎక్కడికి పోయాయో స్థానిక మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పాలని డిమాండ్ చేశారు. తలాపున గోదావరి నది ఉన్న ధర్మపురి పట్టణ ప్రజలకు తాగునీరందించడం లేదన్నారు. నియోజక వర్గంలో ప్రభుత్వ మిగులు భూములు పేదవారికి పంపిణీ చేయకపోవడంతో కబ్జాలకు గురవుతున్నాయన్నారు. వెల్గటూర్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజుల విజయ్, గాజుల లక్ష్మణ్,సోంశెట్టి రమేష్,రాజరాంపల్లి గ్రామశాఖ ఉపాధ్యక్షులు మాచెర్ల సంజీవ్,గెల్లు శ్రీనివాస్, వెంకటస్వామి గాజుల శ్రీనివాస్, వడకపురం రవి, పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలి

- జిల్లా గవర్నర్ హనుమన్ల రాజారెడ్డి

నవతెలంగాణ-మల్లాపూర్

గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తృతంగా సేవలు అందించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ హనుమన్ల రాజారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్‌లో మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థికంగా దెబ్బతిన్న 30 మంది నిరుపేద కుటుంబాలకు 25కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను, దుప్పట్లను మల్లాపూర్ లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ప్రతినెల ప్రజలకు వినూత్నమైన సేవా కార్యక్రమాలను అందించాలని సూచించారు. ఇక్కడ లయన్స్ క్లబ్ సీనియర్లు కోదండ రాములు, రమణారెడ్డి, మోర బద్రేశం, వడ్డేపల్లి శ్రీనివాసన్, లయన్స్ క్లబ్ రీజినల్ సెక్రటరీ రుద్రా రాంప్రసాద్, మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, సెక్రటరీ తోట రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు క్యాతం సురేష్ రెడ్డి, మోర సతీష్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మార్గం రాజేశ్వర్, పుప్పల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



సరుకులను అందిస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్

ముద్దలు ముద్దలుగా యూరియా బస్తాలు

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మేడిపల్లికి వచ్చిన సుమారు 450 బస్తాల యూరియా ముద్దలు ముద్దులుగా రావడంతో సింగిల్ విండో చైర్మన్, కేడీసీసీ డైరెక్టర్ మిట పల్లి రమేష్‌రెడ్డి సంబంధిత అధికారులను నిలదీశారు. ముద్దలుగా వచ్చిన యూరియా బస్తాలను గోదాంలో నిల్వ ఉంచారని తెలిపారు. యూరియా సంచులు సంబంధిత సొసైటీలకు నిర్నిత కాలంలో ఆలస్యంగా రావడం, ముద్దులుగా రావడం రైతులకు ఇబ్బందిగా మారిందని అధికారులను నిలదీశారు. సంబంధిత అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ లేకపోవడంతో రైతులకు ఇబ్బంది ఎదురవుతుందని, నాణ్యమైన యూరియాను అందించాలని కోరారు.



లారీలో వచ్చిన యూరియా

హత్య కేసులో ఏడుగురి అరెస్ట్

- కారు, రెండు బైక్‌లు, 7 మొబైల్స్ స్వాధీనం
- మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలో సంచలనం రేపిన దళిత యువకుడు కన్నం సతీష్ హత్యకేసులో నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. ఆగస్టు 20 రాత్రి 11 గంటల సమయంలో హతుడు సతీష్, తన మిత్రుడు తంగళ్లపల్లి నిఖిల్‌తో కలిసి స్థానిక బార్ వద్దకు మద్యం తాగడానికి వెళ్లాడు. అప్పటికే అక్కడ మద్యం తాగుతూ ఉన్న హంతకులలో ఒకరితో, మృతుడు సతీష్‌కి, మధ్య పాతకక్షలు ఉన్నాయి. సతీష్ 2015లో రాజేష్‌ను కొట్టగా అప్పుడు పోలీసు స్టేషన్‌లో సతీష్‌పై కేసు నమోదైంది. ఇద్దరి మధ్య 2020లో రాజీ కుదిరింది. దీన్ని దృష్టిలో ఉంచుకొన్న హంతకుల్లో ఒకరైనా జక్కం రాజేష్ సుమారు 11.50 గంటల సమయంలో సతీష్‌ను మాట్లాడుదామని బారు పక్కన ఉన్న సందులోకి తీసుకెళ్లగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో రాజేష్ సతీష్‌ను కర్రతో కొట్టాడు. ఈక్రమంలో మృతుడు సతీష్ కూడా రాజేష్‌ను కొట్టడగా అక్కడే ఉన్న రాజేష్ మిత్రులు పాతర్ల నవీన్,నారవేణి రమేష్‌లు సతీష్‌పై దాడి చేశారు. రాజేష్, నవీన్ కట్టెలతో కొట్టగా, రమేష్ ఇటుకతో కొట్టడంతో సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి కన్నం రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేటలో నిందితులు ఉన్నారన్న సమాచారంతో వెళ్లి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఏ1గా జక్కని రాజేష్, ఏ2 పాతర్ల నవీన్, ఏ3 నారవేణి రమేష్, ఏ4 తాటికొండ రామకృష్ణ, ఏ5 గుండు గోపాల్, ఏ6 చింతకింది హరీష్, ఏ7 మిట్టపల్లి రాంమోహన్‌లపై కేసుల నమోదు చేసినట్టు చెప్పారు. నిందితులను రీమాండ్‌కి పంపినట్టు తెపిపారు.



మాట్లాడుతున్న మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి

ముందస్తు రక్షాబంధన్

నవతెలంగాణ- మల్యాల

మల్యాల మండల కేంద్రంలో గల అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు రక్షాబంధన్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనిగారపు తిరుపతి పాల్గొని మాట్లాడారు. అన్న చెల్లెల అనురాగానికి, ఆప్యాయత కు అద్దం పట్టేది రక్షా బంధన్ పండుగ అన్నారు. పిల్లల ఒకరికొకరు రాఖీలుకట్టుకున్నారు. టీచర్ సంతోషి పాల్గొన్నారు.



రాఖీ కడుతున్న చిన్నారులు

మల్లాపూర్:మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రాఖీలను కట్టుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు షహబాజ్ హుస్సేన్, శృతి సునీత, గణేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్:రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.రక్షాబంధన్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీ కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. .ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, హెచ్ఎం లక్ష్మయ్య, ఎస్ఎంసి చైర్మన్ ప్రసాద్,వాక్యత పందిరి లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యాయులు బందెల శ్రీనివాస్ సామల్ల గంగాధర్,సిద్దే గంగరాజు, రాపర్తి నర్సయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడిపల్లి:మేడిపల్లి మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని సోదర భావాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బన్న, మల్హర్‌రావు, వెంకటేశ్వర్లు ,రాజేందర్ తిరు మల్‌రావు, రాజ్యలక్ష్మి ,లక్ష్మీనారాయణ, అనూషనవ్య ,నరేందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



పనులు ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ - ధర్మపురి

ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో రూ.9 లక్షలతో నిర్మించనున్న నేరెళ్ల, గోవిందు పల్లె, మున్నూరు కాపు ఇంటిగ్రేటెడ్ సమీకృత కమ్యూనిటీ హాల్‌కు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపన బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బుద్దేశి పల్లె గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవనానికి మంత్రి భూమి పూజ చేశారు. అలాగే ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వెల్గటూరు మండలం ముత్తునూరు గ్రామానికి చెందిన 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంత్రి కొప్పుల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలోని స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ రాఖీ వేడుకల్లో మంత్రికి మహిళలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మహిళలకు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి గోదావరినదిలో రూ.6 లక్షల లక్ష్యంతో 60 చేప పిల్లలను గోదావరి నదిలో వొదిలారు. ధర్మపురి మండలంలోని 71 పనులకు గాను రెండు కోట్ల 73 లక్షల విలువ గల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. బుగ్గారం మండలంలోని 23 అభివృద్ధి పనులకు కోటీ 39 లక్షల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. వెలగటూర్ మండలంలోని వివిధ గ్రామాలలో 66 అభివృద్ధి పనులకు రూ.3కోట్ల 70 లక్షల మంజూరు పత్రాలు అందించారు. ఈనెల 16న సార్జాలో ఏషియన్ పవర్ లిఫ్టింగ్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించిన ధర్మపురి పట్టణానికి చెందిన క్రీడాకారిణి స్వాత్వికకు క్యాంపు కార్యాలయంలో మంత్రి సన్మానించి, లక్ష రూపాయల నగదును అందజేశారు. గోదావరి నది చేరుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శాఖ వారు ఏర్పాటు చేసిన శ్రావణ మాస గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొని మంత్రి గోదావరి మాతకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, మున్సిపల్ చైర్మన్ సంగీ సత్యమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్, దేవస్థానం రెన్యూవేషన్ కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, దేవస్థానం ధర్మకర్తలు, వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మదన్‌మోహన్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

5 ఏండ్లు ప్రజాసేవలో నిమగ్నమై గ్రామభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచ్‌లకు పెన్షన్ ఇవ్వాలని జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ చిలకమర్రి మదన్‌మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలని జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ఎదుట జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టగా మదన్ మోహన్ సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచులకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని, నెలకు రూ.10వేల పెన్షన్, హెల్త్ కార్డులు, భూమి లేని మాజీ సర్పంచ్‌లకు రెండెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ఉలు మృతి చెందితే ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎన్నం కిషన్‌రెడ్డి, రెబ్బాస్ మల్లయ్య, సిపెల్లి లచ్చయ్య, కటకం గంగధర్, పెంచి పెద్ద మల్లయ్య, మామిడాల గంగధర్, ఉరుమడ్ల నర్సయ్య, విభూది చిన్నయ్య, గాదె శంకరయ్య, ఎండి సలీమ్, బీజేపీ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్టపన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలఅర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బధవారం నిర్వహించారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్‌రావు, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఆలయ చైర్మెన్ వెంకట్‌రావు, ప్రధాన కార్యదర్శి జలగం సాగర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ - మెట్‌పల్లి

తెలంగాణ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలిన బీఎస్పీ నాయకులు బుధవారం మెట్‌పల్లి ఆర్డీవో కార్యాల యం ఎదుట ధర్నాకు దిగారు. బీసీ వర్గానికి చెందిన నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్‌పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి కక్షగట్టి అక్రమంగా కేసులతో పీడీ యాక్ట్ పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మంత్రిని బర్తరఫ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో రాష్ట్రంలోని బీసీ వర్గాలను భయ భ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గోరు మంత్రుల ప్రభాకర్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు బొనగిరి అమర్, మం డల అధ్యక్షుడు గొర్రె భీమన్న, మైనార్టీ అధ్యక్షుడు పాషా, నాయకులు గోరు మంతుల సురేందర్, కురుమ దేవన్న, రఘు చిన్నయ్య, హన్మక్క నరసయ్య, అశోక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కోరుట్ల

పట్టణంలోని మెట్‌పల్లి రోడ్డులో ఉన్న వెటర్నరీ కాలేజీ దగ్గర ఐఎంఏ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వైద్యులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ రేగొండ రాజేష్, ప్రధాన కార్యదర్శి జగదీష్, సీనియర్ డాక్టర్ అనూప్ రావు, కల్వకుంట్ల సంజయ్, డాక్టర్లు దిలీప్‌రావు, రంగనాథ్, రమేష్, మనోజ్, సాజిద్, రాజేందర్, ప్రభాకర్, రాజేష్, కిరణ్, జేఎన్ వెంకట్, అనురాధ, జ్యోష్ణ, స్వీటీ అనూప్, కోరుట్ల మెట్ పెల్లి డాక్టర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కార్యదర్శిగా గణేష్

నవతెలంగాణ -కొడిమ్యాల

కొడిమ్యాల మండలంలోని సూరంపేటకు చెందిన అల్లేశ్వరి గణేష్‌ను బీఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గ యూత్ కార్యదర్శిగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియమించారు. ఎమ్మెల్యే ఆయన నివాసంలో గణేశ్‌కు నియామక పత్రం అందజేశారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మల్యాల

కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సతీశ్‌రెడ్డి అధ్వర్యంలో మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనగరపు తిరుపతి, మర్రి లక్ష్మన్, కట్కం వినయ్, శ్రీకాంత్,రాజు రెడ్డి తిరుపతిరెడ్డి, అరుణ్ శేకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఓటమి భయంతో మాట్లాడుతున్నారు..

నవతెలంగాణ- మల్యాల

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఓటమి భయంతో మాట్లాడు తున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల సతీష్‌రెడ్డి అన్నారు. మల్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముత్యంపేటలో జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వస్తాయి అని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సుంకెరవిశంకర్‌కు టికెట్ ఇవ్వడం అంటేనే అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్టే అని చర్చించు కుంటున్నా రన్నారు. అధికార పార్టీ నాయకులు అవినీతిని అరికడితే ప్రజలకు మెరుగైన పథకాలు అమలు చేయొచ్చని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుం బానికి ఒక్కరికీ మాత్రమే రూ.4వేలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో అందరికీ ఇచ్చేలా రూపకల్పన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట మాజీ సర్పంచి బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం వినయ్, శ్రీకోటి శ్రీకాంత్, ఇమామ్ మోహన్, అంజయ్య, కంటే అరును పృథ్వీ సంజీవ్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని 6,7వ వార్డులో రూ.12లక్షల 50వేల నిధులతో సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, బుధవారం ప్రారంభించారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్టు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మోకిద్, సింగిల్ విండో చైర్మన్ యద వనేని రాజలింగం, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఎంబారి వెంకటేష్,వార్డ్ సభ్యులు బొగ అనిత నర్సయ్య,సిరిపురం వనిత,పోతు ప్రవళిక శ్రీనివాస్, ముజాజ్,ఎస్ఎంసీ చైర్మన్ రాజేందర్,నాయకులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మల్లాపూర్

మండల కేంద్రంలో మల్లాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎగ్యారాపు కొండలాద్రి గుండెపోటుతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నాయకులు తదితరులు ఉన్నారు.



విద్య, వైద్యం రంగాలు రోడ్డు మీదకి ఎందుకు వచ్చాయి?

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్





నవతెలంగాణ - కరీంనగర్ : బంగారు తెలంగాణలో అందరి కంటే మెరుగ్గా ఉంది, ఇదే తరహాలో దేశమంతా ఉద్ధరిస్తామని బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యారంగం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు దీక్షలు, స్కూల్ స్వీపర్స్ రిలే దీక్షలు, వైద్య రంగంలోని అర్బన్ హెల్త్ సెంటర్ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు ఎందుకు రోడ్డు మీద ఉన్నారు, దానికి పరిష్కార సమాధానం ఇవ్వాలనే స్పృహ ఉన్నదా లేదా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ధర్నాలు అవసరం లేదు, దరఖాస్తు పెట్టుకుంటే చాలు పరిష్కారం చేస్తామన్న తెలంగాణ ప్రభుత్వం గిన్ని ఆందోళనా కార్యక్రమాలు జరిగిన ఎందుకు స్పందించటం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండదు, అందరిని రెగ్యులర్ చేస్తానని ఓట్లు దండుకొని విస్రీగటం మీకు మంచిది కాదని గుర్తు చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను మహారాష్ట్ర, హర్యానాలో పర్మినెంట్ చేశారని, ఏపీలో ప్రమాద బీమా సౌకర్యం ఉందని, మరీ ఇక్కడ ఎందుకు చేయటం లేదన్నారు. తెలంగాణ ఏర్పాటుక ముందు 1994 స్కూల్ స్వీపర్స్ రెగ్యులర్ అయ్యారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత రూ.5200తో వెట్టి చాకిరి చేయించుకున్నారని తెలిపారు. వైద్యశాఖలో మంత్రి హరీశ్‌రావు అనాలోచిత నిర్ణయంతో 02/2023 నోటిఫికేషన్ విడుదల వల్ల 5000పైచిలుకు ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని, చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న ఏఎన్ఎంలను షోకాజ్ నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కరోనా కాలంలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ పాత్ర అమోఘమని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గుర్తించింది కానీ మన బంగారు తెలంగాణ పాలకులు గుర్తించటం లేదని, అందుకని ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూల దృక్పథంతో కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవారెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యదర్శి జి.అశోక్, ఎస్ఎస్ఏ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, అర్బన్ హెల్త్ సెంటర్ కాంట్రాక్ట్ ఏఎన్ఎం జిల్లా అధ్యక్షులు రమాదేవి, నాయకులు సంపూర్ణ, స్కూల్ స్వీపర్స్, యూనియన్ నాయకులు మొండయ్య, శంకర్, రమేష్, పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో 30మంది వార్డు అధికారుల నియామకం

నవతెలంగాణ - హుజురాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రంలో ప్రథమంగా హుజు రాబాద్ మున్సిపాలిటీలో ఉన్న 30 వార్డులకు 30 మంది వార్డు అధికారులను నియమించినట్లు మున్సి పల్ చైర్‌పర్సన్ గందె రాధిక తెలిపారు, బుధవారం హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసి తరువాత రాష్ట్రం లలోని పురపాలక సంఘాల్లో ప్రథమంగా హుజురా బాద్ పురపాలక సంఘంలో 30 వార్డులలో పురపాల క సంఘమునకు నూతముగా కేటాయించిన 25 మంది వీఆర్వో, వీఆర్ఏలతో పాటుగా కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు బిల్ కలెక్టర్లతో కలిపి మొత్తం 30మందిని డ్రా ప్రక్రియ ద్వారాం ార్డులకు వార్డు అధికారులుగా నియమిస్తూ కౌన్సిల్ ఆమోదం మేరకు నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. సమావేశంలో 18 అంశాలను సభలో ప్రవేశపెట్టగా సభ్యులు వాటిన ఆమోదించారని తెలిపారు. 19వ వార్డులో డ్రైనేజీ నిర్మాణానికి రూ.5లక్షలు, 29వ వార్డులో పైపుల కొనుగోలుకు రెండున్నర లక్షల రూపాయలు, 29వ వార్డులో డ్రైనేజీ నిర్మాణానికి 5లక్షలు, పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మా ణానికి 9లక్షలు, రాబోయే వినాయక చవిత ఉత్సవా లు, నిమజ్జనం ఏర్పాట్లకు 8.50 లక్షల రూపాయలు, పారిశుధ్య నిర్వహణకు పరికరాలు కొనుగోలుకు, 67,500, వార్డు అధికారులకు కుర్చీలు, టేబుళ్లు కొనుగోలుకు 2.50 లక్షల రూపాయలు కేటాయించి నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ ఎస్.సమ్మయ్య, కౌన్సిల ర్లు, కార్యాలయ మేనేజర్ కె.రాంమోహన్ రాయ్, టిపిఓ జ్యోత్స్న, ఇన్‌చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ జి.సాంబరాజ, టిఎస్ఎస్ అశ్విని గాంధీ, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ మోకిల కిషన్‌రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
కరీంనగర్ - రాజన్న సిరిసిల్ల
గురువారం 31 ఆగస్టు 2023

ఎమ్మెల్యే రసమయికి సన్మానం



నవతెలంగాణ - తిమ్మాపూర్ : సాంస్కృతిక సారథి కళాకారులకు 30శాతం పీఆర్సిని అమలు చేసిన సందర్భంగా బుధవారం మండలంలోని క్యాంపు కార్యాలయంలో కరీంనగర్, ఆదిలాబాద్, సిద్దిపేట, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన సారథి కళాకారులు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.. ముందస్తుగా రాఖీ పండుగను పురిస్కరించుకొని గాయని తేలు విజయ రసమయికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన కళాకారులకు స్వరాష్ట్రంలో రసమయి సారథ్యంలో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమ పథకాలపైన ఆటపాటలతోని ప్రతిపల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్న సారథి కళాకారుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని పిఆర్సి అమలు చేసి కళాకారుల జీవితాల్లో వెలుగు నింపినందుకు 583 మంది కళాకారులం జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ- కోరుట్ల : ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన కోరుట్ల మున్సిపల్ పరిధిలో బధవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఏకీన్‌పూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల రజిత (35) భర్త శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లాడు. మహిళ ఇంటి వద్దే ఉంటూ కూలీ పని చేసుకుంటుంది. ఏడాది నుంచి నూతన ఇంటి నిర్మాణం జరుగుతుండగా ఇంటి పక్క వారితో గొడవ జరిగింది. వారు బెదిరింపులకు తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ రాసి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా మృతురాలికి 11 ఏళ్ల ఒక కుమారుడు ఉన్నాడు. పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. డెడ్ బాడీని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

వీణాదారిలో ముందస్తు రక్షాబంధన్ వేడుక



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి మండల కేంద్రంలోని వీణాదారి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్‌కు, విద్యార్థులకు విద్యార్థినులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మల్లేశం, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సీమత బస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య లక్ష్మీమాల, తేజ, హరీష్ పాల్గొన్నారు.

గంగాధరలో..





నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు, తోటి విద్యార్థినులు రాఖీలు కట్టి ముందస్తు రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం ఆవరణలో విద్యార్థిని, విద్యార్థులు రంగు రంగుల దుస్తులను ధరించి రాఖీ ఆకృతిలో కూర్చుని ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మధురానగర్‌లోని సాయి విన్నర్స్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.

పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ - చొప్పదండి : ప్రతి పౌరుడు సమాజంలో స్వేచ్ఛగా జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందని చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. మండలంలోని కాట్నపల్లి గ్రామంలో బుధవారం ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన రెవెన్యూ అధికారులు నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆర్ఐ త్రిపాల్‌సింగ్, ఏఎస్ఐ రాజయ్య, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, కార్యదర్శి స్వరూప, కట్టెకోల లక్ష్మణ్, గన్ను శ్రీనివాసరెడ్డి, యుగేందర్, రాములు, సత్యనారాయణ, రవికుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలో వీరగొని శ్రవణ్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని గురువారం బీఆర్ఎస్ యువ నాయకుడు వొడితల ప్రణవ్ పరామర్శించి పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనవెంట యూత్ నాయకులు రాకేష్ కుమార్, టేకుల శ్రవణ్, మధుకర్‌రెడ్డి, బండ నవీన్, దేవేందర్‌రెడ్డి, వెంకటేష్, అవినాష్, భారత్, మణిదీప్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ముందు తల్లిదండ్రుల ఆందోళన

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపు లోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ఎదుట బుధవారం విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. గురువారం రాఖీ పండుగను పురస్కరించుకొని తమ పిల్లలను ఇంటికి తీసుకోవడానికి పాఠశాలకు రాగా పిల్లల్ని ఇంటికి పంపడానికి పాఠశాల ప్రిన్సిపాల్ మీనాక్షి ససేమిరా అన్నారు. పిల్లల చదువులు పాడైతాయని మీరే వచ్చి పాఠశాల ఆవరణలో రాఖీలు కట్టుకోవాలన్నారు. కానీ పిల్లల తల్లిదండ్రులు ఇది ముఖ్యమైన పండుగ కాబట్టి తమ పిల్లల్ని తీసుకొని వెళ్తామని ఆందోళన నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తమ పిల్లల్ని పండుగకు ఇంటికి పంపాలని డిమాండ్ చేశారు.

బీజేపీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలంలోని అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వాలని బీజేపీ దళితమోర్చా జిల్లా శాఖ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో నాయకులను ఉదయం 6 గంటలకే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు పంపారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్ కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి కనకం అనిల్, ఉపాధక్షుడు పార్నంది సంపత్ ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



నవతెలంగాణ - శంకరపట్నం

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన వికలాంగుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వికలాంగులకు పెరిగిన పింఛన్ ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి బషీరుద్దీన్, ఎంపీపీ ఉమ్మంతల సరోజన, తహసీల్దార్ అనుపమ, జెడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

గుండ్లపల్లిలో కొత్త జైపాల్‌రెడ్డికి ఘన స్వాగతం



నవతెలంగాణ - గన్నేరువరం : ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటిసారి కరీంనగర్‌కు వస్తున్న కొత్త జైపాల్‌రెడ్డికి మండలంలోని గుండ్లపల్లి స్టేజి వద్ద సర్పంచ్ బేతెల్లి సమతరాజేందర్‌రెడ్డి, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలువ కొమురయ్య, శంకరయ్య, రమణారెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సెయింట్ జార్జ్(సీబీఎస్ఈ)లో రాఖీ వేడుకలు



నవతెలంగాణ - కొత్తపల్లి

కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ)లో బుధవారం రాఖీ వేడుకలు నిర్వహించారు. రాఖీ విశిష్టతను గురించి నాటక ప్రదర్శనతో, అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల ప్రేమ నృత్యప్రదర్శన, పాట ద్వారా వినిపించి రాఖీలు కట్టుకున్నారు. రాఖీలను తయారు చేసే పోటీలు నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఏ.భార్గవ్, వి.నిరంజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించండి

ప్రజామిత్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్



నవతెలంగాణ - కరీంనగర్

జర్నలిస్టులకు, న్యాయవాదులకు కరీంనగర్‌లో ఇండ్లస్థలాలు కేటాయించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొమ్మకల్ గ్రామంలో న్యాయవాదులకు సర్వే నెంబర్ 95,96లో 1981 సంవత్సరంలో పది ఎకరాల స్థలానికి ప్రభుత్వం చెప్పిన రేటు చెల్లించినట్లు చెప్పారు. చెరువు శిఖమని చెప్పి అది అక్కడే ఆగిపోయింది అన్నారు. 2022 ఆగస్టులో కరీంనగర్ కలెక్టరేట్‌లో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మెన్ వినోద్ కుమార్ అప్పటి కలెక్టర్ కర్ణన్‌ల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో న్యాయవాదులకు 5ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదని, వెంటనే కేటాయించాలన్నారు. 2005 సంవత్సరంలో 77 మంది జర్నలిస్టులకు మాత్రమే ఇండ్ల స్థలాలు కేటాయించారన్నారు. అయితే ప్రస్తుతం 2023 జూన్‌లో సీనియారిటీ ఆధారంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న మంత్రి ఎందుకివ్వలేదని? ఆయన ప్రశ్నించారు. వెంటనే న్యాయవాదులకు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. కరీంనగర్‌లో వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పేరుతో దుబారా జరుగుతుందన్నారు. కరీంనగర్‌లో ఐటీ టవర్ కట్టారు కానీ అందులో ఉద్యోగాలు లేవన్నారు. కరీంనగర్‌లో అవినీతి అక్రమాలు జరుగుతున్న ప్రతిపక్ష పార్టీలు ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో చంద్రయ్య, రామ్‌రెడ్డి, రామ్మూర్తి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఏఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఏఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ :

హైదరాబాద్‌లో విద్యాశాఖ బోర్డు వద్ద వినతిపత్రం అందజేయడానికి వెళ్తున్న బీఈడీ విద్యార్థులపై దాడి చేయడాన్ని ఏఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కరీంనగర్‌లోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీని మరిచి ఖాళీగా ఉన్న 25వేల పోస్టులు ఉంటే 5000 పోస్టులను మాత్రమే భర్తీ చేసి, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. వినతిపత్రానికి ఇవ్వడానికి వెళ్తున్న విద్యార్థులపై దాడి చేయడం సిగ్గుచేటని తెలిపారు. బేషరతుగా దాడి జరిగినా విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మొత్తం టీచర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కి విద్యార్థులు, యువత చేతిలో పతనం తప్పదని హెచ్చరించారు. నాయకులు రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనల్లో పాల్గొనండి

కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారిగా ఆందోళన పిలుపులో భాగంగా బుధవారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అటెండెన్స్ పాయింట్స్ వద్ద కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆ లోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లు తెలంగాణలో 21వేల వేతనం ఇవ్వాలన్నారు. రెండో పీఆర్సీలో ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్ ఇవ్వనున్న నేపథ్యంలో మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు ఐఆర్ ఇవ్వాలని, కార్మికులకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ 25లక్షలు అమలు చేయాలన్నారు. కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇండ్ల స్థలాలు లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవ్వంపల్లి రవి, కాంపెల్లి పోచయ్య, జంగం రవీందర్, దేవునూరి శ్యాంసుందర్, పద్మ, సుశీల, భూలక్ష్మి, రాజేశ్వరి, బడికెల కృష్ణమూర్తి, మానుపాటి మల్లేశం, కూర రాజు, శంకర్, చెందేటి ఉపేందర్, అంగడి రాజు, కార్మికులు పాల్గొన్నారు.

రిమాండ్‌కు తరలింపు




నవతెలంగాణ - తిమ్మాపూర్

దాడి ఘటనలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని న్యాలం తిరుపతి బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామానికి చెందిన తన బామ్మరిది చెక్కిల ప్రదీప్‌కు రూ.2లక్షలా 50వేల అప్పు ఇచ్చాడు. ఆ డబ్బుల విషయంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 24న రాత్రి ఆర్ఆర్ వైన్స్ వద్ద మద్యం తాగుతున్నాడని తెలుసుకొని చంపాలనే ఉద్దేశంతో మద్యం సీసా పగలగొట్టి తిరుపతిని పొడిచాడని తల్లి న్యాలం చంద్రవ్వ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితుడు ప్రదీప్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

అన్ని గ్రామాల్లో యూత్ కమిటీలు వేయాలి

బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జి బంధారపు అజయ్‌కుమార్



నవతెలంగాణ - గంగాధర : చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో యువజన విభాగం కమిటీలను త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జి బంధారపు అజయ్ కుమార్ అన్నారు. గంగాధర మండల యువజన విభాగం అధ్యక్షుడు సుంకె అనిల్ అధ్యక్షతన బూరుపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం యూత్ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటా తిరిగిప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుంకె అనిల్, మారం యువరాజ్, ఆరెపల్లి ప్రశాంత్, లక్ష్మారెడ్డి, పంజాల శ్రీనివాస్, బోయినిపల్లి కట్ట గోవర్ధన్, గడ్డం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్ : రెండు దశాబ్దాలుగా పాలక ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి, తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఆచరణలో పూర్తిగా విఫలమైనారని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరిని ఆంధ్రప్రదేశ్‌లో రెగ్యులర్ చేశారని, సహజమైన మరణం సంభవిస్తే రెండు లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. పార్ట్ టైం ఇన్స్‌స్ట్రక్టర్లకు కేవలం సంవత్సరానికి పది నెలల వేతనం మాత్రమే ఇస్తున్నారని, 12 నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఒకేషనల్ టీచర్లుగా గుర్తించాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన ఉద్యోగులకు 5 లక్షలు ప్రమాదవశాత్తు, మరణిస్తే 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్, ట్రావెలింగ్ అలవెన్స్, ప్రభుత్వ స్కీములు అన్ని కూడా వర్తింప చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో చేసే ఆందోళన పోరాటాలకు సీపీఐ(ఎం) ప్రత్యక్షంగా, పరోక్షంగా అండగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు డి.నరేష్ పటేల్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, చంద్రకళ, రాజమౌళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

30శాతం పీఆర్‌సీ అమలుపై కృతజ్ఞతలు

నవతెలంగాణ - జమ్మికుంట : తెలంగాణ సాంస్కృతిక సారథులకు 30శాతం పీఆర్సీ అమలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర కళాకారుల పక్షాన కళాకారులు రామంచ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం కోసం కాలికి గజ్జ కట్టి, గోసి గొంగడేసి తెలంగాణ వ్యాప్తంగా ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహించి ఆటపాటలతో కొట్లాడిన కళాకారులకు స్వరాష్ట్రంలో మొదటి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పైన ఆటపాటలతోని ప్రతిపల్లె తిరుగుతూ పథకాలపై అవగాహన కల్పిస్తున్న 583 మంది సారథి కళాకారుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని 33శాతం పిఆర్సి అమలు చేసి కళాకారుల జీవితాల్లో వెలుగు నింపినందుకు సీఎం కేసీఆర్‌కు, అదేవిధంగా పిఆర్సి అమలు చేయడం కోసం అశేషమైన కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ రసమయి బాలకిషన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు తాళ్ల సునీల్, జూపాక శివ, మరముల ఆనందం, యోచన, ఎండి రహీం, దుగ్గల శ్రీధర్, గొల్లపల్లి శ్రీకాంత్, ముషం యోగానంద్, జీడి సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు మృతిచెందారు. వారి కుటుంబాలకు సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. 5ఏండ్లలో గ్రామంలో ఏ కారణంతో ఎవరు మరణించిన ఆ మృతుల కుటుంబ సభ్యులకు కొత్త జైపాల్ రెడ్డి మిత్ర మండలి పక్షాన ఆ గ్రామ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ మానవతాధృక్పతాన్ని చాటుకుంటున్నారు. గ్రామానికి చెందిన దేవుసాని బాలయ్య, పాకోజి లక్ష్మి ఇటీవల మరణించగా బుధవారం పరామర్శించి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ వెంట గ్రామ నాయకులు పూదరి రవి, బొల్లి గణేష్, గుణ శేఖర్, అలిశెట్టి బాబు, పాకోజి మల్లేశం, బచ్చయ్యచారి పాల్గొన్నారు.

పోడు సమస్యలు శాశ్వతంగా పరిష్కరించండి



నవతెలంగాణ- కోనరావుపేట : పోడు భూముల శాశ్వత పరిష్కారాన్ని పరిశీలించాలని బుధవారం మండలంలోని జై సేవలాల్ రెడ్డి తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ అటవీ శాఖ అధికారులతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు అధ్యక్షులు లకవత్ తిరుపతి, లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్‌నాయక్, ఉపా సర్పంచ్ తిరుపతి, మంగ్య నాయక్, రాజు నాయక్, దేవందర్, నారాయణ పాల్గొన్నారు.

కరెంట్‌షాక్‌తో రైతు మృతి


నవతెలంగాణ - సైదాపూర్ : అడవి జంతువుల కోసం వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్‌తో ఓ రైతు మృతిచెందాడు. మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. బొమ్మకల్ గ్రామానికి చెందిన రైతు ఎలబోయిన బుచ్చిమల్లు (58) గ్రామశివారులో భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఎప్పటిలాగానే బుధవారం ఉదయ పొలం దగ్గరకు వెళ్లాడు. అటవీ జంతువులను వేటాడేందుకు రైతు కౌలుకు తీసుకున్నపొలం పక్కన ఉన్న మక్కచేను చుట్టు వేటగాళ్లు బైండింగి వైరును చుట్టి దానికి విద్యుత్ షాక్ వచ్చేటట్లు ఏర్పాట్లు చేశారు. బుచ్చిమల్లు పంటపొలం చుట్టూ తిరుగుతుండ గా మక్కచేను చుట్టూ ఏర్పాటుచేసిన బైండింగ్ వైరు ప్రమాదవశాత్తు ఆయనకు తగిలి కరెంటు షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్, స్థానిక ఎస్ఐ ఆరోగ్యం సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య ఎలబోయిన భాగ్య ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. కాగా మండలంలో వన్యప్రాణుల వేటను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. బొమ్మకల్‌తోపాటు పలు గ్రామాల్లో వన్యప్రాణుల వేట జరుగుతుందని, సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని కోరుతున్నారు.

ఆశీర్వదించండి.. : చలిమెడ లక్ష్మీనరసింహారావు



నవతెలంగాణ- కొనరావుపేట : వేములవాడ నియోజకవర్గాన్ని మరింతా అభివృద్ధి చేసుకునేందుకు ఆశీర్వదించి, తనన ఒక్కసారి శాసన సభకు పంపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. బుధవారం కోనరావు పేట మండలం సొంత గ్రామమైనా మల్కపేటలో స్వాగత కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ ప్రాంత బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నా ఒక్కసారి అవకాశం ఇస్తే జీవితా కాలంగా రుణపడి ఉంటానన్నారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశారని, మరింత అభివృద్ధి చేసుకునేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకవెళ్లే బాధ్యత అందరిపై ఉందన్నారు. త్వరలో ప్రారంభించుకునే మల్కపేట రిజర్వాయర్‌తో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా నిలుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకొని మూడో సారి సీఎంగా కేసీఆర్ పీఠాన్ని ఎక్కించేలా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలోనే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోటీ పడేలా చేస్తానన్నారు. అనంతరం స్థానికులు లక్ష్మీనరసింహారావును శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ముందస్తుగా రాఖీని లక్ష్మీనరసింహారావు కట్టారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పాల డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మల్యాల దేవయ్య, సర్పంచ్లు ఆరే లతా మహేందర్ వంశీరావు, .సంతోష్, గంగాధర్, రేఖా, నాయకులు జీవన్ గౌడ్, రమణారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

మండల రజక సంఘం సంబరాలు



నవతెలంగాణ- ముస్తాబాద్ : రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్క రాజు శ్రీనివాస్ కు రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకటించడంతో మండల రజక సంఘం సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రజక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఏరియర్స్‌ను సింగరేణి యాజమాన్యం వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన 23 నెలల వేజ్ బోర్డు ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడికె 11వ గనిపై యూనియన్ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు కె.సదానందం అధ్యక్షతన ఫిట్ సెక్రెటరీ గాదె సంపత్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. 23 నెలల వేజ్ బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, దీనిపై కార్మికులకు గుర్తింపు సంఘం అని చెప్పుకునే నాయకులు జవాబు చెప్పాలని అన్నారు. అనంతరం గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గని మెనేజర్ నెహ్రుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మి పతిగౌడ్, వికాస్ కుమార్ యాదవ్, శ్రీనివాస్, జగన్మోహన్, శ్రీనివాస్, నాగరాజు, అల్లావుద్దీన్, నహీం, గంగాధర్, సురేష్, భాస్కర్ రెడ్డి, పృథ్వీ, వెంకటేష్ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

వృద్ధుల సమస్యల పరిష్కారానికి చర్యలు

• కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ-పెద్దపల్లి

వృద్ధులకు ఉన్న సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లో వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం అమలుపై నిర్వహించిన సీనియర్ సిటిజెన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధులు తమ సమస్యలను తెలియజేశారు. ఆర్టీసీ బస్సులలో వృద్ధులకు రాయితీ కల్పించాలని, వృద్ధులకు కొన్ని సీట్లు కేటాయించాలన్నారు. ఆస్పత్రిలో వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ప్రత్యేక డేకేర్ సెంటర్లు, వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వృద్ధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, నియమావళి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులను పిల్లలు సరిగ్గా చూసుకోని పక్షంలో రెవెన్యూ డివిజన్ అధికారికి దరఖాస్తు అందిస్తే నిర్దేశిత సమయంలో హియరింగ్ ఏర్పాటు చేసి ఆర్డర్ పాస్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. తల్లిదండ్రుల, వయోవృద్ధుల సంక్షేమ పోషణ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 186 మంది సీనియర్ సిటిజన్లకు గుర్తింపు కార్డులు ఇచ్చామని, వచ్చే సమావేశం నాటికి ప్రతి సీనియర్ సిటిజన్‌కు గుర్తింపు కార్డు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వృద్ధుల కోసం ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం ప్రకారం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులు ఓటరు జాబితాలో తమ పేర్లు సరి చూసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాల ని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ, స్వీప్ ఆక్టివి టీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్‌ఖాన్, గోదావరిఖని సీనియర్ సిటీజన్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పిటీ స్వామి, కల్వచెర్ల సమాజ అవగాహన సేవ నిర్వాహకులు నూనె రాజేశం, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయ్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ జీవన్ రాజు, రిటైర్డ్ టీచర్ సుందరి పాల్గొన్నారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీనియర్ సిటిజెన్స్

దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్

నవతెలంగాణ-పెద్దపల్లి

పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని నిరుపేదలకు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘ జిల్లా కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపెల్లిలోని కేవీపీ ఎస్ కార్యాలయంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన నిరుపేద దళితులందరికీ దళిత బంధు ఇచ్చి ఆదుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న దళితులందరికీ పార్టీలకు అతీతంగా దళిత బంధు ఇవ్వాలి కానీ బీఆర్ఎస్‌లో ఉన్న దళితులకు మాత్రమే దళిత బంధు ఇస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో పార్టీలకు అతీతంగా దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి లేకపోతే బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా కార్యాచరణ చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చినా ఈ పథకాలు సరిగ్గా అమలు జరిగితే జిల్లాలో ఉన్న దళితులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆత్మగౌరవంతో బతకడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్, అలికిల్ల రామలక్ష్మి, కుమ్మరి సదయ్య, రీనా, కమల, విజయ, నిర్మల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

సంక్షేమంలో నెంబర్ వన్‌గా తెలంగాణ

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. జనగామ గ్రామస్తులు 100 మంది జనగామ సాయిలు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ నాయకురాలు గడ్డం పద్మ ఆధ్వర్యంలో మహిళలకు, పార్టీలో చేరిన వారికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, దాతు శ్రీనివాస్, నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చ వేణు, జేవిరాజు, పిల్లి రమేష్, దొమ్మేటి వాసు, తోకల రమేష్, కేశవ గౌడ్, దాసరి శ్రీనివాస్, వీరాలాల్, మోహిద్ సన్నీ, సట్టు శ్రీనివాస్, ఇరుగురాల శ్రావణ్, పిడుగు కుమార్ కలవేన రవీందర్ ఉన్నారు. ఎమ్మెల్యే చందర్‌కు అధిక సంఖ్యలో మహిళలు రాఖీలు కట్టారు. రామగుండం కార్పొరేషన్ 26వ డివిజన్‌లో రూ.20 లక్షల నిధులతో పద్మశాలి సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే చందర్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర్ రావు, కార్పొరేటర్లు బాదె అంజలి దేవీ, బాలరాజ్‌కుమార్, పద్మశాలి కుల సంఘం నాయకులు అడప శంకర్, మండల సత్యనారాయణ, సిరిమల్ల జయరాములు, నూతి తిరుపతి ఉన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్


బీఆర్ఎస్ చేరిన నాయకులకు కండువా కప్పుతున్న పుట్ట మధుకర్

నవతెలంగాణ-మంథని/ముత్తారం

అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముత్తారం మండలం పారుపల్లి, మంథని పట్టణం, మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల ఒకే కుటుంబ పాలన కష్టాల నుంచి విముక్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. మనం ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే కనీసం మన ఆకలి తీర్చాలనే ఆలోచన చేయలేదన్నారు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు తగారపు లింగయ్య, ఇనుముల సాగర్, ఇనుముల మహేందర్, ఇనుముల కర్నాకర్, సంగే రామకృష్ణ, సంగే పోసాలు, తగారపు వేణు ప్రసాద్, ఇనుముల స్వామి, ఇనుముల శివ, అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందిన సెగ్గెం సంతోష్, స్వర్ణపల్లి గ్రామానికి చెందిన బండారి తిరుపతి, మంథనికి చెందిన పీక మల్లయ్య, రామకృష్ణాపూర్‌కు చెందిన తూండ్ల రాజు, ఖానాపూర్‌కు చెందిన మంథని శంకర్ ఉన్నారు.

రక్షబంధన్ వేడుకలు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

పట్టణంలోని గాయత్రి విద్యా సంస్థలలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. గాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థినులు విద్యార్థులందరికీ రాఖీలు కట్టారు. గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళ ఉపాధ్యాయరాల్లు కళాశా లలోని ఉపాధ్యాయులకు, కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్‌కి సోదరా భావంతో రాఖీ కట్టి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయురాళ్లు శారద, రజిత,ఆమనీ, శ్రీవిద్య, సరస్వతి, రవళి, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పీఈటీ నవీన్ పాల్గొన్నారు.


పెద్దపల్లి టౌన్: వేడుకల్లో విద్యార్థినులు

నవతెలంగాణ-జూలపల్లి: మండలంలోని ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గోదావరిఖని: స్థానిక ఫైవింక్లయిన్ ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీలు బిజెపి నాయకులకు రాఖీలు కట్టారు. మాతంగి రేణుక, స్వరూప,ఎతిరాజ్ సురేష్ పటేల్, దాసరి కిషోర్, ఎయిర్టెల్ సునీల్, సురేందర్ పటేల్,మామిడి వీరేశం, నిఖిల్ చౌదరి, శివ సాయి ఉన్నారు.

సింగరేణి సీఎండీకి బహిరంగ లేఖ

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ప్రమాదాలలో కాంట్రాక్టు కార్మికుల మరణాలపై సింగరేణి చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్‌కు ఐఎఫ్‌టీయూ అనుబంధ ఎస్‌సీసీ డబ్ల్యూయూ బుధవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు తోకల రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో వరసగా జరుగుతున్న ప్రమాదాలలో కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు పోగొట్టుకోవడంపై తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. కార్యక్రమంలో నాగపురి పోషం, మొలుగు మల్లేష్, అర్.శ్రీను, అడేపు సుధాకర్, కోడూరి శంకర్,పోతుల నరేష్,చిలుక శంకర్, శ్రీదర్, గందం సమ్మక్క, సబిత, ఏ. రమ,అరెల్లి రమ, ఏ.శోభ , ఇ.శైలజ, హరిత,సుంకు సతీష్, అర్.లక్ష్మి, యస్.పద్మ,కోడూరి లత,కోట సుమలత, టి. మహేశ్వరి, ఇ.సులోచన తదితరులు పాల్గొన్నారు.


బహిరంగ లేఖ విడుదల చేస్తున్న నాయకులు

దళితుల పక్షాన కాంగ్రెస్ రాస్తారోకో

నవతెలంగాణ-ముత్తారం: మండలంలో అర్హులైన దళితులందరికీ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధును హుజూరాబాద్ తరహాలో మంథని నియోజకవర్గంలోని దళితుల అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎడవేన సంపత్ మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కేవలం దళిత బంధు పథకాన్ని బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు మాత్రమే వర్తింప జేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో దళితులు ఏకమై జడ్పీ చైర్మన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు.


రాస్తారోకో చేస్తున్న నాయకులు

బహుజనుల జోలికొస్తే ఊరుకోం..

- బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

బహుజనుల జోలికస్తే ఊరుకోం అని బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య అన్నారు. బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జిల్లా కార్యాలయంలో దుర్గయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో బహుజన బిడ్డ జానయ్య యాదవ్‌పై కేసులు పెట్టి బెదిరించడం దారుణమని అన్నారు. దొడ్డి కొమురన్న, బెల్లి లలితక్క, కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, చిట్యాల ఐలమ్మ, పండుగ సాయన్న, మారోజు వీరన్న, సర్వాయి పాపన్న లాంటి వీర యోధులు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నార్ల గోపాల్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతుర్య అనిల్, కోశాధికారి ఎండీ రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు రామిళ్ళ శారద, ఓదెల మండల అధ్యక్షుడు పల్లె ప్రశాంత్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న దుర్గయ్య

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దాసరి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-జూలపల్లి: మండల కేంద్రంలో ఎమ్మెల్యే దాసరి మనోహ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సొంత వాహనంలో ఆస్పత్రికి తరలించారు. మండల కేంద్రంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన గొట్టే హన్మయ్య, అతని భార్య గొట్టే కొమురమ్మలు ద్విచక్ర వాహనాన్ని కారు అతివేగంగా ఢీకొట్టడంతో భార్యాభర్తలు రోడ్డు పక్కన పడిపోయారు. అటువైపుగా వెళ్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆస్పత్రికి తరలించారు.


ఘటన స్థలంలో ఎమ్మెల్యే

పత్తి, మిరప పంటల పరిశీలన

నవతెలంగాణ-ముత్తారం: ముత్తారం గ్రామంలో గల పత్తి, మిరప పంటలను మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ బుధవారం పరిశీలించారు. పత్తి, మిరప పంటల్లో వచ్చే తెగుళ్ల గురించి ఈ సందర్భంగా రైతులకు ఆయన అవగాహన కల్పించారు. పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు, మిరప పంటలో వడలు తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు వివరించారు. ఆయన వెంట రైతులు కుమార్, దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.
ఓటు హక్కుపై అవగాహనా సదస్సు

పాస్టర్లకు వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మంథని: రాష్ట్రంలో హిందూ అర్చకులకు, ముస్లిం ఇమామ్‌లకు వేతనాలు ఇస్తున్నట్లు క్రైస్తవ పాస్టర్లకు వేతనాలు ఇవ్వాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతాల్లో చాలీచాలని క్రైస్తవ విశ్వాసుల చందాలతో జీవనం సాగిస్తున్న పాస్టర్‌లకు ప్రభుత్వం వెంటనే వేతనాలు ప్రకటించాలని ఆయన కోరారు.

ఆల్ఫోర్స్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి

నవతెలంగాణ-సుల్తానాబాద్: ముందస్తు వేడుకల్లో భాగంగా సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బుధవారం రక్షా బంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోయి ఆధ్యాత్మికత మరిచిపోతున్నారని, దీంతో నైతిక విలువలు కోల్పోయి బంధుత్వాలను దూరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్యార్థినులు నరేందర్‌రెడ్డికి రాఖీలు కట్టి వేడుకలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్ పట్టణంలో వివేకానంద పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల డైరెక్టర్ రవీందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుజాత, ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చందు పాల్గొన్నారు.


నరేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న చిన్నారి

ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-మంథని: తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో హనుమాన్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ మంథని ఆర్డీవోకు వినతిపత్రం అందజేసినట్లు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మెండ రాజయ్య, మాదరవేన ఓదెలు, మెండ లక్ష్మి, మట్ట శంకర్, కంటిపూడి రామకృష్ణ పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

మంత్రి కొప్పులకు రాఖీ కట్టిన జడ్పీటీసీ పద్మజ

నవతెలంగాణ-ధర్మారం: కరీంనగర్‌లోని మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాసంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ధర్మారం జడ్పీటీసీ పుస్కూరి పద్మజ జితేందర్‌రావు, మల్లాపూర్ గ్రామ సర్పంచ్ బద్దం సుజాత-రవీందర్ రెడ్డిలు మంత్రికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యూలరైజ్ చేయాలి

నవతెలంగాణ-గోదావరిఖని: సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని టీఎన్‌టీయూసీ పెద్దపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు సల్ల రవీందర్, టీడీపీ సీనియర్ నాయకుడు కోటగిరి పాపయ్య డిమాండ్ చేశారు. 15 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా పెద్దపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని గోదావరిఖనికి చెందిన వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, లక్ష్మి, రమాదేవి, రిజ్వాన, సరితా, సౌజన్య, పద్మ, రాధిక, సరస్వతి, మౌనిక ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ ఓదెల: ఓదెల తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నూతన ఉద్యోగులతో మాట్లాడి ధరణి మాడ్యూల్ పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, ఆర్ఐలు రాజేందర్, నర్సింగారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

ఓటు హక్కుపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ ఓదెల: మండలంలోని హరిపురం గ్రామంలో బుధవారం తహసీల్దార్ యాకన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఈవీఎంలను చూపించి ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఆర్ఐ రాజేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముత్తారం: మండలంలోని దరియాపూర్ కళాశాలలో తహసీల్దార్ బి.రాజేశ్వరీ సమక్షంలో బుధవారం సిస్టమాటిక్ ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 10 లోగా 18 సంవత్సరాలు నిండినన కళాశాల యువతీ, యువకులు ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు

నవతెలంగాణ-ముత్తారం: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర రూ.200 తగ్గించి బహుమతి ప్రకటించి నందున గాను బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాల మేరకు ముత్తారం మండలంలో బీజేపీ శ్రేణులు స్వీట్లు పంచి సంబురాలు జరుపు కున్నారు. నాయకులు పెయ్యల కుమార్, అమ్ము శ్రీనివాస్, కేక్కర్ల మహేష్‌గౌడ్, నారాయణరెడ్డి, సమ్మిరెడ్డి, మహేందర్ ఉన్నారు.


సంబురాలు జరుపుతున్న నాయకులు

ఓటు హక్కును దుర్వినియోగం చేయవద్దు

నవతెలంగాణ-ధర్మారం: మండలంలోని బొట్లవనపర్తి నంది మేడారం గ్రామాల్లో బీఎస్పీ నియోజకవర్గ కమిటీ చేపట్టిన గడపగడపకు గజరాజు కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌కుమార్ గ్రామాల్లో సమస్యలను తెలుసుకున్నారు. నియో జకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్, అనిల్ ఉన్నారు.

బొగ్గు రవాణాపై సమీక్ష

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ: ఇడి కోల్ మూవ్మెంట్ ఆల్విన్ ఆర్జీ-2 ఏరియా, ఆర్జీ-3 ఏరియా, ఎన్టీపీసీ అధికారులతో వీడియో కన్ఫరెన్స్ ద్వారా మంగళవారం బొగ్గు రవాణాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓసీపీ-3 సీహెచ్‌పీ నుంచి ఎన్టీపీసీకి రవాణా అవుతున్న రేకుల వివరాలు, క్వాలిటీ తదితర విషయాలను తెలుసుకున్నారు. ఓసీపీ-3 సీహెచ్‌పీ నుంచి రోజుకు 7 వేల టన్నుల నుంచి 12 వేల టన్నులకు బొగ్గు రవాణా పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. బొగ్గు రవాణా పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్జీ-2 జనరల్ మేనేజర్ ఎల్వీ సూర్యనారాయణ తెలిపారు. ఈ సమావేశములో సిహెచ్‌పీ ఇన్‌చార్జి సదానందం, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకటమోహన్ పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ లక్కీడ్రా

నవతెలంగాణ-సుల్తానాబాద్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఈనెల 30, 31 తేదీల్లో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు ఆర్టీసీ బంపర్ ఆఫర్ ఇచ్చిందని రాష్ట్రవ్యాప్తంగా రూ.5 లక్షల50 వేల విలువైన బహుమతులకు గాను లక్కీ డ్రా నిర్వహిస్తుందని ఆర్టీసీ 2-డిపో మేనేజర్ మల్లయ్య అన్నారు బస్సులో ప్రయాణించిన మహిళలు తమ బస్ టికెట్ లను టికెట్ వెనుకాల పేరు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్ లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్సు స్టాండ్ కంట్రోలర్ జేపీ రావు, స్టాఫ్ ఖాదర్, సంపత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మంథని: టీఎస్ ఆర్టీసీ సీఎండీ ఆదేశాల మేరకు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళ ప్రయాణికులకు డ్రా పద్ధతి ద్వారా బహుమతులను అందజేయనున్నట్లు మంథని డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు.

మంచిర్యాంకుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవ తెలంగాణ-యైటింక్లైన్ కాలనీ: సచ్ఛ సర్వేక్షన్ 2023లో మంచి ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 18వ డివిజన్ కార్పొరేటర్ బాధే అంజలీదేవి అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామగుండం మేయర్, కమిషనర్ ఆదేశాల మేరకు 18వ డివిజన్లో సిటిజన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నివాసుల నుంచి అభిప్రాయాలు స్వీకరించి ఫీడ్ బ్యాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సానిటరీ సూపర్‌వైజర్ అడుప సోమేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో దేశంలోనే నంబర్ వన్

• ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-సుల్తానాబాద్: సంక్షేమ పథకాలలో దేశంలోనే రాష్ట్రం నంబర్ వన్ అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో 30 మంది లబ్దిదారులకు ఇంటి పట్టా స్థలాల పంపిణీ, కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలు లేకుండా చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక-శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో ఛైర్మెన్ జూపల్లి సందీప్ రావు, గజవెల్లి పురుషోత్తం, వైస్ ఎంపీపీ కోట స్వప్న-రాంరెడ్డి, మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్‌రావు, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, ఆర్డీవో మదన్‌మోహన్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఫకీర్ యాదవ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఏరియర్స్‌పై యాజమాన్యం మౌనం వీడాలి

నవతెలంగాణ-గోదావరిఖని: సింగరేణి సంస్థకు 22 వేల కోట్లు లాభాలు వస్తే ఏరియర్స్‌పై యాజమాన్యం మౌనం వీడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం బకాయిలు కోలిండియాలో ఈనెల వేతనాలతో చెల్లిస్తున్న కూడా సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడంతో బుధవారం సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని సింగరేణి వ్యాప్తంగా ఆర్జీ-1 పరిధిలోని గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం వేతన ఒప్పందం బకాయిలు చెల్లింపు తేదీని లాభాల వాటా చెల్లింపు తేదీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మెండే శ్రీనివాస్, జెల్ల గజేంద్ర, ఆరెపల్లి రాజమౌళి, దాసరి సురేష్, మానాల రాజేశ్వరరావు, పి ఆర్ చారి, బూరుగుల రాములు, సాయి కష్ణ, వంగల శివరామిరెడ్డి, బాదే రవి, వంగల రాములు, శ్రీనివాసరావు ఉన్నారు.


మాట్లాడుతున్న తుమ్మల రాజారెడ్డి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-గోదావరిఖని: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం ఆయన దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చదువుకున్న వ్యక్తయినప్పటికీ ఏం మాట్లాడాలో ముందు తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొండ సురేష్, జక్కుల ప్రేమ్‌కుమార్, సాయిల రవికుమార్, మునీర్, పల్లె సమ్మయ్య, మేకల శ్రీనివాస్, సిరికొండ రమేష్, ముల్కల రవి, పల్లె ప్రశాంత్, రవితేజ, కృష్ణ, సుమంత్ ఉన్నారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

పోచమ్మతల్లి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

నవతెలంగాణ-గోదావరిఖని: పోచమ్మతల్లి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో జీవించాలని రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి-ప్రకాష్ అమ్మవారిని వేడుకున్నారు. రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లో పురాతన పోచమ్మ దేవాలయం ఆధునీకరణ కోసం బుధవారం డివిజన్ ప్రజలతో కలిసి పంబాల పూజారి తొగరి తిరుపతి బందంతో శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, పోచమ్మ తల్లి విగ్రహాన్ని కదిలించి బయటకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు బండ కనకయ్య, పొన్నం సంపత్, గుడికందుల రవి, గాదం భాస్కర్, కోడం శ్రీను, బొమ్మ ప్రభాకర్, కందనూరి రామస్వామి ఉన్నారు.

డిమాండ్ల సాధనకు సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్: సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు బుధవారం ఆందోళన చేట్టారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా పెద్దపల్లి అమరవీరుల స్థూపం వద్ద నిరాహార దీక్ష కొనసాగించారు. తమకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. దీక్షా శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కాంపెల్లి లక్ష్మణ్, మెరుగు సతీష్, సంతోష్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, కర్రు సురేష్, చొల్లేటి శ్రీనివాస్, సుదర్శనం, సురేందర్‌కుమార్ సందర్శించి సంఘీభావం తెలిపారు.

సర్వారంలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-ముత్తారం: మండలంలోని సర్వారం గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే సమావేశాలు నిర్వహిస్తే సమస్యలపై స్పష్టత వస్తుందని అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు అందిచాల్సిన పథకాలు సకాలంలో అందుతున్నాయో లేదా అని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మధునయ్య పాల్గొన్నారు.

'అమ్మ పరివార్'కు బియ్యం అందజేత

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం: సినీ నటుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక అమ్మ పరివార్ ఆశ్రమానికి 25 కిలోల బియ్యాన్ని మంగళవారం రాత్రి ఫ్యాన్స్ సభ్యులు అందజేశారు. కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పంజా అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంకు నాగార్జున ఫ్యాన్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు కాంపెల్లి సతీష్ సభ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులు సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్, నాగార్జున ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్, ఐక్యవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు గట్ల రమేష్ హాజరై కేక్ కట్ చేశారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నవ తెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక జగిత్యాల

08 పేజీలు | గురువారం 31 ఆగస్టు 2023 | www.navatelangana.com

- 60ఏండ్లలో జరగని అభివృద్ధిని ఈ పదేళ్లలో చేశాం
- వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్ కు ప్రాధాన్యం ఇచ్చాం.
- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించాం
- రాబోయే రోజుల్లో ధర్మపురిని ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన దివ్యక్షేత్రంగా మారుస్తా
- అధినేత నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతా
- 'నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంస్కతి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



సంక్షేమ పథకాలే శ్రీ రామ రక్ష

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష. 60 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ఈ పదేండ్లలో చేసి చూపించాం. ప్రధానంగా విద్యా వైద్యం వ్యవసాయం సంక్షేమ పథకాలపై ఎక్కువగా ప్రాధాన్యత కల్పించారు. ప్రతి ఇంటికి నల్లా నీరును అందించాం. రాబోయే రోజుల్లో ధర్మపురిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. బీఆర్ఎస్ అధినేత నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాను. ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఆరుసార్ల గెలిపించారని, ఇప్పుడు ఏడో సారి సైతం ఆదరిస్తారన్న నమ్మకం తనకు ఉందని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, 60ఏండ్లలో చేయని అభివృద్ధిని ఈ పదేళ్లలో చేసి చూపామని తెలిపారు. మారుమూల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్దామని, ఇప్పుడు గెలిస్తే మరింత అభివద్ధి చేస్తానని, ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. రానున్న కాలంలో ధర్మపురి పట్టణాన్ని ఆధ్యాత్మక, ఆహ్లాదకరమైన దివ్యక్షేత్రంగా మారుస్తామని, గోదావరి ముంపు లేకుండా చర్యలు తీసుకుంటామని అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నవ తెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంస్కతి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

2లో..

- నవతెలంగాణ, పెద్దపల్లి/ జగిత్యాల

ఆహ్లాదం.. అద్భుతం.. బృందావనం రిసార్ట్

- ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద రిసార్ట్‌గా గుర్తింపు
- పచ్చదనం, ప్రకృతి కూడిన అందాలు
- సామాన్యులకు అందుబాటు ధరల్లో సకల సౌకర్యాలు
- నేను సైతం స్వచ్ఛంద సంస్థతో కొండల్‌రావు దంపతుల సేవా కార్యక్రమాలు

5లో..



- 60ఏండ్లలో జరగని అభివద్ధిని ఈ పదేళ్లలో చేశాం
- వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్ కు ప్రాధాన్యం ఇచ్చాం.
- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించాం
- రాబోయే రోజుల్లో ధర్మపులని ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన దివ్యక్షేత్రంగా మారుస్తా
- అధినేత నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతా
- 'నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంస్కతి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



సంక్షేమ పథకాలే శ్రీ రామ రక్ష

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష. 60 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ఈ పదేండ్లలో చేసి చూపించాం. ప్రధానంగా విద్యా వైద్యం వ్యవసాయం సంక్షేమ పథకాలపై ఎక్కువగా ప్రాధాన్యత కల్పించారు. ప్రతి ఇంటికి నల్లా నీరును అందించాం. రాబోయే రోజుల్లో ధర్మపురిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. బీఆర్ఎస్ అధినేత నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాను. ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఆరుసార్ల గెలిపించారని, ఇప్పుడు ఏడో సారి సైతం ఆదరిస్తారన్న నమ్మకం తనకు ఉందని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, 60ఏండ్లలో చేయని అభివృద్ధిని ఈ పదేళ్లలో చేసి చూపామని తెలిపారు. మారుమూల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్దామని, ఇప్పుడు గెలిస్తే మరింత అభివద్ధి చేస్తానని, ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. రానున్న కాలంలో ధర్మపురి పట్టణాన్ని ఆధ్యాత్మక, ఆహ్లాదకరమైన దివ్యక్షేత్రంగా మారుస్తామని, గోదావరి ముంపు లేకుండా చర్యలు తీసుకుంటామని అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నవ తెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంస్కతి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

- నవతెలంగాణ, పెద్దపల్లి/ జగిత్యాల

నవతెలంగాణ : ఈసారి కూడా మళ్లీ మీకే ధర్మపురి టిఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారు చేయడంపై మీ అభిప్రాయం?

మంత్రి కొప్పుల : ఉద్యమకాలం నుంచి నేను కేసీఆర్ బాటలో నడుస్తున్నా. ఆది నుంచి ఆయన నాపై నమ్మకం -చూపుతూనే ఉన్నారు. 2004లో మొదటిసారి మేడారం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ధర్మపురి నుంచి చాన్స్ ఇచ్చారు. ప్రభుత్వ చీఫ్ విప్‌గా, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏడో సారి అవకాశం ఇచ్చారు. నాపై అపార విశ్వాసం ఉంచి, అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు, పార్టీ అధినాయకత్వానికి నా ధన్యవాదాలు.

నవతెలంగాణ : ధర్మపురి నియోజకవర్గంలో అభివద్ధి పనులు ఏమిటి

మంత్రి కొప్పుల : 2009, 2010లో నేను ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచినా అది ఉద్యమ కాలం కావడంతో అప్పుడు ఎక్కువగా స్వరాష్ట్ర సాధనపైనే దృష్టిని కేంద్రీకరించాల్సి వచ్చింది. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించినా, అప్పటి ప్రభుత్వాలు, పాలకులు పెద్దగా స్పందించలేదు. అరకొరగా నిధులు మంజూరు చేయడం వల్ల సంతృప్తికరంగా పనిచేయలేకపోయాం. కానీ తెలంగాణ రాష్ట్రంలో సంతృప్తికరంగా పనిచేశా. నేను 2014, 2018లో ఎమ్మెల్యేగా గెలిచా. స్వరాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధిపైనే ఫోకస్ చేశాం. ప్రజల మధ్య ఉన్నాం. ప్రజా సమస్యలను తెలుసుకున్నాం. ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. వ్యవసాయం, విద్య, వైద్యం విద్యుత్ సంక్షేమం రంగాలను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేశాం. ప్రతి రంగంలోనూ గజనీయమైన అభివృద్ధిని సాధించాం. దాంతో నియోజకవర్గం రూపురేఖలే మారిపోయాయి.

నవతెలంగాణ : రాష్ట్రం ఏర్పడక ముందు ధర్మపురి నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉంది?

మంత్రి కొప్పుల : 2014కు ముందు ధర్మపురి నియోజకవర్గంలో 45వేల ఎకరాల్లోనే వరి సాగు అయ్యేది. నీటి వసతి తక్కువగా ఉండేవి. నాణ్యమైన విద్యుత్ లేదు. పక్కనే గోదావరినది ఉన్నా పొలాలకు నీళ్లు వచ్చేమార్గం లేదు. బావులున్నా కరెంట్ లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వ్యవసాయరంగం బలోపేతానికి టాప్ ప్రయారిటీ ఇచ్చాం. రైతులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించాం. మొదట మిషన్ కాకతీయతో చెరువులు మరమ్మతులు చేశాం. బతుకమ్మ ఘాటు లాంటి వాటిని బాగు చేసుకున్నాం. రూ.135కోట్లతో బీర్పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టును అధునీకరించాం. ధర్మపురి, వెల్లటూర్ మండలాల పరిధిలో 14కు పైగా ఎత్తిపోతల పథకాలను రూ.7256కోట్లతో ఏర్పాటు చేశాం. గోదావరినదికి నీటిని తెచ్చే వాగులపై చెక్ డ్యామ్‌లు నిర్మించాం. అలాగే ఎస్సారెస్పీ కాలువలను పొడిగించడంతోపాటు, నీటి వృథా కాకుండా చర్యలు చేపట్టాం. దీంతో సాగునీటి రంగం వృద్ధి చెందింది. ఇప్పుడు ఏకంగా రూ.1.26లక్షల ఎకరాల ఆయకట్టు సాగవుతున్నది. కొత్త ఆయకట్టును అదనంగా వినియోగంలోకి తీసుకువచ్చాం.

నవతెలంగాణ: ధర్మపురి అభివృద్ధికి మీరు తీసుకున్న చర్యలు ఏంటి?

మంత్రి కొప్పుల: సీఎం కేసీఆర్ చల్లని చూపుతో ధర్మపురి సిరిపురి అయింది. 2015 పుష్కరాలు ధర్మపురిలో నభూతో నభవిష్యత్ అన్న రీతిలో బ్రహ్మాండంగా సాగాయి. ధర్మపురి పట్టణం, టెంపుల్ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ.100కోట్లు మంజూరు చేశారు. మేజర్ పంచాయతీగా ఉన్న ధర్మపురిని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి రూ.25 కోట్లు ఇచ్చారు. సీఎం కేసీఆర్ ధర్మపురిని సందర్శించిన సందర్భంలో ప్రత్యేక నిధి కింద రూ.710కోట్లు ప్రకటించి మంజూరు చేశాను. వీటితోపాటు రూ.76కోట్లు డీఎస్ఎఫ్ నిధులు కేటాయించాం. మొత్తం రూ.741కోట్లతో ధర్మపురి పట్టణంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి. త్వరలోనే పనులు పూర్తవుతాయి. దీంతో ధర్మపురి రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. వీటితోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. మిషన్ భగీరథ కింద బోల్ చెరువు వద్ద రూ.72 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మించాం. ధర్మపురికి ప్రతి రోజూ రక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నాయి.

నవతెలంగాణ: మీ నియోజకవర్గంలో కరెంటు ఇచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

మంత్రి కొప్పుల : ఒకప్పుడు నియోజకవర్గంలో కరెంట్ సరఫరా పెద్ద సమస్య. బావుల్లో నీళ్లున్నా కరెంట్ లేక తీసుకోలేని దుస్థితి. సబ్ స్టేషన్‌లు లేవు, ట్రాన్స్ ఫార్మర్లు లేవు. స్తంభాలు వంగిపోయి, కూలిపోయి ఉండేవి. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసింది. సాగుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తున్నది. అందుకోసం దాదాపు ప్రతి ఊరికి సబ్ స్టేషన్లు ఏర్పాటు ట్రాన్స్ ఫార్మర్లు చేసుకున్నాం. ఇక స్తంభాలకు లెక్కలేదు. ప్రస్తుతం దొంతాపూర్, ధర్మపురిలో సబ్ స్టేషన్ల నిర్మాణాలు సాగుతున్నాయి. మరో నెల రోజుల్లో ఈ సబ్ స్టేషన్లు పూర్తవుతాయి.

నవతెలంగాణ : ఈసారి మళ్లీ మీరు గెలిస్తే నియోజకవర్గంలో ఏమి చేస్తారు?

మంత్రి కొప్పుల : నేను మరోసారి ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతా. అందుకోసం పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేశా. ధర్మపురిని ఆధ్యాత్మిక, ఆహ్లాదక ఆలయ పట్టణంగా మార్చివేస్తా. ఆలయ పునర్నిర్మాణానికి ఇచ్చిన నిధులతో ఆలయ పట్టణంగా మారుస్తా. భారీ వర్షాలు కురిసి, గోదావరి పొంగిన ప్రతి సమయంలోనూ ధర్మపురి పట్టణంతోపాటు గోదావరి పరీవాహక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటా, గోదావరి పొంగితే ఎక్కడ ముంపు వస్తుందో ఇప్పటికీ గుర్తించాం. ముంపు రాకుండా పరీవాహకంలో పెద్ద బండ్ నిర్మిస్తాం.

నవతెలంగాణ: ధర్మపురి లాంటి మారుమూల నియోజకవర్గంలో వైద్య, విద్యా రంగాన్ని ఎలా అభివృద్ధి చేశారు?

మంత్రి కొప్పుల : ధర్మపురి నియోజకవర్గంలో వైద్య సదుపాయం కోసం అనేక చర్యలు తీసుకున్నాం. ధర్మపురి డ్వార్టర్లో దవాఖానను 50 పడకలకు పెంచాం. 100 పడకలకు పెంచేందుకు ప్రపోజల్స్ పంపించాం. డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయించాం. 10 పడకల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)ను ప్రారంభించాం. నియోజకవర్గ పరిధిలో 30 పల్లె దవాఖానలు, 2 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశాం. మేడారంలో ఆరు పడకల దవాఖానను 10 పడకలుగా మార్చాం. మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. కేసీఆర్ కిట్లు అందిస్తున్నాం. ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాం. ఒక సీఎంఆర్ఎస్ ద్వారా వేలాది మందికి ప్రభుత్వ వైద్యం కోసం ఎల్వోసీలు ఇప్పించాం. అలాగే వైద్యం చేయించుకున్నవానికి ఆర్థిక సాయం అందించాం. విద్యరంగంలోనూ గణనీయ మార్పులు వచ్చాయి. రూ.12.50 కోట్ల చొప్పున వ్యయంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గహాలు నిర్మించాం. అవన్నీ కొత్త గురుకులాటే, ఒక గురుకుల డిగ్రీ కాలేజీని సైతం సాధించాం. గొల్లపల్లిలో జూనియర్ కాలేజ్ నిర్మించాం. నియోజకవర్గంలో వేలాది మంది విద్యార్థులకు నేడు నాణ్యమైన విద్య అందిస్తున్నాం.

నవతెలంగాణ : ఈసారి ఎన్నికల్లో మీ ప్రచారం ఎలా చేయబోతున్నారు?

మంత్రి కొప్పుల : సీఎం కేసీఆరే నా ప్రచారక మంత్రం. ఆయన నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నా ప్రచారాస్త్రాలు. వృద్ధాప్య పింఛన్లు మొదలుకొని రైతుబంధు, బీమా, ఉచిత విద్యుత్ వరకు సీఎం కేసీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు మరెవ్వరూ తేలేదు. సీఎం కేసీఆర్ మనోఫలకం నుంచి ఉద్భవించిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాన్ని నా.. నియోజకవర్గంలో ఉన్న అందరికీ అందేలా చిత్తశుద్ధితో కృషి చేశా. పదేండ్ల కాలంలో నేను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తా. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నాకు, నా విజయానికి శ్రీరామరక్ష.

కోరుట్లలో అభివృద్ధి శూన్యం

బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురభి నవీన్ కుమార్



నవతెలంగాణ -కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గంలో తొమ్మిదేండ్ల కాలంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదు. ప్రచారం మాత్రం ఘన.. ఆచరణ మాత్రం శూన్యం అన్నట్టుగా ఉంది బీఆర్ఎస్ పార్టీ తీరు.పట్టణాల కంటే గ్రామాల్లో పరిస్థితి ధారుణంగా ఉంది. సరైన రోడ్లు లేవు. గత నెల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, వంతెనలు ధ్వంసమయ్యాయి. కానీ ఇప్పటి వరకూ వాటికి మరమ్మతులు చేపట్ట లేదు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ అన్నారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ.. కోరుట్ల నియోజకవర్గంలో చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయన్నారు. వర్షాలు పడితే వార్డులలోని ప్రజలు ఎక్కడికక్కడే ఉంటూ బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మన నిధులు, మన ఉద్యోగాల పేరుతో తెచ్చుకున్న తెలంగాణలో అధికార పార్టీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని తెలిపారు. మన ఊరు మన బడి అంటూ ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎన్నో అమలు ఇచ్చిన అమలు చేయలేదన్నారు. దళితుల మూడెకరాల భూమి, నిరుపేదలకు డబల్ డబల్ బెడ్రూమ్ ఇండ్లు , ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతితో యువతను మోసం చేసిందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఒక పేదవారికి డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చిన దాఖలు లేవు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎప్పుడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్‌యోజన క్రింద పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తున్నా వాటిని రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ ఇండ్లు పేరుతో నిధులు వాడుకోని పేదలకు అన్యాయం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తోంది. ఈసారి అధికార పార్టీని ఓటమి తప్పదు.

ప్రజలకు చేసిన సేవలు...

నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సాయం చేస్తున్నామన్నారు. పేదింటి అమ్మాయి పెండ్లీకి తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నత చదువు కోసం సాయం అందిస్తున్నామని, కోరుట్ల నియోజకవర్గంలో ఇటీవల వరదల్లో కొట్టుకుపోయిన వారికి నిత్యావసర సరుకులతో పాటు వారికి అండగా ఉన్నామని తెలిపారు. ప్రతి క్షణం ప్రజల మధ్య ఉండి వారి భాదలు, కష్టాలను దగ్గర నుంచి చూస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజలతో మమేకమై ముందుకు సాగుతూనే ఉంటానని స్పష్టం చేశారు.

ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా వార్తలు రాసేది నవతెలంగాణ దిన పత్రిక



రాష్ట్రంలో అనేక పత్రికలు పని చేస్తున్నాయి. వాటి వ్యాపారం, రాజకీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయి. వాటిలో నవతెలంగాణ పత్రిక మాత్రం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపేలా వార్తలు రాస్తోంది. నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. నవతెలంగాణ పత్రికలో పని చేసే విలేకరులు, సిబ్బంది, పత్రిక యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షల

- తండా జగదీష్,ఎంపీడీవో మల్లాపూర్

నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ దినపత్రిక నిత్యం ప్రజలు, కార్మికులు, శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల, పాలకుల దృష్టికి తీసుకురావడంలో మంచి కృషి చేస్తోంది. సమస్యల పరిష్కారంలో ముందుబాగాన ఉంటుంది. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణా మాలు, పాలకుల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తుంది. ప్రజలను చైతన్య పరుస్తుంది. విజయవంతంగా వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

- వేంపేట నర్సారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్లాపూర్

ప్రజల శ్రేయస్సే నవతెలంగాణ లక్ష్యం



నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు. అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజల కోసమే పని చేస్తూ నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారుపేరుగా ఉన్నటువంటి నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

-ఈర్నాల సంపత్ కుమార్,
గుండ్ల పెల్లి సర్పంచ్, మేడిపల్లి

నవ చైతన్యంతో ముందుకు కొనసాగిస్తున్న నవ తెలంగాణ



శ్రామిక, కర్షక వర్గాల గొంతుకగా వార్తలు ప్రచురిస్తున్న నవతెలంగాణ దిన పత్రిక ఎల్లపుడు నవ చైతన్యంలో ముందుకు సాగాలి. అణగారిన వర్గాలకు పాటు పడాలని కోరుకుంటూ, పెట్టుబడి, కార్పొరేట్ శక్తుల కుయుక్తులను ఎండగట్టాలని కోరుకుంటున్నాను. వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-తౌటి తిరుపతిరెడ్డి,
పోరుమల్ల సర్పంచ్ ,మేడిపల్లి

నవతెలంగాణ దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలి



ప్రజల సమస్యలపై వార్తలు రాసే దిన పత్రిక నవతెలంగాణ. అన్ని రకాల ప్రజలు, రాజకీయాలు, ప్రభుత్వ పథకాలపై వార్తలు రాస్తోంది. అటువంటి నవతె లంగాణ దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలి. పత్రిక యజమాన్యానికి, విలేకులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- కె. గంగారాం, మోత్కరావుపేట ఉప సర్పంచ్, మేడిపల్లి

నూతన ఒరవడితో ముందుకు..



ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అను దినం జన స్వరం అనే నినాదంతో నూతన ఒరవడిని సృష్టిస్తూ ముందుకు సాగుతున్న నవతెలంగాణ పత్రిక ఎనిమిదోవ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్ లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-. కాచర్ల సురేష్
దమ్మన్నపేట సర్పంచ్

ప్రజలకు ఉపయోగపడేలా నవతెలంగాణ కథనాలు



జిల్లాలో ప్రజలలందరికీ ఉపయోగపడే మంచి, మంచి వార్తలు, కథనాలు రాయాలి. అప్పుడే ప్రజల పత్రికకు ఇమేజి పెరుగుతోంది, ఆధరణ వస్తుంది. నవతెలంగాణ దిన పత్రికలో కూడా అటువంటి వార్తలు రాస్తున్నారు. పత్రికను అందరికీ అందుబాటులో ఉంచాలి. నవతెలంగాణ పత్రికలో పని చేస్తున్న విలేకర్లు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-మేడి రాకేష్ గుప్తా, వ్యాపారవేత్త మల్లాపూర్

హార్ధిక శుభాకాంక్షలు



అక్షరం ఆయుధంగా..అవినీతిని ఎండగడుతూ.. ఎప్పుడూ ప్రజల కోసం నవతెలంగాణ పనిచేస్తుంది. నిత్య నూతనంగా ముందుకు సాగుతున్న నవతెలంగాణ పత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు హార్ధిక శుభాకాంక్షలు.

- బుక్య గోవింద్ నాయక్,
సర్పంచ్ సిరిపూర్ మల్లాపూర్

ప్రజలకు అండగా నవతెలంగాణ దినపత్రిక



రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసేది నవతెలంగాణ దినపత్రిక మాత్రమే. ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా వారిని చైతన్యవంతం చేసే విధంగా నవతెలంగాణ దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. వారందరికీ ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- మకిలి దాసు,ఎంపీటీసీ మేడిపల్లి

అన్ని రకాల వార్తలతో ముందుకు..



నవతెలంగాణ ఎనిమిదో సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళ, వాతావరణం మొదలైన రంగాల న్యూస్ అందిస్తున్నందుకు ధన్యవాదాలు. అధే విధంగా అంతర్జాతీయ, జాతీయ, స్థానిక వార్తల మీద అవగాహన కల్పిం చినందు కృతజ్ఞతలు. ఎండని వానని చలిని కూడా పోరాడి వాస్తావాల కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క రిపోర్టర్‌కు వందనాలు. భవిష్యత్తులో మరింత ఉన్నతికి చేరుకోవాలని ఆశిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- కరండ్ల మధుకర్
గోవిందారం సర్పంచ్

ప్రజల సమస్యలపై స్పందించి రాసేది నవతెలంగాణ



నవతెలంగణ 8వ వార్షికోత్సవ సంద ర్భంగా శుభాకాంక్షలు. సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. పత్రికలలో పనిచేస్తున్న వారు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమా నతలపైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నాం అంటూ ప్రజలకు బరోసానిచేవిదంగా ఉండాలని కోరుతున్నాము.

9. వెల్మ సమత నవీన్ రెడ్డి, వల్లంపల్లి గ్రామ సర్పంచ్

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరించాలి. నవతెలంగాణ విలేకరులు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-కదుర్క నరసయ్య ,
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ

వార్షికోత్సవ శుభాకాంక్షలు



విశ్లేషణాత్మక వార్తా కథనాలతో అనతి కాలంలోనే అశేష పాఠకాదరణ పొందిన 'నవ తెలంగాణ'కు అభినందనలు. సరికొత్త హంగులతో.. నిజాల నిగ్గుదేల్చే నిఖార్సైన వార్తలతో.. నవనవోన్మేషంగా మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని అభిలషిస్తూ.. వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-మునుగూరి హనుమంతు,
సిపిఐ మండల కార్యదర్శి మేడిపల్లి

నవతెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజల సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ దినపత్రిక కృషి అమోఘం. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తుంది. నవతెలంగాణ తెలుగు దిన పత్రికకు ధన్యవాదాలు, ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- మామిడి సత్తమ్మ ధర్మారెడ్డి,
తొంబరరావుపేట సర్పంచ్ మేడిపల్లి

నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు



అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, పేద ప్రజల సమస్యలను ప్రభుత్వానికి సమగ్రంగా తెలియజేస్తూ నిజాయితీగా పనిచేస్తున్న నవతెలంగాణకు అభినందనలు. నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారుపేరుగా ఉన్నటువంటి నవతెలంగాణ దిన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

-. ప్రవీణ్ చంద్ర,మండల వైద్యాధికారి మేడిపల్లి

నవతెలంగాణ పత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ పత్రిక ప్రజలు, కార్మికుల పక్షాన పనిచేస్తుంది. సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక. నవతెలంగాణ పత్రిక నిష్పాక్షికంగా నిర్భయంగా, రాజకీయ ఒత్తిడులకు భయపడక ప్రజల పక్షాన నిలబడి పని చేస్తున్న గొప్ప పత్రిక నవ తెలంగాణ పత్రిక వార్షికోత్సవం సందర్భ ంగా సిబ్బంది, పాఠకులు, విలేకరులకు శుభాకాంక్షలు.

-కుందూరి బాలరాజు
మాచాపూర్ గ్రామ సర్పంచ్, మేడిపల్లి

ఆహ్లాదం.. అద్భుతం.. బృందావనం రిసార్ట్

- ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద రిసార్ట్‌గా గుర్తింపు
- పచ్చదనం, ప్రకృతి కూడిన అందాలు
- సామాన్యులకు అందుబాటు ధరల్లో సకల సౌకర్యాలు
- నేను సైతం స్వచ్ఛంద సంస్థతో కొండల్‌రావు దంపతుల సేవా కార్యక్రమాలు







నవతెలంగాణ - మల్యాల

కరీంనగర్, జగిత్యాల ప్రధాన దహదారికి పక్కన ఉన్న నాచుపల్లి బృందావనం ఆహ్లాదాన్ని పంచుతోంది. ఏపుగా పెరిగిన పూల మొక్కలు, పండ్లు, నీడ నిచ్చే మొక్కలు సందర్శకులను కొత్త లోకానికి తీసుకెళ్తాయి. ఎక్కువమంది సెలవు దినాల్లో ఆహ్లాదం కోసం పిల్లలతో వస్తుంటారు. రోజువారీ పని ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ఉద్యోగులు, వ్యాపారులు వంటి వారికి కూడా సేదతీరేందుకు మంచి స్పాట్‌గా మారింది. దీంతోపాటు శుభకార్యాలు, పుట్టిన రోజు వేడుకలకు కూడా బృందానం రిసార్ట్ అతిథ్యం ఇస్తోంది.

జగిత్యాల పట్టణాకి చెందిన మర్రిపెల్లి కొండల్‌రావు మాధవి దంపతులు చిన్ననాటి నుంచి ప్రకృతి ప్రేమికులు. మొక్కలు జంతు, జల సంరక్షణకు ఎంతో కృషి చేస్తున్నారు. ఉరుకులు పరుగుల జీవనశైలితో ఒత్తిడి సతమతమవుతున్న వారికి ప్రకృతి, పచ్చదనంతో కూడిన ఆహ్లాద వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో బృందావనం రిసార్ట్‌ను ప్రారంభించారు. సామాన్యులకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలనే గొప్ప ఆలోచనలకు రూపమే బృందావనం ఫ్యామిలీ రిసార్ట్ అని చెప్పవచ్చు.

బృందావనం రిసార్ట్‌లో ఒకే సారి 200మందికి వసతి కల్పించే విధంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. సెలవులు రోజుల్లో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపేలా చిన్న పిల్లల కోసం కుందేళ్లు, చిలుకలు, మొదలగు డొమెస్టిక్ జంతువులు, మొక్కల పెంపకం, ఆట వస్తువులు అందుబాటులో ఉన్నాయి.

సందర్శకుల కోసం ప్రత్యేకంగా అతిపెద్ద స్విమింగ్‌పూల్ నిర్మాణం చేపట్టారు. పుట్టిన రోజు వేడుకలు, శుభకార్యాలు చేసుకునే విధంగా రెండు ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. రిసార్ట్‌ల్లో వేడుకలు జరుపుకునే వారు హైదరాబాద్‌కు వెళ్లకుండా సమీపంలో ఉండేలా రిసార్ట్‌ను తీర్చిదిద్దారు. కొండగట్టు ఆలయానికి వచ్చే సందర్శకులకు కూడా బృందావనం రిసార్ట్ అందుబాటులో ఉంది. ఉత్తర తెలంగాణాలో అతిపెద్ద రిస్టార్‌గా బృందావనం రిసార్ట్ పేరు గాంచింది. బృందావనం రిసార్ట్‌ను పెద్దపెద్ద ప్రముఖులు సందర్శించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రజా గాయకుడు గద్దర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, మంత్రులు కొప్పుల ఈశ్వర్ బృందావనం రిసార్ట్‌ను సందర్శించి నిర్వాహకులను ప్రసంశించారు.

బెస్ట్ పర్యాటక కేంద్రంగా అవార్డు

2023 ఆగస్టు 15న జగిత్యాల జిల్లాలో నిర్వహించిన స్వాతంత్య వేడుకల్లో బెస్ట్ పర్యాటక కేంద్రంగా బృందావనం రిసార్ట్ నిలించింది. మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా రిస్టార్ చైర్మెన్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

'నేను సైతం' స్వచ్ఛంద సంస్థతో నిరుపేదలకు అండగా నిలుస్తున్న కొండాల్‌రావు దంపతులు


ఆపదలో ఉన్న వారికి మేలు చేస్తే పుణ్యఫలం లభిస్తుందని నిరుపేదలకు నేను సైతం స్వచ్ఛంద సంస్థ ద్వారా కొండల్‌రావు అండగా నిలుస్తున్నారు. కొండల్‌రావు దంపతులు తమ పెళ్లి రోజు సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ద్వారా ధర్మపురి మండలంలోని నక్కలపేట గిరిజన తండాకు చెందిన వృద్ధులకు ఇంటి నిర్మాణం చేపట్టి తమ ఉదారతను చాటుకున్నారు. అప్పటి ఎస్పీ అనంతశర్మ చేతుల మీదుగా గృహ నిర్మాణం ప్రారంభించి ఎస్పీ ప్రసంశలు అందుకున్నారు. ఎంతో మంది నిరుపేదలకు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారు. పేద విద్యార్థుల చదువుకు సాయం చేయడం, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు చేయూతనందిస్తున్నారు.

60ఏండ్లలో జరగని అభివృద్ధిని 9ఏండ్లలో చేశాం

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ- జగిత్యాల

60 ఏండ్లలో జరిగని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల సాధించిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్‌సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల నియోజకవర్గాన్ని గతం కంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలకు మేడికల్ కాలేజీ సాధించామని తెలిపారు. ధరూర్ క్యాంపులోనే 27.08 ఎకరాల వైశాల్యంలో 119 కోట్లు రూపాయలతో నిర్మిస్తున్న వైద్య కళాశాల, దానికి అనుబంధంగా ప్రధాన దవాఖానల భవన నిర్మాణ పనులకు స్వయంగా ముఖ్యమంత్రి ప్రారంభించారని తెలిపారు. ఇప్పటికే మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రాష్ట్ర సర్కారు రూ.11.5 కోట్లు మంజూరు చేయగా, కాలేజీతోపాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నర్సింగ్ కళాశాల నిర్మాణాలు, మరమ్మతులు స్పీడందుకున్నాయి. రెండెకరాల్లో వైద్య కళాశాల, అరెకరంలో విద్యార్థుల క్యాంపస్, మరో అరెకరంలో బాలుర క్యాంపస్ భవన నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. పట్టణ నడిబొడ్డున 27 ఎకరాల స్థలంతోపాటు తాత్కాలిక భవనాలు, మాతాశిశు కేంద్రాన్ని వినియోగించుకునేందుకు ఏర్పాట్లూ చురుగ్గా సాగుతున్నాయన్నారు. గత పాలకుల నిర్లక్షం వల్ల చెరువులు, కుంటలు పూడికతో నిండిపోయి, పిచ్చి చెట్లు పెరిగిపోయి తాంబాలంలా మారిపోయాయి. ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారు. సిఎం కెసిఆర్ ముందు చూపుతో మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు, కుంటలను అభివృద్ధి చేయడం వల్ల మండు వేసవిలో సైతం జలకళ సంతరించుకోవడంతో పాటు మత్తళ్లు పారుతున్నాయి. మిషన్ కాకతీయలో జగిత్యాల నియోజకవర్గంలోని 172 చెరువులను రూ. 47 కోట్లు వె చ్చించి బాగు చేసుకున్నామన్నారు.. మోతె చెరువుకు గతంలో రూ.36 లక్షలు మంజూరు చేసి అభివద్ధి చింతకుంటను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది సాయంకాలం పూట పట్టణ వాసులు అక్కడ సేదతీరేలా సుందరీకరించాము. గంగపుత్రుల కోసం ఉచితంగా చేప పిల్లలను అందించడంతో పాటు చేపలను పట్టుకునేందుకు, విక్రయించుకునేందుకు అవసరమైన సామాగ్రి, మోపెడ్‌లను అందించడంతో పాటు అన్ని వసతులతో కూడిన చేపల మార్కెట్లను ఏర్పాటు చేశాం. గతంలో సాగు నీటి కోసం చెరువుల తూములు, కాల్వల వద్ద రైతులు కొట్లాడుకునే వారు. అయినా నీరందక ఎకరాల కొద్దీ వంటలు ఎండిపోయేవి. సాగు నీటి కష్టాలను దూరం చేసేందుకు సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల వల్ల నేడు రైతుల కొట్లాటలు లేవని, గుంట భూమి ఎండింది లేదు. ఇప్పుడు వరి పండించే జిల్లాలో జగిత్యాల టాప్‌గా నిలిచింది. జగిత్యాల మామిడికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. త్వరలోనే మామిడి మార్కెట్‌ను ఫ్రూట్ హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామ సమీపంలో గల మామిడి మార్కెట్‌లో నూతనంగా రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం.



రాష్ట్ర ఏర్పాటు తర్వాత వైద్యశాఖలో 21,800 ఉద్యోగాల భర్తీ జరిగింది. గతంలో పాత బస్టాండ్‌లో ఉన్న 100 పడకల ఆసుపత్రి ఉండగా, మూడు వందల పడకలకు పెంచాం. ప్రస్తుతం కొత్త బస్టాండ్‌లో 230 పడకలతో ఆసుపత్రి (మాతా శిశు) ఏర్పాటు చేశాం. మంత్రి హరీష్‌రావు కషితో 14 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు ద్వారా 150 పడకలు అందుబాటులోకి వచ్చాయి. ఎన్ఎంసీ జగిత్యాల మెడికల్ కళాశాలకు మొదటి అనుమతి, రెండో విద్యాసంవత్సరానికి కూడా అనుమతి వచ్చింది. వైద్య ఆరోగ్య శాఖలో 42మంది కొత్త వైద్యులను కేటాయించాం. దీంతో జిల్లా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ ల కోసం అనేక సంక్షేమ, అభివద్ధి పథకాలు అమలు చేస్తోంది. మసీదులు, షాదీఖానా, శ్మశానవాటికలకు నిధులు ఇచ్చింది. రాష్ట్రంలో 204 మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందిస్తుందని వెల్లడించారు. జిల్లాలో 5 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీ ఉండగా 3200 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య సౌకర్యాలను పొందుతున్నారు. పభుత్వం చేసిన అసాధారణ కషితో నాడు కరువు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సుజల, సుఫల, సస్యశ్యామల తెలంగాణగా అవతరించింది. అపూర్వమైన, అద్భుతమైన ఈ పరివర్తనకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారే కర్త, కర్మ, క్రియగా నిలిచారు. అందుకే రాష్ట్రంలోని కర్షక సోదరులు వారిని రైతు బాంధవుడిగా భావిస్తున్నార్నారు. నిండు హదయంతో ఆశీర్వదిస్తున్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ కావాలా? నిరంతర ఉచిత విద్యుత్‌తోపాటు సాగు నీరు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా? అన్నది ప్రజలు తేల్చుతారు. గతంలో కరెంటు కోసం కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఇబ్బందులు ప్రజలకు గుర్తే ఉంది. అటువంటి మోసకారి కాంగ్రెస్‌కు చాన్స్ ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది. మరోసారి తనకు టికెట్ కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతల తెలిపారు. మరోసారి జగిత్యాల ఎమ్మెల్యేగా విజయం సాధించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

సామాజిక సేవలో ఉపాధ్యాయుడు

- పేద విద్యార్థులకు చేయూత
- ప్రముఖుల చేతుల మీదుగా

అవార్డులు, సన్మానాలు

నవతెలంగాణ-వెల్గటూర్

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో విద్యార్థులకు ఆటపాటలతో పాఠశాలలో బోధిస్తు న్నారు. సమాజానికి కావాల్సిన సత్రృవర్తన గల పౌరులుగా తయారు చేస్తున్నారు. మంచి నీతి అనే ఫలాన్ని సమాజానికి అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు లింగంపల్లి చందు.

బాల్యం నుంచి చదువుపై ఆసక్తి

లింగంపల్లి చందు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో జన్మించారు. 1వ తరగతి నుంచి 7వ తరగతి గుల్లకోట ప్రాథమికొన్నత పాఠశాలలో చదివారు. 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎండపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. ఇంటర్ ,డిగ్రీ ఎస్‌కెఎన్‌ఆర్ కళాశాల జగిత్యాలలలో,బి ఈడి నాగార్జున సాగర్ ఆర్ట్స్ కాలేజీ పూర్తి చేశారు.

2003 డీఎస్సీ రాసీ, 2005లో ఉపాధ్యాయుడిగా ఆత్మకూర్‌లో విధులు నిర్వహించారు. ఉద్యోగం సాధించిన తర్వాత నిరుద్యోగులకు వారు ఉన్నత మార్గంలో వెళ్ళే విధంగా ప్రోత్సాహించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్‌గా వ్యవహారిస్తూ, భావజాలపటి కోసం పని చేశారు. తెలంగాణ విద్యార్థుల అమర వీరుల సంస్మరణ సభ 50000వేల మందితో నిర్వహించారు.



తెలంగాణ ఉద్యమ సమయంలో మూడు నాలుగు లక్షలు ఖర్చులు చేశారు.

జనం కోసం స్వచ్చంద సామజిక సేవ సంస్థ స్థాపించి వ్యవస్థపాక అధ్యక్షులు ఉంటు ఎస్ఎస్‌సి విద్యార్థులకు నిపుణులచే వ్యక్తిత్వ వికాసతరగతులు నిర్వహించి పరీక్ష ప్యాడులు అదించారు. కరోనా తరువాత ఈ కార్యక్రమం ఆపేసి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని దాతల సహాకారంతో ఉచిత గురుకుల ఆన్ లైన్ కోచింగ్ ను తను ఒక్కరే శిక్షణ ఇవ్వడంతో 2018నుండి గురుకుల విద్యార్థులకు నేటికీ 105లో 98 ఎంపిక కావడం జరిగింది. దాతల సహకారంతో హై స్కూల్, ప్రైమరి స్కూల్లో మౌలిక వసతుల కల్పనా చేపించారు.



అందుకున్న అవార్డులు పొందిన పురస్కారాలు

2015 మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 2021జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ టీచర్ అవార్డును అందుకున్నారు. 2022తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించింది. లింగంపల్లి చందు తాత లింగపెల్లి రాజయ్య పేరు మీద 2019లో 43మందికి 5సంవత్స రాల ఉచితంగా లేబర్ కార్డులు అంచారు. వీటి ద్వారా వివిధ రకాల ప్రమాదాలు, ప్రసూతి కింద వచ్చే వాటిని లబ్ధిదారులు ఇప్పటివరకు 4.40000 అందినట్లు తెలిపారు.



ప్రజల భాగస్వామ్యంతో మున్సిపల్ అభివృద్ధి

- అందరికీ పథకాలు అందేలా కృషి
- బీఆర్ఎస్ నాయకులు గడ్డమీది పవన్

మున్సిపల్ వైస్ చైర్మన్

నవతెలంగాణ-కోరుట్ల

ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నాం. జిల్లాలోని కోరుట్ల మున్సిపాలిటీని మొదటి స్థానంలో నిలుపేందకు శ్రమిస్తున్నాం. స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని చెబుతున్న కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీద పవన్‌తో నవతెలంగాణ ముఖముఖీ..

కోరుట్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పాలకవర్గం ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలో చూడముచ్చటగా మిని ట్యాంక్‌బండ్, నిర్మించి పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని పంచు తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందిన్నామని, పట్టణంలోని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తునామని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని



విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. కల్యాణలక్ష్మి పథకం ప్రవేశ పెట్టి నిరుపేద ఆడబిడ్డలకు అండగా నిలుస్తోంది. గతంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉండేది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు తెచ్చి వారికి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. అలాగే వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని పేర్కొన్నారు. మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు.

నవతెలంగాణకు శుభాకాంక్షలు



నవతెలంగాణ దిన పత్రిక నిరంతరం ప్రజల కోసం పని చేస్తోంది. నిష్పా క్షికంగా వార్తలు రాస్తూ ప్రజా సమస్యలను వెలికి తీస్తోంది. సమాజానికి చేడు జరిగే వాటిపై కథనాలు రాస్తు అధికా రులకు సమాచారం అందిస్తుంది. ఎనిమిదో వార్షి కోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవతెలంగాణకు ప్రత్యేక అభినందనలు..

– తోట లక్ష్మీనారాయణ, వి.ఎస్.ఎస్
మాజీ చైర్మన్ –మల్లాపూర్

నిష్పాక్షిక వార్తలు..



నిష్పాక్షిక వార్తలకు నిలువు టద్దం ప్రజల కోసం, ప్రజల పక్షం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషి చేస్తుండటం అభినందనీయం. విశ్లేష నాత్మక కథనాలు, వాస్తవాలకు దగ్గరగా ఉంటున్నాయి. నవ చిత్రం, ఆటలు , జిల్లా శీర్షికలు, స్టోరీలు ప్రజా ప్రతి నిధులకు అధికారులను, మేథావులను ఆలోచింప జేసేవిగా ఉంటున్నాయి. కార్మికులు, కర్షకులు అన్ని వార్గల వారికి నవతెలంగాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ప్రతిక ఉన్నతికి కృషి చేస్తున్న యాజమా న్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు, 8 వార్షికోత్సవం సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు

–లకావత్ వీర్ సింగ్
తహశీల్దార్,మల్లాపూర్ మండలం

నిజాలను నిర్భయంగా రాస్తోంది..



నిజాలను నిర్భయంగా రాగ, ద్వేషాలకు అతీతంగా ప్రజల ప్రక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ, రాష్ట్ర స్థాయి ప్రధాన పేజీలలో ఎడిటోరల్స్, వ్యాసాలు శాస్త్రీంగా, వార్తల్లో స్పష్టత ఉంటుంది. ప్రజలను ఆలోచిం పజేసే విధంగా వార్తలు, కథనాలు ఉంటాయి. ప్రజల పక్షణ, కార్మికులకు అండగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ. 8వ వార్షికోత్సవానికి ప్రత్యేక శు భాకాంక్షలు.

– బండి లింగస్వామి గౌడ్,
నాయకులు –మల్లాపూర్

వార్త విశ్లేషణాత్మక కథనాలు..



శాస్త్రీయ ఆలోచనా దృకృథంతో వార్త కథనాలు ఉన్నాయి. అట్టడుగు వార్గలకు జరిగే అన్యాయంపై ప్రశ్నిస్తూ వార్తలు రాయడంలో నవ తెలంగాణ ముందుం టుంది. సమస్యలను వెలికితీసి ప్రభు త్వానికి మార్గనిర్దేశనం చేసేలా వార్తలు, కథనాలు రాస్తుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైత న్యాన్ని పెంపొందించేలా సంపాదకీయాలు, వార్త విశ్లేష ణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమ కాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది. సూటిగా స్పష్టంగా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తన దైన శైలిలో ముందుకెళు ్తందిన. నవతెలంగాణ మరిన్ని వార్షికో త్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు .

– కుందేళ్ళ నరసయ్య
సర్పంచ్ రేగుంట – మల్లాపూర్

ప్రత్యేక కథనాలు రాస్తుంది...



పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను నవ తెలంగాణ దిన పత్రిక సంతరించు కుంది. ప్రజా సమస్యలపై తన దైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరి ష్కారం చూపే పని చేస్తోంది. ఈ సందర్భ ంగా 8వ వార్షికోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి అభినం దనలు.

–పుప్పాల మహేష్
సీనియర్ నాయకులు –మల్లాపూర్

ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా..



నవతెలంగాణ పత్రికలో నిష్పాక్షికంగా వార్తలు వస్తున్నాయి. ఎలాంటి బ్లాక్ మెయిలింగ్ లేకుండా ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తుంది. సమస్యలపై కథనాలు రాస్తూ ప్రజా ప్రతినిధులకు వారి విధులను గుర్తు చేయడంలో నవతెలంగాణ ముందుం టుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా సంపాదకీ యాలు, వార్త విశ్లేషణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమకాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది.

– వి.లావణ్యమండల వ్యవసాయ అధికారి,
మల్లాపూర్ మండలం

ప్రజలకు.. ప్రభుత్వానికి వారధి..



నవతెలంగాణ దిన పత్రిక 8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. ప్రజల సమస్యలు పరిష్కారంగా పని చేస్తూ ప్రజల గొంతుకగా నవతెలంగాణ కథనాలు ఉంటాయి. కథనాల్లో అధికారులను అభిప్రాయాలు తీసుకుని ప్రజలకు సమాచారం చేరవేయ డంలో ప్రతిక ముందుం టుంది. ప్రజలకు అవసరమయ్యే వార్తలు రాస్తూ వారికి సమాచారం తెలియజేస్తుంది. భవిష్యత్‌లో మరింత అభి వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం.

–కొమ్ముల జీవన్ రెడ్డి
రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మల్లాపూర్

ప్రజల కోణంలో వార్తలు...



ఏ వార్తా కథనమైన, వారైన నిజాన్ని నిర్భయంగా రాస్తున్న పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక, నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ సందర్భంగా పత్రికకు, యాజమాన్యానికి శు భాకాంక్షలు. ప్రతి వార్తా కథనం, జరుగుతున్న సంఘ టనలు, సమావేశాలు, సభలు, సమీక్షలను నిష్పక్షపాతంగా రాస్తూ పాఠకులకు అందిస్తుందని కొనియాడారు. మానవీయ కథనాలు, ప్రజా సమస్యలపై కలం ఎక్కుపెట్టి పాఠకులకు అందిస్తూ ప్రజా సమస్యలు వెలుగులోకి తెస్తున్నారని, ఇటువంటి కథనాల వల్లే పత్రికకు ప్రజాధరణ లభిస్తుంది.

– సయ్యద్ హైదర్
సర్పంచ్ హుస్సేన్ నగర్ – మల్లాపూర్

ప్రజల పక్షాన నవతెలంగాణ కథనాలు,



నవతెలంగాణ దినపత్రిక తన వంతు కృషిగా ప్రజల పక్షాన కథనాలు రాస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం ఉందని. నవ తెలంగాణ పత్రిక ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి జర్నలిస్టులకు సిబ్బందికి శుభాకాంక్షలు.

శివ శ్రీనివాస్ గుప్తా,కరీంనగర్ లయన్స్ క్లబ్ రిజయన్ చైర్మన్

ప్రజా సమస్యలపై పని చేస్తుంది..



తెలంగాణ ఏర్పడిన తర్వాత పత్రికా రంగంలో ప్రజల మనోభా వాలను ఆకాంక్షలను చెప్పుకోవ డానికి నవతెలంగాణ పత్రిక ఎంతగానో ఉపయోగపడుతుంది. పత్రికలు ,ప్రజలకు మేలు చేసేలా ఉండాలి. ఏడేళ్లగా ఆ కర్తవ్యాన్ని నవతెలంగాణ దిన పత్రిక నిర్వహి స్తుంది. అనేక సమస్యలను పరిష్కార మార్గలను ప్రచురింప చేసి ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక యాజమాన్యానికి వారి సిబ్బందికి నా శుభాకాంక్షలు.

–వాకిటి సత్యనారాయణరెడ్డి ,
కిసాన్ కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు.

ప్రజల పక్షాన నిలబడి..



నిరంతరం ప్రజల పక్షాన నిలబడి.. వారి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తుంది. నిష్పక్ష పాతంగా అనుదినం జనస్వరం ప్రజల పక్షంగా పని చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ఎండగడుతూ. వాస్తవాలను ప్రజలకు తెలిపి ప్రజా చైతన్యానికి ఎంతో దోహదపడుతోంది. 8వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సామాన్యుడి గొంతుక,ప్రజల పత్రిక నవ తెలంగాణకు హార్దిక శు భాకాంక్షలు, అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ, సమస్య ఎక్కడ ఉంటే అక్కడ వాలి,పేదల పక్షపాతిగా,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సమస్యను పరిష్కరించే దిశగా కషి చేస్తున్న నవ తెలంగాణ దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

– సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,
మల్లాపూర్ మండల జడ్పిటిసి

సిబ్బందికి యజమాన్యానికి శభాకాంక్షలు



ప్రజా సమస్యల పరి ష్కారంలో నవతెలంగాణ దిన పత్రిక పాఠకుల మనస్సుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పటికే ఆ పాత్ర పోషిస్తున్న పత్రికా యాజ మాన్యానికి, సిబ్బందికి నా అభినందనలు, శుభాభి వందనాలు. పత్రికా రంగంలో ఒక ప్రత్యేక తను నవతెలంగాణ దిన పత్రిక సంతరిం చుకుంది. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే దిశగా ముందుకు సాగుతోంది. ఎనిమిదో వసంతం లోకి ఆడుగి డుతున్న నవతెలంగాణ యజ మాన్యానికి ప్రతికా సిబ్బంది, జర్నలిస్టులకు ఇతర సిబ్బందికి హృదయ పూర్వక అభినందనలు సంచలన కథనాలు ప్రచురిస్తూ నిబద్ధత కలిగిన జర్నలిజానికి పెట్టింది పేరుగా ముందకు సాగుతున్న నవతెలంగాణకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది.

–అలిశెట్టి రవి
సర్పంచ్ ఓబులాపూర్ – మల్లాపూర్

ప్రజా సమస్యలపై స్పందించి రాసేది నవతెలంగాణ



సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు సమాజంలో అరాచకాలు అసమాన తల పైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుందని. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాం. నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

– నేరెళ్ల మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్,
చిట్టాపూర్ – మల్లాపూర్

ప్రజా ఆదరణ పొందుతున్న పత్రిక..



నవతెలంగాణ దిన పత్రిక ప్రజా ఆదరణ పొందుతుంది. ఏ పత్రికా రాయని కథ నాలు రాస్తూ ప్రజలకు దగ్గరవుతుంది. సమా జాన్ని చైతన్య పరిచే విధంగా కథనాలు రాస్తుంది. ప్రత్యేక శైలిలో వార్తలు ఉన్నాయి. 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ దిన పత్రిక యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నాం.

–ఎండి సాదుల్ల,
టిడిపి మండల అధ్యక్షుడు, మల్లాపూర్

వారధిలా పని చేస్తుంది



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నవతెలం గాణ దినపత్రిక పని చేస్తుం ది. ప్రజా సమస్యల పరిష్కాం ‍ంలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పని చేసి, సమాజ హితానికి, సామా న్యుడి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న చేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– ఖ్యాతం జీవన్‌రెడ్డి,
నాయకులు, మల్లాపూర్

కార్మికుల కోసం పని చేస్తుంది...



నవతెలంగాణ దిన పత్రికకు వార్షికోత్సవ శు భాకాంక్షలు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు చేయూత నందిస్తుండగా వారికి మరో చేయూతగా నిలిచి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తోంది. కార్మికులు, శ్రామికుల సమస్యలపై, వారి ఆకాంక్షలు, డిమాండ్లను ప్రభుత్వానికి తమ కథనాల ద్వారా విన్నవిస్తుంది. ప్రజలకు అండగా, భరోసాగా తమ వంతు కార్యాచరణ అందిస్తుంది.

– పాలెపు దిలీప్ సర్పంచ్ సంగం శ్రీరాంపూర్
మల్లాపూర్

ప్రజల పక్షాన కథనాలు..



నవతెలంగాణ దిన పత్రిక తన వంతు కృషిగా ప్రజల పక్షాన కథ నాలు రాస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. అధికా రులు అందిస్తున్న సమా చారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవతెలం గాణది ప్రత్యేక స్థానం. రానున్న రోజుల్లో ప్రత్యేక కథనాలు, వార్తలు రాస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరుకుంటున్నాం.

– కడకుంట్ల సాయికుమార్,
సర్పంచ్ చిట్టాపూర్, మల్లాపూర్

ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తున్న నవ తెలంగాణ,



అనుదిన స్వరంగా ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తూ.... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తుంది నవతెలంగాణ ప్రజలను చైతన్య వంతులుగా మారుస్తూ ప్రత్యేక కథనాలు శీర్షికలు ప్రచురిస్తూ కార్మిక వర్గానికి బాసటగా నిలుస్తున్న పత్రిక నవ తెలంగాణ నవ తెలంగాణ పత్రిక ఎనిమిదో వార్షికోత్సవం శుభాకాంక్షలు,

–కాటి పెల్లి సరోజన,
ఎంపీపీ, మల్లాపూర్



ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...



తమకున్న బలమైన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారు అక్షరాన్ని ప్రధాన వాహకంగా చేసుకు న్నారు. 'నవతెలంగాణ' అదే ఒరవడితో ఎన్నో ఒడిదొ డుకులను ఎదు ర్కొంటూ ముందుకు సాగుతూ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...

- బుడుత జయశ్రీ శ్రీనివాస్
ఒడియాడ్ గ్రామ సర్పంచ్

నవతెలంగాణ ప్రత్యేక శుభాకాంక్షలు



నిరంతరం ప్రజల పక్షాన నవతెలంగాణ దిన పత్రిక పని చేస్తోంది. ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని ప్రజలకు చేరవడంలో ఎంతో కృషి చేసుంది. నిలుస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా తన వృత్తిని బాధ్యత యుతంగా నిర్వహి స్తున్న 'నవతెలంగాణ' మరింతగా ప్రజల్లోకి వెళ్లి, దినదినాభివృద్ధి చెందాని కోరు కుంటూ ప్రత్యేక శుభాకాంక్షలు

-రామోహ్మన్‌రావు, జడ్పీటీసీ మల్యాల

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీ తంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరించాలి.

- సుధా వేణి లక్ష్మి భూమేష్ గౌడ్, ఎంపీటీసీ వెంకట్రావుపేట్





కష్టజీవుల పక్షంగా నికరంగా 'నవతెలంగాణ' నిలబడుతోంది.



సృజనాత్మ కతతో ఎప్పటికప్పుడు నూతన శీర్షికలతో జనబహు ల్యంలోకి వస్తూ ప్రజల పక్షాన రాజీలేని వార్తలు అందిస్తోంది. సబ్బండ వర్గాల సమస్యలను ఎత్తిచూపుతూ అధికారులకు ఒక మార్గనిర్దేశనంలాగా పని చేస్తోంది. ఇది మరింత ముందుకు సాగాలని, ప్రజల పక్షాన ఇలాగే వార్తలు ప్రచురించాలని మనసారా కోరుకుంటున్నాను.

– బద్దం తిరుపతి, ముత్యంపేట సర్పంచ్





ప్రజల పక్షాన వార్తలు



ప్రజలకు ఉపయోగపడేరీతిలో శీర్షికలను అందిస్తూ ప్రజాక్షేమానికి ప్రత్యేక కథనాలు అందిస్తూ 'నవతెలంగాణ' ఏయేటికాయేడు జనరంజక పత్రికగా ఎదిగింది. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికీ మార్గదర్శకంగా నిలుస్తున్న జనం పత్రికకు ఎనిమిదో వార్షికోత్సవ శు భాకాంక్షలు

– డాక్టర్ నిఖిల్, జనరల్ సర్జన్



